## 25న నారా లోకేశ్ అమెరికా పర్యటన...

అయిదేళ్లపాటు పడకేసిన పారిశ్రామిక రంగాన్ని తిరిగి గాడిన పెట్టి పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఈ నెల 25వ తేదీ నుంచి వారం రోజుల పాటు అమెరికాలో పర్యటించనున్నారు. పెట్టుబడుల ఆకర్షణ ద్వారా పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు

# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

## చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ


దీపావళి నుంచి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చేందుకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే విశాఖలో శారదాపీఠానికి భూకేటాయింపును రద్దు చేసింది. ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశమైంది. కేబినెట్ భేటీకి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు, అధికారులు హాజరయ్యారు.

సూర్యాపేట | బుధవారం | 24-10-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 263 | పేజీలు: 4 | వెల: రూ.1/-



## మోడీ-జిన్‌పింగ్ కీలక భేటీ, భారత్-చైనా
# సరిహద్దులో శాంతికి ముందడుగు

### - సరిహద్దు గస్తీపై జరిగిన ఒప్పందాన్ని ఇరువురు నేతలు స్వాగతించారు

- భారత్-చైనా మధ్య సరిహద్దులో శాంతి కోసం కీలక ముందడుగు పడింది
- సరిహద్దులో శాంతి, సుస్థిరతను కాపాడుకోవడం ఇరు దేశాల ప్రాధాన్యం
- భారత్ మద్దతు - చర్చలు, దౌత్యానికే కాని.. యుద్ధానికి కాదని రష్యాలో జరుగుతున్న బ్రిక్స్ సదస్సు వేదికగా ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు



రష్యా,అక్టోబర్23,(నిజం చెపుతాం) భారత్-చైనా మధ్య సరిహద్దులో శాంతి కోసం కీలక ముందడుగు పడింది. రష్యాలోని కజన్‌లో జరుగుతోన్న బ్రిక్స్ దేశాల 16వ శిఖరాగ్ర సదస్సు వేదికగా భారత ప్రధాని నరేంద్ర మోడీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య ద్వైపాక్షిక చర్చలు జరిగాయి.సరిహద్దు గస్తీపై జరిగిన ఒప్పందాన్ని ఇరువురు నేతలు స్వాగతించారు. సరిహద్దులో శాంతి, సుస్థిరతను కాపాడుకోవడం ఇరు దేశాల ప్రాధాన్యం ఉండాలని ఈ సందర్భంగా ప్రధాని మోడీ పిలుపునిచ్చారు.ఐదేళ్ల తర్వాత అధికారికంగా సమావేశం అవుతున్నాం. భారత్-చైనా సంబంధలు ఇరు దేశాలకే కాకుండా ప్రపంచ శాంతి, సుస్థిరత, పురోగతికి ఎంతో ముఖ్యని విశ్వవిస్తున్నాం. గత నాలుగేళ్లుగా సరిహద్దులో తలెత్తిన సమస్యలపై ఇటీవల వచ్చిన ఏకాభిప్రాయాన్ని స్వాగతిస్తున్నాం. సరిహద్దులో శాంతి, సుస్థిరతను కాపాడుకోవడం మన ప్రాధాన్యంగా ఉండాలి. పరస్పర విశ్వాసం, గౌరవం, సున్నితత్వ అనేవి మన సంబంధాలకు ప్రాతిపదికగా ఉండాలి అని ప్రధాని మోడీ ఈ భేటీ సందర్భంగా స్పష్టం చేశారు. భారత్ మద్దతు - చర్చలు, దౌత్యానికే కాని.. యుద్ధానికి కాదని రష్యాలో జరుగుతున్న బ్రిక్స్ సదస్సు వేదికగా ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. శాంతియుత చర్చల ద్వారా రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం ముగియాలన్నారు. గాజా, లెబనాన్‌లో కాల్పుల విరమణ జరిగేలా, రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం సాధ్యమైనంత త్వరగా ముగిసేలా బ్రిక్స్ ఒత్తిడి చేయాలని జిన్‌పింగ్ అన్నారు. 'భారత్?-చైనాల మధ్య నెలకొన్న విభేదాలు, విరోధాలు సమసిపోవడానికి ఇరుదేశాల మధ్య పరస్పర సహకారం పెంపొందాలి' అని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ అభిప్రాయపడ్డారు. కాగా, మోడీ- జిన్?పింగ్ మధ్య జరిగిన ఈ సమావేశంలో ఇరు దేశాల అత్యున్నతస్థాయి అధికారులు కూడా పాల్గొన్నారు. వాస్తవాధీన రేఖ వెంబడి నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ, కీలక గస్తీ ఒప్పందం కుదిరిన నేపథ్యంలో మోడీ-జిన్?పింగ్? భేటీకి మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా, గత ఐదేళ్లలో మోడీ - జిన్ పింగ్ లు అధికారికంగా చర్చలు జరపడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. 2022 నవంబర్?లో ఇండోనేషియాలో జరిగిన జీ20 సమావేశంలో పాల్గొన్న మోడీ.. జిన్?పింగ్?లు - ఓ విందులో కలిసి మాట్లాడారు. ఐదేళ్ల తరువాత మళ్లీ ఈ ఇరువురు నేతలు తాజాగా రష్యాలో భేటీ అయ్యారు.మరోవైపు, ప్రధాని మోడీ బ్రిక్స్ సమావేశం సందర్భంగా, విడిగా ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షావ్కత్ మిర్జియోయెవ్?తో భేటీ అయ్యారు. ఆ తరువాత యూఏఈ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్? అల్ నహ్యాన్?తోనూ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. కాగా, బ్రిక్స్ సమావేశాలు ముగియడంతో ప్రధాని మోడీ రష్యా నుంచి ఢిల్లీకి బయల్దేరారు.



### కూల్చివేతలపై కేఏ పాల్ పిటిషన్...
## హైడ్రాకు హైకోర్టు కీలక ఆదేశాలు

నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేస్తున్నారని కేఏ పాల్ పిటిషన్

నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టవద్దని హైడ్రాకు ఆదేశం

పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి, హైడ్రాకు ఆదేశాలు

హైదరాబాద,అక్టోబర్23,(నిజం చెపుతాం) ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ అంటూ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే హైడ్రా నగరంలో కూల్చివేతలు చేపడుతోందంటూ, ఈ కూల్చివేతలను ఆపేలా ఆదేశాలు ఇవ్వాలంటూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ వేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టవద్దని హైడ్రాకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ప్రత్యామ్నాయం చూసుకునే వరకు బాధితులకు సమయం ఇవ్వాలని తేల్చి చెప్పింది.పార్టీ ఇన్ పర్సన్‌గా కేఏ పాల్ స్వయంగా వాదనలు వినిపించారు. మూసీ బాధితులకు ఇళ్లు కట్టించిన తర్వాతే కూల్చివేతలు చేపట్టాలని హైడ్రాను హైకోర్టు ఆదేశించింది. అయితే, మూసీ బాధితులకు ఇళ్ళు కేటాయించిన తర్వాతే కూల్చివేతలు చేపడుతున్నట్లు అడిషనల్ అడ్వోకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి, హైడ్రాకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## రేవంత్ రెడ్డి దృష్టిలో డబుల్ ఇంజిన్ అంటే
# మోదీ ప్లస్ అదానీ అని ఎద్దేవా

### మీ పార్టీ జీవన్ రెడ్డే ఫిరాయింపులు దుర్మార్గమన్నాడు... లెంపలు వేసుకుంటావా?

- జీవన్ రెడ్డి వంటి నేతనే ఫిరాయింపులు పార్టీ వ్యతిరేకమని చెప్పారన్న కేటీఆర్
- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు వేయాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేస్తున్నారన్న కేటీఆర్
- రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్



హైదరాబాద,అక్టోబర్23,(నిజం చెపుతాం) రేవంత్ రెడ్డి గారూ... మీ సొంత పార్టీ సీనియర్ నేతనే ఎమ్మెల్యేల ఫిరాయింపులు అప్రజాస్వామికమని, దుర్మార్గమని చెబుతున్నారు... ఇప్పటికైనా మీరు లెంపలు వేసుకుంటారా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.జీవన్ రెడ్డిలాంటి సీనియర్ నాయకుడే ఇది (ఫిరాయింపులు) కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకమని చెబుతున్నారని తెలిపారు. మీ దిగజారుడు రాజకీయాలపై ఆయన దుమ్మెత్తి పోశారని వెల్లడించారు. ఇప్పటికైనా మీరు చేసిన తప్పును ఒప్పుకుంటారా? క్షమాపణ చెబుతారా? అని నిలదీశారు. మీరు గడప గడపకు వెళ్లి... చేర్చుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై చట్టప్రకారం వేటు వేయాల్సిందేనని ఆయన కూడా పట్టుబడుతున్నట్లు పేర్కొన్నారు.ఇప్పటికైనా ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు ఉంటాయా? ఇప్పుడు రాయితో కొట్టాల్సింది ఎవరిని? ఫిరాయించిన ఎమ్మెల్యేలనా? ప్రోత్సహించిన మిమ్మల్నా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాగా, కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై వేటు వేయాల్సిందేనని జీవన్ రెడ్డి సొంత పార్టీని డిమాండ్ చేశారు.

### రేవంత్ రెడ్డి దృష్టిలో డబుల్ ఇంజిన్ అంటే మోదీ ప్లస్ అదానీ...

రేవంత్ రెడ్డి దృష్టిలో డబుల్ ఇంజిన్ అంటే మోదీ, అదానీ అని కేటీఆర్ విమర్శించారు. అందుకే వాళ్లిద్దరికీ కావాల్సిన పనులను చక్కబెడుతూ వారి చల్లని చూపు తనపై ఉండేలా చూసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రధాని ఆదేశానుసారమే రేవంత్ నడుచుకుంటున్నారని ఆరోపించారు. బడే భాయ్ ఆజ్ఞలను ముఖ్యమంత్రి తు.చ తప్పకుండా పాటిస్తున్నారని, అదాని సంతృప్తి కోసం ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.అదానికి మేలు చేసేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని ధ్వజమెత్తారు. అందుకే ముఖ్యమంత్రి దుర్మార్గాలపై బీజేపీ మౌనంగా ఉంటుందని ఆరోపించారు. మూసీ దిగువన రామన్నపేటలో అంబుజా సిమెంట్ ప్లాంట్ కోసం బూటకపు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నామినేషన్ దాఖలు చేసిన ప్రియాంకగాంధీ..

- తొలిసారి ఎన్నికల బరిలోకి ప్రియాంకగాంధీ
- నామినేషన్ దాఖలుకు ముందు సోదరుడు రాహుల్‌తో కలిసి రోడ్‌షో
- ప్రియాంక ప్రత్యర్థులుగా నవ్య హరిదాస్, సత్యన్ మోకెరి



వయనాడ్,అక్టోబర్23,(నిజం చెపుతాం) కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ తొలిసారి ఎన్నికల రణరంగంలోకి దూకారు. కేరళలోని వయనాడ్‌కు జరగనున్న ఉప ఎన్నికల బరిలోకి దిగిన ఆమె మధ్యాహ్నం 12 గంటలకు నామినేషన్ దాఖలు చేశారు. గత లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్, రాయ్‌బరేలీ నుంచి పోటీ చేసి విజయం సాధించిన రాహుల్‌గాంధీ వయనాడ్ స్థానానికి రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. నామినేషన్ దాఖలుకు ముందు సోదరుడు రాహుల్‌గాంధీతో కలిసి ప్రియాంక రోడ్‌షో నిర్వహించారు. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, పార్టీ సీనియర్ నేతలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. స్థానిక పార్టీ నేతలను కలిసేందుకు ప్రియాంక నిన్ననే వయనాడ్ చేరుకున్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం అమ్ముకోవాలి



చివరి వడ్ల గింజ వరకు కొనుగోలు చేస్తాం

పిఏసిఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి

సంస్థాన్ నారాయణ పురం,అక్టోబర్23 ,(నిజంచెపుతాం ):రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే ధాన్యం అమ్ముకొని మద్దతు ధర పొందాలని నారాయణపురం పిఏసిఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి అన్నారు.పిఏసిఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి మాట్లాడుతూ వర్షాలు పడుతుండడం వలన రైతులు వ్యవసాయ పొలం వద్ద ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని కోరారు.రైతులు పండించిన చివరి వడ్ల గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులు ఎలాంటి అపోహాలు పెట్టుకోవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ సురేష్ నాయక్,పిఎస్ఎస్ డైరెక్టర్లు కిషన్ నాయక్,బొడ్డుపల్లి గాలయ్య,ఉప్పల కృష్ణ,ముత్యాల అంజయ్య,బెల్లంకొండ పారిజాత శంకరయ్య,కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి,ఏపూరి సతీష్,మందుగుల బాలకృష్ణ,బిక్షపతి నాయక్,నోముల మాధవరెడ్డి,కోన్ రెడ్డి నరసింహ్మ,తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షం కారణంగా పాములపాడు గ్రామంలో రైతుల పంట పొలాలు భారీగా నష్టం

మాదుగుల పల్లి మండలం అక్టోబర్ 23 (నిజం న్యూస్)



మాదుగుల పల్లి మండలం పాములపాడు గ్రామంలో నిన్న కురిసిన భారీ వర్షం కారణంగా అనేక మంది రైతులు కోతకు వచ్చినటువంటి పంట పొలాలు అడ్డుపడడంతో రైతులకు భారీగా నష్టం వచ్చింది ఇట్టి పరిస్థితులను మండల అధికారులు మాడులపల్లి ఏఈఓ మరియు అగ్రికల్చర్ ఆఫీసర్స్ మరియు పంట పొలాలను పరిశీలించి రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని పాములపాడు గ్రామంలో పరిశీలించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తోట సత్తిరెడ్డి మాజీ ఎంపిటిసి కళింగారెడ్డి మరియు గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి కునుకుంట్ల సైదులు యాదవ్ ఉపాధ్యక్షులు తీగల సతీష్ మాంద్రగిరి హరికృష్ణ రెడ్డి అంబేద్కర్ నవీను మరియు గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# స్వామివారిని దర్శించుకున్న టీజీఐఐసీ చైర్మన్



యాదగిరిగుట్ట ,అక్టోబర్ 23(నిజం చెపుతాం)

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని బుధవారం తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి సందర్శించారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా ప్రధానాఆలయంలో స్వామివారికి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు వేదాశీర్వచనం అందించగా, ఈవో భాస్కరరావు స్వామివారి ప్రసాదం అందజేశారు.

# రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి: కర్రె ప్రవీణ్



యాదగిరిగుట్ట,అక్టోబర్23(నిజంచెపుతాం)

యాదగిరిగుట్ట పట్టణంలో విజయలక్ష్మి గార్డెన్స్ లో బుధవారం రియల్ ఎస్టేట్ వ్యాపారులు,మధ్యవర్తుల సమావేశం బీజేపీ యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశానికి మండల పరిధిలోగల రియల్ ఎస్టేట్ వ్యాపారులు,మధ్యవర్తులు సుమారు 300 మంది హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయం పునర్ ప్రతిష్ట తర్వాత ఇక్కడి ప్రాంత రియల్ ఎస్టేట్ కష్టాల గురించి ఒక్కొక్కరుగా అభిప్రాయాలు చెప్పడం జరిగింది.పునర్ ప్రతిష్ట ఆశించిన విధంగా జరగకపోవడం వల్ల దాని తర్వాత రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా కుదేలయ్యి వ్యాపారులు మరియు దాని మీద ఆధారపడిన కొన్ని వేల కుటుంబాలు రోడ్డునపడ్డాయని,ఎన్నో రంగాలు దివాలా తీసినాయి దాని తర్వాత ఈ యొక్క ప్రాంతంలో రియల్ ఎస్టేట్ ను ఏ విధంగా అభివృద్ధి చేసుకోవాలో పలువురు సూచనలు సలహాలు చేశారు. వైటిడిఏ పరిధిలో ఉన్న ఆంక్షలు తొలగించాలని,డీటీసీపీ లో ఉన్నటువంటి నియమా నిబంధనలను అమలు పరచాలని, మునుపటిలా జీపీ లేఅవుట్లను పునరుద్ధరించాలని. యాదగిరిగుట్టలో ఆగిపోయినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను తిరిగి ప్రారంభించాలని గతంలో వెంచర్లు చేసినప్పుడు మిగిలిపోయిన ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసుకునేలా వెసులుబాటు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారులు మధ్యవర్తులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు మరియు పిల్లలకు తప్పక వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలి



వేములపల్లి అక్టోబర్ 23 (నిజం న్యూస్)

తేదీ 23.10.2024 నాడు వేములపల్లి మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము మరియు శెట్టిపాలెం ఆరోగ్య ఉప కేంద్రంను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ స్టాటిస్టికల్ అధికారి కృష్ణ గారు సందర్శించి ఉప కేంద్రం పని తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. గర్భిణీ స్త్రీలకు మరియు చిన్న పిల్లలకు క్రమం తప్పకుండ వ్యాధి నిరోధక టీకాలు తప్పక ఇప్పించాలని చెప్పారు. ఇవి తీసుకోవడం ద్వారా వారిలో వ్యాధి నిరోధక శక్తి వృద్ధి చెంది వ్యాధులు సోకినపుడు వాటిని ఎదుర్కొనే సామర్థ్యం కలిగి ఉంటారని తెలియజేసారు. మన దేశములో సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం అమలైన తరువాత పిల్లలలో సంభవించే మరణాలు మరియు అంగవైకల్యములు అరికట్టబడినాయని తెలియ జెశారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రములలోను, ఉపకేంద్రంలలోను, అంగన్వాడీ కేంద్రములలోనూ ఉచితంగా లభిస్తాయని తెలియచేశారు. ప్రస్తుతం క్షయ, పోలియో, కంఠసర్పి, కొరింత దగ్గు, ధనుర్వాతం, హెపటైటిస్ బి, హీమోఫీలస్ ఇన్ ఫ్లూఎంజా, డయేరియా, తట్టు, రూబెల్లా, న్యూమోనియా వ్యాధులకు టీకాలు అందుబాటులో ఉన్నాయని తెలియ జెశారు. కాబట్టి ప్రతి ఒక్కరు ఈ వ్యాధి నిరోధక టీకాల పట్ల అవగాహన కలిగి ఉండి వ్యాధులను అరికట్టుటలో తమ వంతు భాద్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు అదేవిదంగా ప్రతి గర్భిణీ కూడా ప్రభుత్వ ఆసుపత్రి లో కాన్పు అయినట్లయితే పుట్టిన వెంటనే ఇవ్వవలసిన టీకాలు ఉచితంగా అందజేస్తారని తెలియ జేశారు. శిశువు పుట్టిన అర గంటలో తల్లి వద్ద లభించే ముర్రు పాలు శిశువుకు పట్టడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి కలిగి ఉంటారని తెలిపారు . ఈ కార్యక్రమంలో డివిజన్ హెల్త్ ఎడ్యుకేటర్ వి సత్యనారాయణ రెడ్డి, డి ఎస్ ఓ మాజిద్ అలీ, సూపర్ వైసర్ శాంతమ్మ, ఎం ఎల్ హెచ్ పి దాత్తాత్రేయ, ఏఎన్ఎం జయమ్మ, ఆశా లు పాల్గొన్నారు

# సిగపట్ల శ్రీను వారి కుమార్తె వివాహ ఖర్చులకు ఆర్థిక సహాయం అందించిన మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్



మిర్యాలగూడ అక్టోబర్ 23 (నిజం న్యూస్)

సిగపట్ల శ్రీను, మున్సిపల్ వర్కర్గా పనిచేస్తూ, తన కుమార్తె వివాహం కోసం ఆర్థిక సహాయం కోసం యత్నిస్తుండగా, మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ దాతృ హృదయంతో స్పందించారు. ఈరోజు, మున్సిపల్ కౌన్సిలర్ ఖాదర్ గారి ద్వారా 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. తిరునగర్ భార్గవ్ తన దాతృత్వంతో ఎన్నో కుటుంబాలను ఆదుకున్నట్లు చెబుతూ, ఈ సహాయం ద్వారా ఆ కుటుంబానికి సంక్షేమం కలిగించేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సిగపట్ల శ్రీను కుటుంబానికి సహాయంగా ఈ ఆర్థిక సహాయం అందించడం ద్వారా మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ నిస్వార్థ సేవలను అందరి ముందు నిలబెట్టారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఖాదర్ కూడా పాల్గొని, మున్సిపల్ చైర్మన్ భార్గవ్ గారి ఈ కార్యక్రమం పట్ల కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.

# ప్రభుత్వాలు మారిన మారని విద్యార్థుల తలరాతలు తీరని విద్యార్థుల బాధలు




మిర్యాలగూడ అక్టోబర్ 23 (నిజం న్యూస్)

లి బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోల గాని వెంకటేష్ గౌడ్ గారు బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అయిత గోని జనార్ధన్ గౌడ్ ....

పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లని తక్షణమే విడుదల చేయాలని అదేవిధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్చార్జిలని పెంచాలని బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముట్టడి భారీ ర్యాలీ ధర్నా ముట్టడి అరెస్ట చేయడం జరిగింది ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలగానే వెంకటేష్ గౌడ్ గారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన విద్యార్థుల తలరాతలు మారట్లేదు విద్యార్థి బాధలు తీరట్లేదు గత ఐదు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ లని స్కాలర్షిప్లని తక్షణమే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తుని కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఎస్సీ/ఎస్టి/బిసి/ఈ బీసీ మైనారిటీ విద్యార్థుల గత రెండు సం. ఫీజుల బకాయిలు 3 వేల కోట్లు వెంటనే చెల్లించాలి. ఇంజనీరింగ్ పి.జి. డిగ్రీ– ఇంటర్ తదితర కాలేజి కోర్సులు చదివే బీసీ/ఈ బీసీ విద్యార్థులు పూర్తి ఫీజులు మంజూరు చేయాలి. ఈ స్కీమును 2008 పెట్టినట్లుగా యదాతథంగా అమలు చేయాలి. కాలేజి ద్యార్థులకు సంవత్సరం కు 20 వేల స్కాలర్ షిప్ ప్రతి విద్యార్థికి నుంజూరుచేయాలి.లిఇంటర్ మీడియట్ కోర్సులు చదివే విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ రేటు రూ.1800 నుండి రూ.15 వేలకు పెంచాలి. మొత్తం ప్రభుత్వమే మంజూరు చేయాలి ఎస్సీ/ఎస్టి/బిసి కాలేజీ హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలను నెలకు రూ.1500 నుండి 3 వేలకు, పాఠశాల ఎస్సీ/ఎస్టి/బిసి హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలను నెలకు రూ.1100 నుంచి 2 వేలకు పెంచాలి బి.సిలకు జనాభా ప్రకారం అదనంగా మరో 120 బి.సి గురుకుల పాఠశాలలు మంజూరు చేయాలి. ఇటీజుల ముఖ్యమంత్రి బి.సిలకు 33 గురుకుల పాఠశాలలు, 15 బి.సి గురుకుల డిగ్రీ కాలేజిలు మంజూరు చేశారు. బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణన్న నాయకత్వంలో 120 బి.సి గురుకుల పాటశాలలు, 50 డిగ్రీ కాలేజిలు మంజూరు చేయాలని పోరాడుతున్నాము. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు అయ తా గోని జనార్దన్ గౌడ్ మరియు బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి,జక్క నాగేశ్వరరావు విద్యార్థి సంఘం నాయకులు పొగాకు రవికుమార్ ,బచ్చనబోయిన సాయికుమార్ యాదవ్, చింతల విజయకుమార్ ,బచ్చనబోయిన రాజు యాదవ్, తరుణ్ కుమార్ యాదవ్ ,మహేష్, మణికంఠ, స్వామి, శ్రీకాంత్ ,,మహేందర్ ,అని కుమార్ ,ఫణి కుమార్ గణేష్ ,పృధ్విరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చేతివృత్తుల వృత్తి రక్షణ, వృత్తి సంక్షేమం కోసం ఐక్య ఉద్యమాలు కొనసాగిద్దాం



మిర్యాలగూడ అక్టోబర్ 23 (నిజం న్యూస్)

చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ నల్లగొండ జిల్లా సదస్సు బుధవారం నాడు దొడ్డి కొమరయ్య భవన్లో అవిశెట్టి శంకరయ్య అధ్యక్షతన జరిగింది . ఈ సదస్సులో వృత్తిదారులసమన్వయ కమిటీ జిల్లా నాయకులు బండ శ్రీశైలం ,జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నూతన ఆర్థిక సరళీకరణ విధానాల వలన గీత, చేనేత గొర్రెలు మేకలు, మత్స్య, రజక, క్షౌర, కుమ్మరి, కమ్మరి ,వడ్రంగి కంసాలి, పూసల ,మేదర ,వడ్డెర, గంగిరెద్దులు, కాటికాపర్లు, దూదేకుల ,సంచార జాతులు బుడిగజంగాలు, కాటికాపర్లు ,పాడపత్ర వృత్తిదారులందరూ వారి వారి వత్తుల సమస్యలతో ప్రభుత్వ విధానాల కారణంగా గ్రామీణ ప్రాంతంలో చేతివృత్తులు కునారిల్లిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చౌగాని సీతారాములు అధ్యక్షులు కొండ వెంకన్న , రాచకొండ వెంకన్న,చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కందగట్ల గణేష్ ,రజక సంఘంజిల్లా అధ్యక్షుడు చెరుకు పెద్దలు ,కంసాలి స్వర్ణకారుల సంఘం రాష్ట్ర నాయకులు కర్ణ కంటి సత్యనారాయణ చారి, కుమ్మరి సంఘం నాయకులు చిట్టి మల్ల లింగయ్య ,గీత సంఘం నాయకులు జే ధనంజయ ,గోపాల్ సురుగల యాదయ్య, సత్తయ్య, వీరయ్య,చేనేత సంఘం నాయకులు గడ్డం దశరథ, లింగయ్య, శ్రీరంగం, మేదర సంఘం నాయకులు నోముల రవి క్షౌరసంగం నాయకులు కే అంజయ్యతదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి గ్రామశివారులో భూముల రద్దు పై ఆమటి రామాంజనేయులు, వింజం ముసలయ్య, సాదినేని శ్రీనివాసరావు తీవ్ర అభ్యంతరం



మిర్యాలగూడ అక్టోబర్ 23 (నిజం న్యూస్)

దామరచర్ల మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారులో సుమారు 14.28 గుంటల భూమి సంబంధించి 1. ఆమటి రామాంజనేయులు తండ్రి గురవయ్య, 2. వింజం ముసలయ్య తండ్రి చిన్నరామయ్య, 3. సాదినేని శ్రీనివాసరావు తండ్రి వెంకటరామయ్య భూములను ధరణి పోర్టల్ లో పట్టాలు రద్దు చేయడం హక్కుదారులకు తీవ్ర ఆవేదన కలిగించింది.ఈ మేరకు హక్కుదారులు తమ భూములు ప్రభుత్వ సర్వే అధికారుల పర్యవేక్షణలో సర్వే చేయించుకొని, అన్ని నిబంధనలు పాటిస్తూ కొనుగోలు చేసిన వివరాలను వెల్లడించారు. వారి వద్ద అన్ని రికార్డులు, ఆధారాలు ఉన్నప్పటికీ, దామరచర్ల రెవెన్యూ అధికారులు ఎలాంటి సమాచారాన్ని ఇవ్వకుండా, ఏకపక్షంగా భూముల రద్దు ప్రకటన చేయడం నిరాశ కలిగించిందని పేర్కొన్నారు.ఆమటి రామాంజనేయులు (గురవయ్య) భూమి2022లో వట్టేపు పద్మ (భర్త సైదయ్య), జాబిశెట్టి శ్రీనివాసరావు (తండ్రి లక్ష్మయ్యనాయుడు) నుంచి ఎ.6.14 గుంటలు కొనుగోలు చేయడం జరిగింది. దీని పాస్ బుక్ నెం. టి 28070090150 ఉంది.వింజం ముసలయ్య (చిన్నరామయ్య) భూమి 2020లో బలుగురి ఏసమ్మ (భర్త సైదయ్య), రాయికింది చిన్న కోటయ్య నుంచి ఎ.5.29 గుంటలు కొనుగోలు చేశారు. దీని పాస్ బుక్ నెం. టి 28070090163 ఉంది.సాదినేని శ్రీనివాసరావు తండ్రి వెంకటరామయ్య పేరు మీద పట్టా ఉన్న ఎ.2.25 గుంటలు భూమిని 2023 సంవత్సరమున 1.జమ్మిగుంపుల సైదమ్మ భర్త దుర్గయ్య, తాళ్లవీరప్పగూడెం గ్రామం, వద్ద నుండి కొనుగోలు చేయడం జరిగినది. ఇందుకు సంబందించిన ధరణి పాస్ బుక్ నెం.12807009 0158 గల ప్రభుత్వం మంజూరు చేసిన పాస్ బుక్ కలదు.హక్కుదారులు ఈ భూములను పూర్తిగా నిబంధనల ప్రకారం కొనుగోలు చేసినప్పటికీ, ఆ భూములను మాజీ ప్రజా ప్రతినిధి అండతో పట్టాలు పొందినట్లు తప్పుడు ప్రచారం చేయడం తమ మనోభావాలను దెబ్బతీసిందని అన్నారు.

# అంబుజా సిమెంట్ కంపెనీని వెంటనే విత్ డ్రా చేసుకోవాలి



–జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి డిమాండ్

రామన్నపేట అక్టోబర్ 23 (నిజం చెపుతాం)

మండల కేంద్రంలోని కొమ్మాయిగూడెం మధ్యలో నెలకొల్ప తలపెట్టిన అంబుజా సిమెంట్ కంపెనీ ప్రజాభిప్రాయ సేకరణలో లాయర్లు, ప్రజలు, కార్మికులు, కర్షకులు, రైతులు, విద్యార్థులు, మేధావులు, అందరూ అభిప్రాయాన్ని ముక్తకంఠంతో వ్యతిరేకతను వ్యక్తం చేశారు. వెంటనే అంబుజా సిమెంట్ కంపెనీ నెలకొల్పాలని ఆలోచన విరమించుకోవాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి యజమాన్యాన్ని డిమాండ్ చేశారు. జనం నివసించే ప్రాంతాలకు దగ్గరలో నెలకొల్పాలని ఆలోచన సరికాదని సిమెంట్ కంపెనీ కెమికల్, వాయు, నీటి, దుమ్ము, కాలుష్యం, విపరీతంగా ఉంటుందని అన్నారు. ప్రజల జీవనం విధానంపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తాయని, వెంటనే ఈ కంపెనీ నిర్మించాలని ఆలోచనలు విరమించుకోవాలని ఆయన కోరారు. సిమెంట్ పరిశ్రమ నెలకొల్పాలని ఆలోచన చేస్తే ఎంతటి వరకైనా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన హెచ్చరించారు. నూతనంగా నిర్మించ తలపెట్టిన ఐదు కోర్టుల భవనం 500 మీటర్ల సమీపంలో ఉందని త్వరలో నూతన కోర్టు భవనాన్ని శంకుస్థాపన చేయనున్నామని ఏడు మండలాలు పోచంపల్లి, నారాయణపురం, చౌటుప్పల్, మోత్కూరు, అడ్డగూడూరు, రామన్నపేట, వలిగొండ, నుండి వందల సంఖ్యలో ప్రజలు నిరంతరం కోర్టుకు వచ్చి వెళుతుంటారని ఆయన అన్నారు. వెంటనే అంబుజా సిమెంట్ కంపెనీ నెలకొల్పాలని ఆలోచన విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# రోడ్డుపై దాన్యం ఆరబోస్తే చర్యలు తప్పవు..



పోలీస్ వారికి రైతులు సహకరించాలి: ఎస్సై ఉపేందర్ యాదవ్

రాజాపేట,అక్టోబర్23(నిజంచెపుతాం)

మండల వ్యాప్తంగా ఉన్నటువంటి రైతులు ఆరుకాలం పండించిన వరి ధాన్యం కుప్పలు రోడ్డుపై ఆరబోసి ప్రమాదాలకు కారణం కాకూడదని. రాజాపేట ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ అన్నారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రైతులు ఎవరు రోడ్డుపై దాన్యం ఆరబోయరాదనిహెచ్చరించారు. వాహనదారులు కొన్ని సందర్భాల్లో ధాన్యం కుప్పలను చూసుకోక ప్రమాదాల బరిన పడే అవకాశం ఉందన్నారు.రాత్రి వేళల్లో వాహనదారులు ధాన్యం కుప్పలు గ్రహించలేరు.కాబట్టి రైతులెవ్వరు ధాన్యాన్ని రోడ్డుపై ఆరబోయెుద్దనికోరారు.తమ ప్రాణాలను నమ్ముకుని తమ వారి కుటుంబాలు ఉంటాయన్నారు.ప్రజలు పోలీసు వారికి సహకరించాలని కోరారు.

## గుండ్లోరి గూడెం గ్రామానికి ఎమ్మెల్యే గారి నిధులతో స్ట్రీట్ లైట్లు మంజూరు

మునుగోడు అక్టోబర్ 23 (నిజం న్యూస్): మునుగోడు మండలంలోని గుండ్లోరిగూడెం గ్రామంలో స్ట్రీట్ లైట్ల సమస్య ఉందని ఈరోజు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన జంగిలీ నాగరాజు వెంటనే స్ట్రీట్ లైట్ల ఏర్పాటు కోసం తన నిధుల నుండి రూ.50,000/- మంజూరు చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వారికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు...

## సీసీ రోడ్ల పనులు పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు - ఉప్పల లింగస్వామి



సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్23,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,సహకారంతో సిసి రోడ్లు 45 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులచే మంజూరైన సిసి రోడ్లను ప్రారంభించారు.పనుల నాణ్యతను పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ్మా,గునిగంటి రాజు,చిలువేరు శ్రీను,మారగోని శంకర్,బాకారం శ్రీను,కొండ్రెడ్డి చిన్న నరసింహ్మా,సింగం కృష్ణ,బొల్లా వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను అరెస్టు చేసిన పోలీసులు



రామన్నపేట అక్టోబర్ 23 (నిజం చెపుతాం)

నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య రామన్నపేటకు వెళ్తుండగా అరెస్ట్ చేసిన పోలీసులు. రామన్నపేటలో అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకై ప్రజాభిప్రాయ సేకరణకు, పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకిస్తున్న ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు, ప్రజాభిప్రాయ సేకరణ అడ్డుకుంటారన్న సమాచారంతో పోలీసులు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను చిట్యాల శివారులో అక్రమంగా అరెస్టు చేశారు. ఎక్కడిక్కడ బీఆర్ఎస్ నేతలను, పలువురు ప్రజా సంఘాల నేతలను అరెస్ట్ చేశారు.

## పుట్టపాక ఉమెన్స్ హ్యాండ్లూమ్స్ ఇక్కత్ ప్రొడక్ట్స్ వస్త్రాల ప్రదర్శన



సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్ 23,(నిజంచెపుతాం):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నల్లగొండ లోని తిరుమల తిరుపతి దేవస్థానం వారి కళ్యాణ మండపంలో రాష్ట్ర హ్యాండ్లూమ్ ఎక్స్పో లో పుట్టపాక ఉమెన్స్ హ్యాండ్లూమ్స్ ఇక్కత్ ప్రొడక్ట్స్ వారి అధ్యక్షులు సామల విజయలక్ష్మి,ఆధ్వర్యంలో చేనేత వస్త్రములు ప్రదర్శన అమ్మకములు చేస్తున్నారు. ఇందులో పుట్టపాక గ్రామంలో ఉత్పత్తి అయిన చేనేత వస్త్రములలో తేలియా రుమాలు,చీరలు,సిల్క్ మరియు కాటన్ చీరలు,ఫ్యాబ్రిక్స్,సీకో డ్రెస్ మెటీరియల్స్,బెడ్ షీట్స్,దుపట్టాలు మొదలైనవి అమ్మకములు జరుగుచున్నవి. ఈ ఎగ్జిబిషన్ లో చేనేతకు చేయూతనివ్వాలి అనే సంకల్పంతో చేనేత వస్త్రములను కొనుగోలు చేస్తున్న పుట్టపాక వాస్తవ్యురాలు చౌక్కాల శోభారాణి గారిని పుట్టపాక మాజీ సర్పంచ్,క్రియేటర్ సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఫౌండర్ యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు సామల భాస్కర్ అభినందించారు.అదేవిధంగా చేనేత వస్త్రములను మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తూ,చేనేతను ప్రోత్సహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నకు ధన్యవాదాలు తెలియజేశారు.

## భూ సర్వే ను పరిశీలించిన ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణుగోపాల్ రెడ్డి

తిరుమలగిరి (సాగర్) అక్టోబర్ 23 (నిజం న్యూస్ ):- బుధ వారం నాడు



మండలంలోని పైలెట్ ప్రాజెక్టు లో భాగంగా చింతలపాలెం గ్రామం శివారులో సర్వేనెంబర్ 60లో జరిగిన భూ సర్వే ను ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణుగోపాల్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వేనెంబర్ ప్రకారంగా సబ్ డివిజన్లను గుర్తించడం అని అన్నారు.ఈ సర్వే నెంబర్లలో ఆర్.ఎస్. ఆర్ ప్రకారంగా విస్తీర్ణం అంత ఎంజాయ్మెంట్ సర్వే లో వస్తుందని అన్నారు. సర్వే నెంబర్ కు సర్వే నెంబర్ హద్దులను కూడా గుర్తించడం తగు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఐ రమణయ్య, సర్వేయర్ హరీష్, చంటి నాయక్, యువజన కాంగ్రెస్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, రైతులు మాత్రు, నాగ, ముని,బిచ్యాలు,రంగా, తదితరులు పాల్గొన్నారు.

## బంగారిగడ్డలో అక్రమ పిడిఎస్ బియ్యం రవాణా - మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు దాడి



మిర్యాలగూడ, అక్టోబర్ 23 (నిజం న్యూస్).

ఈరోజు మధ్యాహ్నం 12 గంటల సమయంలో మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బంగారిగడ్డలో పోలీసు పెట్రోలింగ్ వాహనం తన పర్యటనలో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తుండగా గుర్తించింది. త్రిపురారం మండలం రూపుల తండాకు చెందిన పాతులోత్ బాలు తండ్రి రామకోటి అనే వ్యక్తి టీఎస్ 05 ఈఎస్ 8826 నెంబర్ గల మోటార్ సైకిల్ పై రెండు బస్తాల పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తుండగా, పోలీసులు అతనిని పట్టుకున్నారు.పోలీసుల విచారణలో, బాలు గత కొంత కాలంగా రామచంద్ర గూడెంలో ఒక గదిని కిరాయికి తీసుకొని, చుట్టుపక్కల ప్రాంతాలైన బంగారిగడ్డ, రామచంద్ర గూడెం, తాళ్లగడ్డలోని తెల్ల రేషన్ కార్డు దారుల నుండి తక్కువ ధరకు పిడిఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి, నిల్వ చేసి, ఆ బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు అక్రమంగా రవాణా చేస్తూ డబ్బులు సంపాదిస్తున్నాడని గుర్తించారు.సివిల్ సప్లై అధికారి నాయబ్ తాసిల్దార్ తన సిబ్బందితో వచ్చి పిడిఎస్ బియ్యంతో నిండిన 74 బస్తాలను ఒక్కొక్కటి 50 కేజీలుగా స్వాధీనపర్చుకున్నారు. బాలు పై మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో క్రిమినల్ కేసు నమోదు చేయబడింది. కేసు దర్యాప్తు కొనసాగుతుందని మిర్యాలగూడ టూ టౌన్ ఇన్స్పెక్టర్ నాగార్జున తెలిపారు.

## మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం - విద్యార్థులకు అవగాహన కల్పించిన ఇన్స్పెక్టర్ నాగర్జున



మిర్యాలగూడ అక్టోబర్ 23 (నిజం న్యూస్)

మిర్యాలగూడ: పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఈరోజు ఓపెన్ హౌస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు హాజరై పోలీస్ స్టేషన్ను సందర్శించారు. పోలీసు వ్యవస్థ పని తీరుతో పాటు, ఆపరేషనల్ ఆయుధాలు, డయల్ 100, షీ టీమ్స్, సైబర్ నేరాలు మొదలైన అంశాలపై విద్యార్థులకు పూర్తి వివరాలు అందించారు.ఈ సందర్భంగా టూ టౌన్ ఇన్స్పెక్టర్ నాగర్జున మాట్లాడుతూ, పిల్లలకు పోలీస్ వ్యవస్థపై అవగాహన పెంచడమే లక్ష్యమని, పోలీస్ విధులలో ఉపయోగించే ఆయుధాలు, వాటి పనితీరును చూసి అర్థం చేసుకోవడం విద్యార్థులకు ఒక మంచి అవకాశం అని అన్నారు. ఎస్సై రాంబాబు మరియు పోలీస్ సిబ్బంది కూడా కార్యక్రమంలో భాగస్వామ్యమై, విద్యార్థులకు పోలీస్ విధులు, బాధ్యతలపై చర్చించారు.ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం విద్యార్థులకు పోలీస్ వ్యవస్థపై అవగాహన పెంచడంతో పాటు, భవిష్యత్‌లో సమాజానికి సేవ చేయాలనే స్ఫూర్తిని కలిగించిందని విద్యార్థులు చెప్పారు.

## ఎం.సి సభ్యులను విస్మరించిన చైర్మన్

### ఎం.సి సభ్యుల పట్ల వివక్ష చూపడం సరికాదు



జనరల్ బాడీ పై గవర్నర్ కు ఫిర్యాదు చేస్తాం

జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు కొడారి వెంకటేష్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 23(నిజం చెపుతాం) పార్లమెంటు తీర్మానంతో చట్టం పరిధిలోకి వచ్చిన సంస్థ మేనేజ్మెంట్ కమిటీ సభ్యుల పట్ల వివక్ష చూపడం,కనీసం వారికి గుర్తింపు ఇవ్వకపోవడం చాలా విచారించదగ్గ విషయమని జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు కొడారి వెంకటేష్ అన్నారు. గురువారం భువనగిరి శివారులోని ఒక ప్రైవేటు హోటల్ లో జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశంలో మేనేజ్మెంట్ సభ్యులను కనీసం సభకు పరిచయం చేయకపోవడం,జిల్లా చైర్మన్ నియంతృత్వ ధోరణికి నిదర్శనమని ఆయన అన్నారు. జిల్లా సర్వ సభ్య సమావేశానికి, సాదారణ సభ్యులతో పాటు, మొత్తం 15 మంది జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు హాజరైనా, వారిని వేదిక మీదకు పిలువకపోవడం,కనీసం సభకు పరిచయం చేయకపోవడం,వారిని కేవలం సాదారణ సభ్యులుగానే గుర్తించడం,జిల్లా చైర్మన్ సభ్యుల పట్ల చూపెడుతున్న వివక్షగా భావిస్తున్నామని ఆయన అన్నారు.తనకు నచ్చిన వారితో అతిథులకు బొకేలు ఇప్పించడం, సన్మానం చేయించడం సరియైన పద్ధతి కాదని ఆయన అన్నారు. అంతర్జాతీయ సేవాసంస్థగా గుర్తింపు పొందిన సంస్థకు సుమారు 200 మందిని సభ్యులను పరిచయం చేసిన,మాజీ ఎమ్మెల్యే సర్వసభ్య సమావేశానికి హాజరైనా,ఆ మాజీ ఎమ్మెల్యేను వేదిక మీదకు పిలవకపోవడం, సంస్థకు తీవ్ర నష్టం కల్గించే విషయమని ఆయన అన్నారు. జిల్లా చైర్మన్ ఒకే సామాజిక వర్గానికే ఎక్కువ ప్రాదాన్యత ఇవ్వడం, సంస్థలో రాజకీయ జోక్యాన్ని ప్రోత్సహించడం, బంధుప్రీతితో, ఇష్టానుసారం సంస్థను నడిపిస్తున్న విషయంపై జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర గవర్నర్ ల దృష్టికి తీసుకెళ్తామని సంస్థ జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు కొడారి వెంకటేష్ అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని గవర్నర్ ను కోరుతామన్నారు.

## మొబైల్ వాడకం, డ్రగ్స్, సైబర్ నేరాలపై యువతను చైతన్యపరిచిన సి.ఐ నాగార్జున

మిర్యాలగూడ అక్టోబర్ 23 (నిజం న్యూస్)

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా సినాప్సే కాలేజీ మరియు కాకతీయ స్కూల్ నందు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. "విచక్షణతో కూడిన మొబైల్ ఫోన్ వాడకం" మరియు "తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రముగా తీర్చిదిద్దడంలో నా పాత్ర" అనే అంశాలపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సిఐ నాగార్జున గారు పాల్గొని, యువత డ్రగ్స్ మరియు సైబర్ నేరాల ప్రభావం వల్ల ఎలా చెడిపోతుందో వివరించారు. ఆయన మాట్లాడుతూ, మొబైల్ ఫోన్ల అసత్మీయ వాడకం, డ్రగ్స్ అలవాటు, మరియు సైబర్ నేరాలు విద్యార్థుల జీవితాలను ఎంత తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయో వివరించారు. యువత తమ భవిష్యత్తు కోసం ఈ దుష్ప్రవృతుల నుంచి జాగ్రత్తగా ఉండాలని, ప్రతిఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

## అడవిదేవులపల్లి పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం: విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్సై శేఖర్



అడవిదేవులపల్లి:అక్టోబర్ 23(నిజం న్యూస్)

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా అడవిదేవులపల్లి పోలీస్ స్టేషన్ నందు ఈరోజు ఓపెన్ హౌస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అడవిదేవులపల్లి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల నుండి సుమారు 50 మంది విద్యార్థులు హాజరైనారు. ఈ సందర్భంగా అడవిదేవులపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ శేఖర్ మాట్లాడుతూ పిల్లలకు పోలీస్ వ్యవస్థపై అవగాహన పెంచడమే లక్ష్యమని, పోలీస్ విధులలో ఉపయోగించే ఆయుధాలు వాటి పనితీరు చూసి అర్థం చేసుకోవడం విద్యార్థులకు మంచి అవకాశం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు సిరబోయిన యాదయ్య మృతి పార్టీకి తీరని లోటు



మోటకొండూరు: అక్టోబరు 23(నిజం చెపుతాం)

మోటకొండూరు పట్టణ కేంద్రంలోని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులుశిర బోయిన యాదయ్య అనారోగ్యంతో బుధవారం రోజు అనారోగ్యంతో మృతి చెందాడు అతని మరణం సిపిఎం పార్టీ ఉద్యమానికి తీరని లోటు అని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు,పార్టీ మండల కార్యదర్శి కొల్లూరు ఆంజనేయులుఅన్నారు.పార్టీ మండల కమిటీ సభ్యులతో అతని పార్థివ దేహానికి ఎర్రజెండా కప్పి రెండు నిమిషాలు మౌనం పాటించి మండల కమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించడం జరిగిందిఅతనికి అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అతను చిన్ననాటి నుండి ఎర్రజెండా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొనేవారు అని ఈ గ్రామంలో పార్టీ నిర్వహించిన ప్రజా అనేక ఉద్యమాల్లోపోరాటంలో ముందు ఉండేవాడని ఈ గ్రామంలో ముఖ్యంగా ఇండ్లు ఇండ్ల స్థలాలు వృద్ధప్యపెన్షన్ల కోసంవ్యవసాయ కూలీల కోసం రైతుల హక్కుల కోసం మహిళా హక్కుల కోసం అనేక పోరాటంలోపాల్గొన్నాడని పార్టీ కార్యకర్తలకు ఒక స్ఫూర్తిగా సిపిఎం పార్టీలో సలహాలు సూచనలు ఇచ్చినటువంటి వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు బాల్ద యాదగిరిపార్టీ మండల కమిటీ సభ్యులు బందెల పోచయ్య పట్టణ కార్యదర్శి వడ్డెబోయిన మహేందర్ చెరుకు అనిల్ మామిడాల కనకయ్య సిరబోయిన ఐలయ్య వెంకటేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి



కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదయ్య

సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్ 23,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనగాం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు గడ్డం యాదయ్య ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని మునుగోడు క్యాంప్ ఆఫీస్ లో మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం గడ్డం యాదయ్య మాట్లాడుతూ గతంలో రాజగోపాల్ రెడ్డి భువనగిరి పార్లమెంట్ సభ్యులు గా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ గా మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే గా పదవులు స్వీకరించి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 11 మంది ఎమ్మెల్యేలతో పాటు రెండు పార్లమెంట్ స్థానాలను గెలిపించడంలో కీలక పాత్ర పోషించిన నాయకుడు అని ఆయన అన్నారు.ప్రస్తుతం ఎమ్మెల్యే గా కొనసాగుతూ మునుగోడు నియోజకవర్గంలో పేద ప్రజల మనసులను దోచుకున్న గొప్ప నాయకుడు రాజగోపాల్ రెడ్డి అని అదేవిధంగా తల్లితండ్రులు కోల్పోయిన ఎంతోమంది చిన్నారులకు ఇండ్లు కట్టించి వారి చదువులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఆర్థిక సహాయం చేసిన ఘనత రాజగోపాల్ రెడ్డి ది అని యాదయ్య తెలిపారు.త్వరలో ఏర్పడే మంత్రివర్గ విస్తరణలో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని పత్రిక ప్రకటన ద్వారా సీఎం రేవంత్ రెడ్డిని కోరడం జరిగింది. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి వస్తే మునుగోడు నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధిలో ముందు వరసలో ఉంటుందని ఆయన అన్నారు.ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అలవోకగా అందుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి..



నిన్న కురిసినటువంటి అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని , మండల వ్యవసాయ అధికారులు గ్రామాల్లో పర్యటించి పంటల నష్టాన్ని పరిశీలించి అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని మడుగులపల్లి మండల బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ నాంపల్లి జగన్ డిమాండ్ చేశారు. బుధవారం మాడుగులపల్లి మండల కేంద్రంలో ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కేసీఆర్ రైతును రాజును చేసే దిశగా చర్యలు చేపట్టి రైతులకు వెన్నుదన్నుగా నిలిచారు. అందులో భాగంగానే రైతుబంధు , రైతుబీమా పథకాలను అమలు చేసిన ఘనత కేసిఆర్ కే దక్కింది. వానాకాలం రైతుబంధు వేయలేము అని చెప్పి రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న రేవంత్ ప్రభుత్వానికి రైతుల ఉసురు తప్పక తగులుతుంది అని అన్నారు.

## ఆస్తికోసం తోడబుట్టిన అన్నను కాటికి పంపిన తమ్ముడు

మాడుగుల పల్లి అక్టోబర్ 23(నిజం న్యూస్) మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని మాడుగులపల్లి మండలం నారాయణపురం గ్రామంలో ఈనెల 16న జరిగిన కొండయ్య హత్య కేసును చేదించిన పోలీసులు..ఎంభూ తగాదాల నేపథ్యంలో సొంత అన్నను హత్య చేయించిన తమ్ముడు. ఎంపోలీసుల విచారణలో నేరాన్ని ఒప్పుకున్న నిందితులు..ఎంఐదుగురి నిందితుల అరెస్ట్..వారి వద్ద నుండి ఒక ఆటో, ఐదు సెల్ ఫోన్స్, 15000 నగదు, మారునాయుధాలు స్వాధీనం..ఎంసబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో వివరాలను వెల్లడించిన డిఎస్పి రాజశేఖర్ రాజు

## ఆరబెట్టిన ధాన్యాన్ని తెచ్చి మద్దతు ధర పొందాలి తాసిల్దార్ లాలూ నాయక్

పెన్ పహాడ్ అక్టోబర్ 23 నిజం చెప్పుతాం:



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని తెచ్చి మద్దతు ధర పొందాలని పెన్ పహాడ్ తాసిల్దార్ ధారావత్ లాలు నాయక్ అన్నారు. మండలంలోని సింగారెడ్డి పాలెం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం తాసిల్దార్ ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు నీడ, మంచినీటి, వసతులు కల్పించి కాంటాలకు కావలసిన యంత్రాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మధ్య దళారులను నమ్మి రైతు సోదరులు ధాన్యం అమ్మకాలలో మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్ముకోవాలని ప్రభుత్వ నిబంధనల ప్రకారం మ్యాచర్ ఉన్న ధాన్యాన్ని తీసుకువచ్చి 500 రూపాయలు బోనస్ పొందాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమములో ఎంపీడీవో జన్జనాల వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్, ఏపిఎం అజయ్ నాయక్, ఏపిఎం సంజీవ, పంచాయితీ కార్యదర్శి అఖిల్, ఇంచార్జి సిసి ఆశ, క్యాబ్ ఆపరేటర్ స్వరూప, సంఘ బంధం అధ్యక్షురాలు శైలజ, కార్యదర్శి చంద్రకళ, కమిటీ మెంబర్స్ లలిత, గీత, రైతులు పాల్గొన్నారు...

## చాతబడి, బాణామతి వస్తుందనే నెపంతో వృద్ధుడిని ఇంటి నుంచి వెళ్లగొట్టిన కుమారుడు, కోడలు, మనమండ్లు

వీధిన పడిన వృద్ధ దంపతులు

మూఢ విశ్వాసలు నమ్మి ఇంటి నుంచి వెళ్ల గొట్టిన వైనం

సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 23 నిజం చెపుతా%శీ% న్యూస్

విలేకరుల సమావేశంలో వారి గోడును వెల్లడించిన వృద్ధ దంపతులు

జిల్లా, ఆత్మకూరు (%ం%) బాణామతి వస్తుందనే నెపంతో కుమారుడు, కోడలు, మనుమండ్లు ఇంటి నుంచి వెళ్లగొట్టిన వైనం ఆత్మకూర్ ఎస్ మండలం కందగట్ల గ్రామంలో చోటుచేసుకుంది. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రం ఆర్డీవో కార్యాలయం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అర్రూరు నరసయ్య, భార్య అర్రూరు అనసూర్య, కందగట్ల గ్రామంలో వేరే నివాసం ఉంటున్నప్పటికీ ఇంటిలో ఉండొద్దని గత రాత్రి గృహనిర్బంధం చేసి భౌతికంగా కొట్టి మంగళవారం రాత్రివెల్లగొట్టారని వృద్ధ దంపతులు కన్నీరు మున్నీరై విలపించారు.తనకు ఉన్న ఐదు ఎకరాల వ్యవసాయ భూమి ని కూడా కుమారుడే సేద్యం చేసుకుంటున్నాడని గత మూడేళ్లుగా ఎలాంటి ధాన్యము భుక్తము ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పెద్దమనుషుల సమక్షంలో సీజన్ కి ఐదు వేల రూపాయలు, పుట్టెడు వడ్లు ఇవ్వాలని నిర్ణయించినప్పటికీ ఇవ్వడం లేదని వాపోయారు. పైగా భౌతికంగా మానసికంగా క్షోభకు గురి చేస్తున్న కుమారుడు, కోడలు, మనుమండ్లపై, చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ఆర్డీవో వేణుమాధవ్ కు వినతిపత్రం అందజేశారు .

### భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర రెండోవ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలను విజయవంతం చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ పిలుపు

సూర్యాపేట్ ప్రతినిధి అక్టోబర్ 23 నిజం చెపుతా%శీ% న్యూస్

ఈనెల 25. 26. 27 తేదీలలో నల్గొండ జిల్లా కేంద్రంగా జరగనన్న భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర రెండోవ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలను విజయవంతం చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ పిలుపునిచ్చారు బుధవారం సూర్యాపేట జిల్లా మునగాల మండలం బరాఖత్ గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశాని ముఖ్యఅతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా హామీలు అమలు చేయాలని ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమిస్తున్న ఉద్యమకారుకులపై అక్రమ కేసులు బనాయించి ముందస్తు అరెస్టులు చేయించి ఉద్యమాలను అణచివేసే కుట్రలు చేస్తుందన్నారు

## డాక్టర్ సుదర్శన్ నాయుడు దశదిన కర్మ కార్యక్రమానికి హాజరైన పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్



హుజూర్ నగర్ అక్టోబర్ 23 నిజం చెపుతాం

డాక్టర్ సుదర్శన్ నాయుడు మరణానికి సంతాపాన్ని తెలియజేస్తూ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిఈ సందర్భంగా తన్నీరుమల్లికార్జున్ మాట్లాడుతూ డాక్టర్ గా సుదర్శన్ నాయుడు ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని హుజూర్నగర్ ప్రజలు ఒక గొప్ప డాక్టర్ ని కోల్పోయినందుకు చాలా విచారకరమనిడాక్టర్ జీవించి ఉన్నప్పుడు తన తల్లి గారికి చేసిన వైద్యాన్ని గుర్తుకు చేసుకుంటూ ప్రగాఢ సానుభూతిని తెలియజేసినారు ఇటి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది

## పేదల సంక్షేమం కోరేదే కాంగ్రెస్ ప్రభుత్వం

వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

ఎమ్మెల్యే మందల సామేల్



తుంగతుర్తి అక్టోబర్ 23 నిజం చెపుతాం

పేద ప్రజల అభివృద్ధి కోరేది కాంగ్రెస్ ప్రభుత్వమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారుబుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆలివ్ తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 39 బ్యాటరీ ట్రై సైకిల్స్ ను వికలాంగులకు అందజేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అనేక రకాల పథకాలను నిరుద్యోగులు యువతీ యువకులు వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన 6 గ్యారంటీల పథకాలు తప్పనిసరిగా ప్రతి కుటుంబానికి చేరువయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ మండలంలో ఏర్పాటు చేసే ప్రతి పరిశ్రమను ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఎంపీడీవో శేష కుమార్, తహసిల్దార్ కి దయానందం, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, సిడిపిఓ శ్రీజ, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి, డిసిఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఉపాధ్యక్షులు చింతకుంట్ల బివెంకన్న,పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు యాదవ్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్,దాయం ఝాన్సీ రాజిరెడ్డి, దాసరి శీను, ఎస్సీ సెల్ అధ్యక్షులు తప్పట్ల శంకర్, మిట్ట గడుపుల అనూక్, కలకోట్ల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## పేద ప్రజల పక్షపాతి దర్గారావుకు ఘన నివాళులు అర్పిస్తున్నట్టు బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ



సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 23 నిజం చెపుతా%శీ% న్యూస్

బుధవారం నాడు పాలకవీడు మండలంలోని నర్లెంగుల గూడెం గ్రామంలో గుండ్లపాడు మాజీ సర్పంచి, మున్నూరు కాపు సంఘం మరియు బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు మలమంటి దర్గారావు దశదిన కార్యక్రమానికి హాజరై... ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.... నిరంతరం పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఒక సర్పంచ్ గా ఈ ప్రాంతంలో ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని, కుల మత రాజకీయ భేదాలు లేకుండా తన దగ్గరికి వచ్చిన వారిని ఆదుకొనడంలో ముందుండేవారని తన జాతి జనం కొరకు నిరంతరం తపించేవాడని ఆయన కొనియాడారు. కార్యక్రమములో మేళ్లచెరువు మాస్ ఎంపీపీ పాలేటి రామారావు, బిజెపి రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు, మలమంటి వీరనారాయణ ఏఐవైఎఫ్, జిల్లా అధ్యక్షులు చిలక రాజు శ్రీను చీరాల వెంకటేశ్వర్లు, నాయకులు సాముల మట్టారెడ్డి ఏఐటీయూసీ నాయకులు ఊదర వెంకన్న సిపిఐ నాయకులు బెల్లంకొండ గోవిందు గౌడ్ మరియు పరికే భరత్ తురక వెంకటేశ్వర్లు దొంతగాని నాగేశ్వరరావు పాల్గొన్నారు

## అధిక ధరలకు వ్యతిరేకంగా అక్టోబర్ 28 నసూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి.

హుజూర్ నగర్ అక్టోబర్ 23నిజం చెపుతాం



దేశవ్యాప్తంగా పెరుగుతున్న అధిక ధరలకు వ్యతిరేకంగా అక్టోబర్ 28 న సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నాగారపు పాండు పిలుపునిచ్చారు. బుధవారం హుజూర్నగర్ మండల తాసిల్దార్ కార్యాలయం ముందు జరిగిన ధర్నా అనంతరం ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలను అరికట్టేందుకు చర్యలు చేపట్టడంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం గోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. పెరిగిన ధరలతోపేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ధరల భారం ప్రజలపై పడకుండా ప్రత్యామ్నాయ చూపాలని, ప్రభుత్వ ఆహార సంస్థలో మొలుగుతున్న బియ్యం, గోధుమలు తదితర వస్తువులను పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి దుర్గి బ్రహ్మం మండల కార్యదర్శి పోసనబోయిన . సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శ్రీను. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు రేపాకుల మురళి చిన్న వీరమల్లు జక్కుల వెంకటేశ్వర్లు నర్సింగ్ లింగమ్మ ఇందిరాల లక్ష్మి పిన్నపు రెడ్డి వెంకట్ రెడ్డి చందాల భిక్షం సిద్దిల వెంకటి ఉపతల గోవింద బానోత్ వెంకటేష్ నాయక్ అర్జున్ రావు పంగా ఎంకటి వెంకన్న శంకర్ తురక వీరయ్య పంగ.కృష్ణ కొప్పెర లాలయ్య ముషీం చెంబయ్య నకిరెకంటి అంజయ్య అశోకు గండు ఉపేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్ గోడ పత్రిక ఆవిష్కరణ




హుజూర్ నగర్ అక్టోబర్ 23 నిజం చెపుతాం చెకుముకి టాలెంట్ టెస్ట్ గోడ పత్రికను స్థానిక హుజూర్నగర్ ఆర్డీవో వి శ్రీనివాసులు, మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి, ప్రధానోపాధ్యాయులు జయవాని దేవి జయప్రద, జిల్లా ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు లు సంయుక్తంగా విడుదల చేశారు. వీరు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక విద్యార్థులలో సైన్స్ పై ఉత్సాహాన్ని పెంపొందిస్తూ సైన్స్ పట్ల మక్కువను పెంచుకునే విధంగా పనిచేస్తున్నారని అదేవిధంగా మూఢనమ్మకాలను పారా ద్రోలుటకు కృషి చేస్తున్నారని మీరు సేవలు అమోఘమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీరామ్ ఆంజనేయులు మద్బుల్ పాషా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భారీగా అయ్యప్ప స్వామి మాలధారణ గురు స్వామి పల్ల శ్రీనివాసరావు



పెన్ పహాడ్ అక్టోబర్ 23 నిజం చెపుతాం:

పెన్ పహాడ్ మండల పరిధిలో వివిధ గ్రామాలలో అయ్యప్ప స్వామి మాల ధారణ స్వాములు బుధవారం గురు స్వామి పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గడ్డిపల్లి అయ్యప్ప గుడి ఆలయ ప్రధాన అర్చకులు పల్ల శ్రీనివాసరావు( దుబాయ్ శ్రీను తాంత్రిక పూజారి) వివిధ గ్రామాల ధూపహాడ్, లింగాల, చెట్ల ముకుందాపురం ,చీదెళ్ళ, న్యూ బంజర హిల్స్, పొట్లపహాడ్,గడ్డిపల్లి ,మేడవరం, బక్కయ్య గూడెం, చీదెళ్ల గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములకు 150 మంది బుధవారం అయ్యప్ప మాల ధారణ గురు స్వామి పల్ల శ్రీనివాసరావు అయ్యప్ప మాల స్వాములకు వేసినారు ఈ సందర్భంగా గురు స్వామి పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాల ధరించిన స్వాములు నేమ నిష్టలతో 41 రోజు చాలా జాగ్రత్తగా పూజా కార్యక్రమంలో పాల్గొని దీక్ష సమయంలో ఎటువంటి చెడు ఆలోచనలు లేకుండా అయ్యప్ప స్వామి పూజా విధానాన్ని అయ్యప్ప స్వాములకు పలు రకాల పూజా విధానాలను తీర్థ ప్రసాద స్వీకరణ యొక్క గొప్పతనాన్ని వివరించినారు , అయ్యప్ప మాలదరణ స్వాములకు శ్రీ మణికంఠ పూజ స్టోర్స్ నూతనంగా మాల ధరించి స్వాములకు మాలలు దుస్తులు అతి తక్కువ ధరలకు అందించటం జరుగుతుందని వారు తెలిపినారు ఈ కార్యక్రమములో ఆలయ ధర్మకర్త అధ్యక్షులు డాక్టర్ రామినేని వీరయ్య, అధ్యక్షులు బచ్చు వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల అయ్యప్ప స్వాములు నూతనంగా మాలాధారణ చేసిన స్వాములు పాల్గొన్నారు....

## జమిలి ఎన్నికలు దేశానికి ప్రమాదం సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కె యాకూబ్

గరిడేపల్లి అక్టోబర్ 23 నిజం చెబుతాం:



జమిలి ఎన్నికలు దేశానికి ప్రమాదవని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ అన్నారు మండల కేంద్రంలోని కరపత్రాలు విడుదల చేసి మాట్లాడుతూజమిలి ఎన్నికల వలన డబ్బు చాలా ఆదా అవుతుందని, పదేపదే ఎన్నికల వలన అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని అర్థం పర్థం లేని వాదనను బీజేపీ చేస్తుందన్నారు. జమిలీ ఎన్నికల నమూనాను అమలు జరిపితే రాజ్యాంగం రెండు మౌలిక పునాదులైన ప్రజాస్వామ్యం, సమైక్య విధానాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం మౌలిక నిర్మాణాన్ని మార్చే అధికారం పార్లమెంటుకు లేదని కేశవ నంద భారతి కేసులో సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందన్నారు. పార్లమెంట్ఎన్నికలతో పాటు రాష్ట్ర శాసనసభల ఎన్నికలు కూడా ఒకేసారి నిర్వహించడం అంటే అది కొన్ని శాసనసభల కాలపరిమితి ఉదయించేందుకు దారితీస్తుందన్నారు. అప్పుడే ఏర్పడిన ప్రభుత్వాలు ఒక సంవత్సరం లేదా అంతకంటే తక్కువ సమయం మాత్రమే అధికారంలో ఉంటాయన్నారు. హిమాచల ప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర, కర్ణాటక, తెలంగాణ, మిజోరాం, మధ్యప్రదేశ్, చత్తీస్ గడ్, రాజస్థాన్ రాష్ట్రాలలో పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే తన నిర్ణయాన్ని మార్చుకొని మెజార్టీ ప్రజల, రాజకీయ పార్టీల నిర్ణయాన్ని గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలోఅమీనా ప్రమీల సుజాత నిమ్మల సైదులు ఎల్లమ్మ పెంటమ్మ రమణ అరవింద్ కలమ్మ రక్తం అజీమా విజయ్ తదితరులు పాల్గొన్నారు

## నారాయణ రాఘవరెడ్డి మరణం సిపిఐ(ఎం)కు తీరని లోటు

పెన్ పహాడ్ అక్టోబర్ 23 నిజం చెబుతాం:

నారాయణ రాఘవరెడ్డి మరణం సిపిఐ(ఎం)కు తీరని లోటని ఆ పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ ధనియాకుల గురవయ్య, కామ్రేడ్ శవిర్యాల సైదయ్యల రాజకీయ వారసునిగా మండలంలో ఉన్న ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేకమైన పోరాటాలు నిర్వహించిన రాఘవ రెడ్డి అనుభవాలతో గత పది ఏళ్లుగా తమ పార్టీకి అందించి సూచనలు, సలహాలు గ్రామ సమస్యలపైన అధ్యాయాలు, పోరాటాలు నిర్వహించడం కోసం వారి యొక్క సూచనలు, సలహాలు ఎత్తుగడలు ప్రజా సమస్యలను ఎదుర్కోవడంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరచటంలో ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడంలో ఆయన చూపిన మార్గం మరువలేనిదని అన్నారు. అంతేకాక 13 ఏళ్లుగా తనకు సలహాలు, సూచనలు ఇచ్చిన కామ్రేడ్ నారాయణ రాఘవరెడ్డి మరణం మండల పార్టీకి తీరని లోటని, వారికి ప్రజల పక్షాన, రైతన్నల పక్షాన, కార్మికుల పక్షాన, విప్లవ జోహార్లు తెలుపుతూ, ఆయన ఆశయ సాధనకు పోరాడుతామని అన్నారు.

## రక్తదాన శిబిరం లో పాల్గొనండి.

– అత్యవసర సమయంలో ప్రాణదాతలు కండి.

సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్, ఎస్పి

సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 23 నిజం చెపుతా%శీ% న్యూస్

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా నిర్వహిస్తున్న సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా ఈనెల 25 వ తేదీ శుక్రవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయం నందు రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుంది అని, ఈ కార్యక్రమంలో ఆరోగ్యవంతమైన యువత, ప్రజలు పాల్గొని శ్వచందంగా రక్తదానం చేయాలని ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ కోరారు.మీరు చేసే రక్తదానం అత్యవసర సమయాల్లో ఇతరులకు ప్రాణదానం అవుతుంది అని ఎస్పి అన్నారు. రక్తదానం చేసే వారు శుక్రవారం రోజున ఉదయం పుష్టికరమైన ఆహారం తీసుకుని 9 గంటల వరకు సూర్యాపేట జిల్లా పోలీసు కార్యాలయం కు రావాలని ఎస్పి విజ్ఞప్తి చేశారు.స్థలం : సూర్యాపేట జిల్లా పోలీసు కార్యాలయం, ఎస్ వి ఇంజనీరింగ్ కళాశాల రోడ్డు, సూర్యాపేట టౌన్. సమయం : 25వ తేది శుక్రవారం ఉదయం 9 గంటలకు.

## తెలంగాణ భవన్ లో మీడియా సమావేశం

బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్ రెడ్డి సూర్యాపేట్ ప్రతినిధి అక్టోబర్ 23 నిజం చెపుతా%శీ% న్యూస్నల్గొండ జిల్లా రామన్నపేట మండలంలో అంబుజా సిమెంట్ పరిశ్రమను వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియా మిత్రుల సమావేశంలో మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ రామన్నపేటలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ప్రజలు అభిప్రాయం చెప్పారుప్రజాభిప్రాయ సేకరణలో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ ను అరెస్టు చేశారుఅంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వస్తే రామన్నపేట మండలంకకావికలం అవుతుందిఅదానీ ఆధ్వర్యంలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం చేయాలని చూస్తున్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు గాం మల్లు దొర పేరు పెట్టాలి



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా అక్టోబర్ 23 సీలేరు: అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలకు గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు గాం మల్లుదొర పేరు పెడుతూ ప్రభుత్వం జి.వో.ను విడుదల చేయాలని కారే శ్రీనువాసు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. మహనీయుల త్యాగాలను, వారి గొప్పతనాన్ని భావితరాలకు అందించే ఉద్దేశ్యంతో మచిలీపట్నం, కృష్ణా జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాలకు జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య పేరు పెడుతూ జి.వో ను జారీ చేయడం సంతోషకరం. అదేవిధంగా గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు మరియు విశాఖపట్నం మొట్టమొదటి పార్లమెంటు సభ్యుడు గాం మల్లుదొర పేరును అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో ప్రభుత్వ వైద్య కళాశాలకు పెట్టడం ఆయనకు మనమిచ్చే ఘన నివాళి. గాం మల్లుదొర అల్లూరి సీతారామరాజు నేతృత్వంలో బ్రిటీష్ సామ్రాజ్యంపై దేశ స్వాతంత్ర్యం కోసం గొప్ప పోరాటం చేశారు. ఆ పోరాటంలో బ్రిటీష్ సేనలకు పట్టబడి అండమాన్ దీవులలో ద్వీపాంతర కారాగార శిక్ష అనుభవించి స్వాతంత్ర్యానంతరం జైలు నుంచి విడుదలై మొట్టమొదటి సార్వత్రిక ఎన్నికలలో విశాఖపట్నం పార్లమెంటు స్థానం నుంచి పార్లమెంటు సభ్యుడుగా ఎన్నికయ్యారు. దేశ మాత సేవలో తన జీవితమంతా గడిపారు. ఎన్నో త్యాగాలను చేశారు. తమ సర్వస్వం కోల్పోయారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలకు ఇటువంటి గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడి పేరును పెడుతూ గవర్నమెంట్ ఆర్డర్ వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నట్లు కారే శ్రీనివాస్ తెలిపారు.

# కాఫీ రైతులకు గిట్టుబాటు ధర అందించండి



జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

నిజం న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు అక్టోబరు 23: అరకు కాఫీకి గిట్టుబాటు ధర అందించాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ సూచించారు. బుధవారం ఆయన కార్యాలయంలో ఐటిసి కంపెనీ అధికారులు, కాఫీ అధికారులతో కాఫీ విక్రయాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకు కాఫీని గిరిజన రైతులు ఆర్గానిక్ విధానంలో సాగు చేస్తున్నారని కాఫీ రైతులకు మంచి ధర చెల్లించాలని స్పష్టం చేసారు. చింతపల్లి మాక్స్ సంస్థ సేకరిస్తున్న కాఫీని బహిరంగ వేలం ద్వారా విక్రయిస్తామమన్నారు. కాఫీ సేకరణలో తగిన నాణ్యతలు పాటించాలని సూచించారు. కాఫీ రైతుకు జియో ట్యాగింగ్ చేయడానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కాఫీ నాణ్యతలపై లైజాన్ వర్కర్లకు అవగాహన కల్పించాలని చెప్పారు. చింతపల్లి మాక్స్ సంస్థ ఈ ఏడాది 600 టన్నుల పార్చిమెంట్ కాఫీని ఉత్పత్తి చేస్తోందన్నారు. గిరిజన కాఫీని బహిరంగ వేలంలో విక్రయిస్తామన్నారు. గత రెండు సంవత్సరాలను అరకు కాఫీ ఫైన్ కప్ అవార్డును పొందుతోందన్నారు. ఐటిసి అధికారులు వాసు దేవ మూర్తి, కిరీట్ పాండే మాట్లాడుతూ మాక్స్ కాఫీ వేలంలో పాల్గొంటామని చెప్పారు. కాఫీ విక్రయాలు, వేలం సమయంలో సమాచారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో కాఫీ బోర్డు డి. డి. ఎస్. రమేష్, ఐటిడి ఏ కాఫీ సహాయ సంచాలకులు ఎన్. అశోక్, ఐటిడి ఏ ఎం. హేమలత తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి

కాకినాడ, అక్టోబర్ 23 (నిజం చెపుతాం ప్రతినిధి):కాకినాడ జిల్లా కరప మండలం పెనుగుదురు ఫీల్డ్ అసిస్టెంట్ పులపకూర సునీత ను లైంగిక వేధింపులకు గురి చేసి కులవివక్షతతో అహంకారంతో అవమానపరిచిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (%ఖఖూూ%) రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఓ నల్లప్ప , అంధ్ర మాల్యాద్రి డిమాండ్ చేశారు . తప్పుడు హాజరు చూపించి డబ్బులు వసూలు చేసి మాకు ఇవ్వాలని అధికార పార్టీ నాయకులు భయందోళనకు గురిచేయడం దుర్మార్గమైన కులదురంకారం . ఈ ఆధిపత్య అహంకారానికి పాల్పడిన అధికార పార్టీ నాయకులపై కేసులు నమోదు చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్ సునీత కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది . ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఆమె కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరారు.

# వారధి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి



తూర్పుగోదావరి జిల్లా(అనపర్తి)అక్టోబర్, 23..నిజం చెపుతాం న్యూస్

విజయవాడలో బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న బి.జె.పి – వారధి కార్యక్రమంలో రెండవ రోజు బుధవారం అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివిధ సమస్యలపై ప్రజల నుండి పిర్యాదులు స్వీకరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ....ప్రజా సమస్యల పరిష్కారం కోసం వారధి ద్వారా త్వరితగతినకృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వారధి సమన్వయ కర్త కిలారి దిలీప్ పాల్గొన్నారు.

# అణిచివేయాలనుకుంటే... తిరుగుబాటు తప్పదు...వైసీపీ నేతలు



తూర్పుగోదావరి జిల్లా (బిక్కవోలు)అక్టోబర్ 23..నిజం చెపుతాం న్యూస్..

ఇల్లపల్లిలో జరిగిన సంఘటనే ఇందుకు తార్కాణం

ప్రజలు అవకాశం ఇచ్చారు సక్రమంగా పాలించండి మన్ననలు పొందండి

దౌర్జన్యాలు... దాడులతో డైవర్షన్ పాలిటిక్స్ ఎల్లకాలం చెల్లవు

ప్రజలకు చేసిన సంక్షేమం ధైర్యంగా చెప్పుకోగలిగేది ఒక్క వైయస్సార్ సిపి కార్యకర్త మాత్రమే..

నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి కీలక వ్యాఖ్యలు

అనపర్తి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృస్థాయి సమావేశం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అధ్యక్షతన బుధవారం బలబద్రపురం ఎమ్మెస్సార్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ అధికారాన్ని చేపట్టిన కూటమి నేతలు ప్రతిపక్షాన్ని దాడులు, దౌర్జన్యాలతో అణిచి వేయాలనుకుంటే... తిరుగుబాటు తప్పదని, నియోజకవర్గంలోనే మారుమూల గ్రామమైన

ఇల్లపల్లిలో జరిగిన సంఘటనే ఇందుకు తార్కాణమని పేర్కొన్నారు. ప్రజలు అవకాశం ఇచ్చారు, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చి, సక్రమంగా పాలించి మన్ననలు పొందండన్నారు. అంతే కాని

దౌర్జన్యాలు... దాడులతో డైవర్షన్ పాలిటిక్స్ చేయాలనుకుంటే అవి ఎల్లకాలం చెల్లవన్నారు. గత ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలకు చేసిన సంక్షేమం ధైర్యంగా చెప్పుకోగలిగేది ఒక్క వైయస్సార్ సిపి కార్యకర్త మాత్రమే అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా మాట్లాడుతూ...ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక రాష్ట్రవ్యాప్తంగా అమలు జరుగుతున్న రెడ్ బుక్ రాజ్యాంగానికి అనుగుణంగా అనపర్తి నియోజకవర్గంలో జరిగిన దాడులు, దౌర్జన్యాలు, కక్ష సాధింపులు రాష్ట్ర వ్యాప్తంగా ప్రకటితం అయ్యాన్నారు. ఇవి ఒక స్థాయి దాటి కొనసాగడంతో ఇల్లపల్లి గ్రామంలో జరిగిన తిరుగుబాటు సంఘటన రాష్ట్ర రాజకీయాల్లో ఒక ఉదాహరణగా నిలిచిందన్నారు. ఈ అంశాలన్నీ దృష్టిలో పెట్టుకొని రానున్న రోజుల్లో అనపర్తి నియోజకవర్గం లో జరిగే ఏ దాష్టీకాన్నైనా ఎదుర్కొనేందుకు జిల్లా పార్టీ యంత్రాంగం మీకు అండ దండగా ఉంటుందన్నారు. రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడిగా నేను, జిల్లా అధ్యక్షునిగా అనుభవిజ్ఞులైన వేణు గారు మీకు నిత్యం అందుబాటులో ఉంటూ ఏ క్షణంలోనైనా, ఎంత చిన్న కష్టం వచ్చినా మీకు తోడుగా నిలుస్తామన్నారు. అధికారంలో ఉన్న సమయంలో పార్టీ శ్రేణులు ఎదుర్కొన్న కష్ట, నష్టాలు అందరికీ తెలుసునని రాబోయే రోజుల్లో ఆ తరహా వ్యవహారాలకు చోటు లేకుండా పార్టీ అధినాయకత్వం నుండి, మా వరకూ అందరూ కార్యకర్తలకు అండగా నిలవడం జరుగుతుందన్నారు.అనంతరం మాజీ మంత్రి, జిల్లా వైకాపా అధ్యక్షులు వేణు మాట్లాడుతూ..పేదలకు మేలు చేయాలన్న ఏకైక లక్ష్యంతో సంక్షేమ సారథిగా రాష్ట్ర పాలన అందించిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ఐదేళ్లపాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా సంక్షేమ పాలనను అందించిన నిజాన్ని మాత్రమే మాట్లాడే జగన్ ను నిలబెట్టుకోవల్సిన అవసరం మన అందరిపై ఉందని తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు.

# క చిత్రం అన్ని వర్గాలను అలరిస్తుంది



కాకినాడ, అక్టోబర్ 23(నిజం చెపుతాం ప్రతినిధి): “క” అనే చిత్రం అన్ని వర్గాల వారిని అలరిస్తుందని వర్ధమాన నటుడు కిరణ్ అబ్బవరం అన్నారు. సినిమా ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం కాకినాడ వచ్చారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక హోటల్లో మాట్లాడుతూ “క” అనే సినిమా వినోద భరితంగా ప్రేక్షకులను ప్రత్యేకంగా ఆహ్లాదపరుస్తుందన్నారు. క అనే టైటిల్కు అర్థం చివరిలో తెలుస్తుందన్నారు. అన్ని భాషలలో వస్తుందని తెలుగులో మాత్రం తాను డబ్బింగ్ చెప్పానన్నారు. ఈనెల 31న దీపావళి పండుగ సందర్భంగా థియేటర్లలో విడుదల చేస్తున్నట్లు కిరణ్ అబ్బవరం తెలిపారు.కెఎ ప్రొడక్షన్స్ పతాకంపై వచ్చే ఈ సినిమాకు రచయిత, దర్శకుడు సుజిత్%ఁ%సందీప్, నిర్మాత చింతా గోపాలకృష్ణ రెడ్డిలు వ్యవహరిస్తున్నారని తెలిపారు.

# కొత్తపాలెం ఘాట్ రోడ్డు గోతులను పూడ్చిపించిన సర్పంచులు



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా అక్టోబర్ 23 జీకే వీధిఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొత్తపాలెం ఘాట్ రోడ్డు బాగా కొట్టుకొని పోవడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని మూడు పంచాయతీల ప్రజలు ,వాహన శోధకులు, సర్పంచుల వద్ద మొర పెట్టగా మొండిగడ్డ, జర్రెల, కొత్తపాలెం పంచాయతీల సర్పంచులు వారి సొంత నిధులతో జెసిబి ని తో దగ్గరుండి పర్యవేక్షించి రోడ్డు గోతులను పూడ్చిపించటం జరిగింది. ఘాట్ రోడ్డు గోతులను పూడ్చీ పెట్టడంతో మూడు పంచాయతీల గిరిజనులు ఆనందం వ్యక్తం చేశారు. మొండిగడ్డ, జర్రెల, కొత్తపాలెం ముగ్గురు సర్పంచ్లకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో గబులంగి హరిబాబు , వనపల రాజేష్, వీరోజి నాగరాజు,, వార్డు మెంబర్షిప్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల ఆకాంక్షల మేరకు జిల్లా అభివృద్ధికి కృషి



జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

నిజం న్యూస్ జీకే విధి ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు అక్టోబరు 23 : గిరిజనుల ఆకాంక్షల మేరకు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ మిని సమావేశ మందిరంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు గిరిజన సంఘాల నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో విద్య, ఉద్యోగ అవకాశాలు, వైద్య సేవలు, రహదారుల అభివృద్ధి, స్వయం ఉపాధి పథకాలు, నైపుణ్యాభివృద్ధిని సమర్ధవంతంగా అమలు చేయడానికి గిరిజన సంఘాల నేతల తగు సలహాలు సూచనలు అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్రా 2047 కింద చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తామన్నారు. పాఠశాల భవనాల నిర్మాణాలకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలమని తెలియ జేసారు.పాఠశాల భవనాలు లేని చోట తాత్కాలిక భవనాలు ఏర్పాటు చేయడానికి ఒక డిజైన్ చేయాలని అన్నారు. ప్రభుత్వ భూములు, క్వార్టర్లను ఆక్రమిస్తే తనదృష్టికి తీసుకుని వస్తే తగిన చర్యలు చేపడతామని చెప్పారు. గిరిజన భూములను గిరిజనేతరులు ఆక్రమిస్తే సమాచారం అందించాలని అన్నారు. మూడు, నాలుగేళ్లో ప్రతి గ్రామానికి కనీస రహదారి సదుపాయం కల్పిస్తామన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జె ఎ సి నేతలు రామారావు దొర, మొట్టడం రాజాబాబు, కొర్ర బలరాం, డా.రామకృష్ణ, ఎస్.వరలక్ష్మి తది తరులు మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల్లో మెనూ సక్రమంగా అమలు చేయడం లేదని అన్నారు. డిప్యూటీ వార్డెన్ల పోస్టులు నిర్వహణకు ఉపాధ్యాయులు పైరవీలు చేస్తుంటారని చెప్పారు. ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్న 4,5 తరగతి విద్యార్థులపై ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ఎంపిపి పాఠశాలల ఉపాధ్యాయులు సక్రమంగా విధులకు హాజరుకావడం లేదని అన్నారు. కొయ్యూరు ప్రాంతంలో జీడి తోటలు అధికంగా ఉన్నాయని జీడి పిక్కల పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని సూచించారు.

జాఫ్రా, రబ్బరు పరిశ్రమలు, అటవీ ఉత్పత్తుల పరిశ్రమలు నెలకొల్పితే నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. మారేడు మిల్లి నుండి రాజమండ్రికి బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. గిరిజన యువతకు శిక్షణ అందించి స్వయం ఉపాధి పథకాలు నెలకొల్పడానికి తగిన అవకాశాలు కల్పించాలని కోరారు. గంజాయి సాగు, రవాణా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు సక్రమంగా నిర్వహించడం లేదని చెప్పారు. ఆ దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. నకిలీ కులదృవీ కరణ పత్రాలుపై చర్యలు తీసుకోవాలని అన్నారు. రెడ్ క్రాస్ సంస్థ కార్య కలాపాలు సక్రమంగా జరగపోవడం వలన రక్త కొరత ఏర్పడుతుందని చెప్పారు. జిల్లాలో ముఖ్యంగా చింతూరు డివిజన్లో వరద సహాయ చర్యలు చేపట్టి నష్టాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టిన జిల్లా కలెక్టర్ సేవలును అందరూ ప్రశంసించారు.ఈ సమావేశంలో 22 మండలాల నుండి గిరిజన సంఘాల ప్రతినిధులు కె. ఆనందరావు, గోపాల్, ఎస్. అశోక్, డా.పి.రా కుమార్, కె. సన్యాసిరెడ్డి , గిరిజన విద్యార్థి సంఘం ప్రతినిదులు కిరసాని కిషోర్, ఎం.బాబూజీ తది తరులు పాల్గొన్నారు.

# వాయుగుండంగా మారనున్న దానా తుఫాన్



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 23 : ఏపీ, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు.....తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఉన్న వాయుగుండం గంటకు 6 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ మరింత బలపడింది. ఈ వాయుగుండం పారాదీప్ (ఒడిశా)కి ఆగ్నేయంగా 700 కి.మీ దూరములో సాగర్ ద్వీపానికి (పశ్చిమ బెంగాల్) ఆగ్నేయంగా 750 కి.మీ దూరములో, ఖేపుపరా (బంగ్లాదేశ్)కి 730 కి.మీ దూరంలో దక్షిణ- ఆగ్నేయంగా కేంద్రీకృతమై ఉంది.బలపడిన వాయుగుండం పశ్చిమ- వాయువ్య దిశగా కదులుతూ తూర్పు మధ్య బంగాళాఖాతంలో నేడు (అక్టోబర్ 23న) తుఫానుగా మారనుందని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. ఆ తర్వాత తుఫాను వాయువ్య దిశగా కదులుతూ అక్టోబర్ 24 నాటికి వాయువ్య బంగాళాఖాతంలో తీవ్ర తుఫానుగా బలపడనుంది. అక్టోబర్ 24న రాత్రి లేకపోతే అక్టోబర్ 25న ఉదయంగానీ ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరమైన పూరీ, సాగర్ ద్వీపం మధ్య తీవ్ర తుఫానుగా తీరం దాటే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. తీరము దాటే సమయములో గంటకు 100-110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచనున్నాయి. గరిష్టంగా 120 కిలోమీటర్లు వేగంతో సైతం గాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. ఒక అల్పపీడన ద్రోణి ఎగువ వాయుగుండము నుంచి దక్షిణ తమిళనాడు తీరం వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉంది. దానా తుఫాను ప్రభావంతో ఏపీ, తెలంగాణతో పాటు ఒడిశా, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో వర్షాలు కురవనున్నాయి.

# గర్ల్స్ హై స్కూల్ లో మాక్ పోలింగ్... ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన

తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి )అక్టోబర్ 23..నిజం చెపుతాం న్యూస్

మాక్ పోలింగ్ ద్వారా విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన ఏర్పడుతుందని, విద్యార్థి దశ నుంచే వారిలో నాయకత్వ లక్ష ణాలు మెరుగుపడతాయని ప్రధానోపాధ్యా యురాలు కర్రి కళ్యాణి అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేశ్ అప్నాయెన్ సహయోగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనపర్తి బాలికల ఉన్నత పాఠశాలలోని 6వ తరగతి విద్యార్థులకు యాక్టిజెన్ క్లబ్ ద్వారా మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థి అభ్యర్థులు వారి గుర్తుని అందరికీ తెలియజేస్తూ నేను ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తాను నాకు ఓటేయండి అని ఎన్నికల మాదిరిగా ప్రచారాలు నిర్వహించారు.విద్యార్థులు మాక్ పోలింగ్లో ఉల్లాసంగా పాల్గొని అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకున్నారు. మాక్ పోలింగ్ లోఅధ్యక్షురాలిగా మంగపర్తి కీర్తన , ఉపాధ్యక్షురాలిగా చిట్టూరి సిరివల్లి లను ఎన్నుకొ న్నారు. ప్రధాన ఉపాధ్యాయురాలు అధ్యక్షులు, ఉపాధ్యక్షులకు వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ఎన్నికైనా అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో ఆరవ తరగతి విద్యార్థులచే నాయకత్వ లక్షణాల్ని, సహకార భావాన్ని, సేవాభావాన్ని పెంపొందించే కార్యక్రమాలు ప్రతీ నెలా జరుగుతాయని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు.ఈ చక్కని కార్యక్రమం చేసిన పాఠశాల సిబ్బందిని ఎస్ ఎం సి చైర్ పర్సన్ తాడి కవిత, వైస్ చైర్ పర్సన్ నల్లమిల్లి విజయలక్ష్మి మరియు కమిటీ సభ్యులు అభినందించారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మోల్ దినోత్సవం

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 23: ఆదిత్య డిగ్రీ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మోల్ దినోత్సవం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.

ఆదిత్య డిగ్రీ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మోల్ దినోత్సవం జరిగింది.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ నాయుడు మాట్లాడుతూ మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా విద్యార్థులు నూతన అంశాలను తెలుసుకోవాలని, పరిశోధన రంగంలో ఉత్తమ స్థితిని పొందాలని అన్నారు.

## బి.ఎ.ఎస్ పెండింగ్ బిల్లులు మంజూరుకై మంత్రి లోకేష్ ని కలిసిన జి. వి రావు.



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)అక్టోబర్ 23..నిజం చెపుతాం న్యూస్...

రాష్ట్ర విద్యాశాఖ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ని మోడరన్ విద్యాసంస్థల అధినేత జి. వి.రావు మంగళవారం విజయవాడలోని, ఉండవిల్లిలో మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా బెస్ట్ అవాలబుల్ స్కూల్స్ స్కీంలో భాగంగా తమ మోడరన్ హైస్కూల్ లో 400 మంది విద్యార్థుల విద్యా, వసతికి సంబందించి ప్రభుత్వ పరంగా మంజూరు చేయవలసిన సుమారు కోటి రూపాయలు పెండింగ్ బిల్లులు ఉన్నాయని, వాటిని మంజూరు చేయాలని రావు మంత్రి కి విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా రావు మాట్లాడుతూ... గత నాలుగు సంవత్సరాలుగా అనేకసార్లు ఈ సమస్య గత ప్రభుత్వ దృష్టికి తీసుకునివచ్చిన ఎటువంటి పరిష్కారం రాలేదని లోకేష్ ముందు ఆవేదన వ్యక్తం చేసారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఈ స్కీం కి సంబందించిన స్కూల్స్ ఉన్నాయని, అలాగే ఈ సమస్య రాష్ట్ర వ్యాప్తంగా ఉందని రావు,మంత్రి లోకేష్ కి వివరించారు. అనంతరం ఈ విషయంపై మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించి, బి. ఎ. ఎస్. స్కీం కి సంబందించిన సమస్య పై సంబంధిత అధికారులతో మాట్లాడి రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ బిల్లులు మంజూరుకు త్వరలోనే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు రావు తెలిపారు. మోడరన్ స్కూల్ అకడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి పాల్గొన్నారు.

## ఓటమికి కారణాలు విశ్లేషించు కోకుండా ప్రజా తీర్పును తప్పు పట్టడం సమంజసం కాదు

– – – బీజేపీ ఎమ్మెల్యే నల్లిమిల్లి రామకృష్ణా రెడ్డి



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 23 : హర్యానా ఎన్నికల ఫలితాల్లో బీజేపీ అఖండ విజయం సాధించటం,జమ్మూ కాశ్మీర్ లో ఎక్కువ సీట్లు గెలుపొందటం తో కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని, అందుకే కాంగ్రెస్ మాజీ కేంద్ర మంత్రి తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని భారతీయ జనతా పార్టీ(బిజెపి) అనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి విజయవాడ మీడియా పాయింట్ వద్ద పత్రికా ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఓటమికి కారణాలు విశ్లేసించుకోవాల్సింది పోయి ప్రజా తీర్పుని తప్పు పట్టటం సరైన విధానం కాదని పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ మూడో సారి ప్రధాని మోదీ నాయకత్వాన్ని కోరుతూ ప్రజలు తీర్పు ని ఇచ్చారని, మహారాష్ట్ర, జార?ండ లో బీజేపీ అఖండ విజయం సాధించబోతుందని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో జగన్ మెహన్ రెడ్డి చూస్తే మంచి పుస్తకం అంటూ ప్రజలు జోక్ లు వేస్తున్నారని, మహిళలకి రక్షణ లేదని చెప్పటానికి జగన్ కి అర్హత లేదని, తల్లికి, చెల్లికి రక్షణ ఇవ్వలేని జగన్ ఇతర మహిళల రక్షణ గురించి ఏవిధంగా మాట్లాడతాడని నల్లమిల్లి ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయటానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్ డి విల్సన్, వారధి సమన్వయ కర్త కిలారు దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఉత్పత్తు దారుల సంఘం ఏర్పాటుకు కృషి

– – – మండల వ్యవసాయ అధికారిని లీలావతి




నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 23 : రైతు ఉత్పత్తు దారుల ఏర్పాటుకు గిరిజన రైతులు ముందుకు రావాలని అల్లూరి జిల్లా, హుకుంపేట మండల వ్యవసాయ అధికారిని లీలావతి అన్నారు. బుధవారం మఠం పంచాయతీ కోత్తురు గ్రామం లో సర్పంచ్ శాంత కుమారి అధ్యక్షతన జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమం లో ఆమె మాట్లాడారు. సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం చెయ్యటం వలన అధిక దిగుబడి, అధిక లాభం రైతులకు చేకూరుతుందనీ ఆమె పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ తరుపున ప్రభుత్వ సహకారం తో అనేక యంత్రాలు, విత్తనాలు సబ్సిడీకి ప్రభుత్వం అందించడం జరుగుతుందనీ, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని ఆమె అన్నారు. అనంతరం సమీపంలోనీ పంట పొలాలు, పసుపు చేలను సందర్శించి, పరిశీలించి, రైతులకు పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమం లో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల పాత్రుడు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, హార్టికల్చర్ అసిస్టెంట్ ధనుంజయ్, వెటర్నరీ అసిస్టెంట్ శైలజ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కన్నారావు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.


## పార్టీకి నష్టం కలిగిస్తే సహించేది లేదు

ఎమ్మెల్యే విజయ్ చంద్ర



పార్వతీపురం, అక్టోబరు 23(నిజం చెపుతాం ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీకి ఎవరు నష్టం కలిగిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే విజయ్ చంద్ర హెచ్చరించారు. పార్వతీపురం లోని లయన్స్ కల్యాణ మండపంలో క్లస్టర్ యూనిట్ ,బూత్ ఇన్చార్జిల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తున్నారన్నారు కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా ఒకవైపు సంక్షేమం మరొకవైపు అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నారని ఆయన వివరించారు. నియోజకవర్గం స్థాయిలో పార్టీని మనం బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు సైనికుల పనిచేయాలని ఆయన పిలుపునిచ్చాడు తెలుగుదేశం పార్టీ అంటే క్రమశిక్షణ నిబద్ధత తో కూడుకున్నదని అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయం మేరకు ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఆయన కోరారు ఎవరైనా పార్టీకి నష్టం కలిగించే విధంగా ప్రయత్నిస్తే మాత్రం తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జాతి కులం మతం తేడా లేదని అందరం ఒకే విధంగా ముందుకు వెళ్దామని పార్టీని మరింత బలోపేతం చేద్దామని అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల, పట్టణ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఛాంబర్ ఆఫ్ కామర్స్ డైరక్టర్ గా నండూరి సుబ్బారావు




నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 23 : ఎంతో ప్రాముఖ్యత కలిగిన రాజమండ్రి ఛాంబర్ ఆఫ్ కామర్స్ కు, నూతన కార్య వర్గం కొలువు తీరనుంది. ఈ కార్యవర్గంలో ప్రముఖ కేబుల్ దిగ్గజం నండూరి సుబ్బారావు ను డైరెక్టర్ పదవి వరించింది. సీతంపేట కేబుల్ ఆపరేటర్ గా నండూరి సుబ్బారావు అందరికి సూపరిచితులు. కేబుల్ రంగం నుండి నండూరి సుబ్బారావు ను డైరెక్టర్ గా నిర్ణయించడం జరిగింది. సీసీసీ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ పంతం కొండలరావు ప్రోద్భలంతో తనకు ఈ గౌరవం దక్కింది అని నండూరి సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా ఛాంబర్ పెద్దలకు, కేబుల్ అపరేటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలియచేసారు. గురువారం సాయంత్రం 5 గంటలకు గౌతమి ఘాట్ వద్ద ఉన్న ఛాంబర్ కల్యాణ మండపంలో జరుగు అభినందన సత్కార సభకు కేబుల్ ఆపరేటర్లు అందరూ హాజరు కావాలని నండూరి సుబ్బారావు ఈ సందర్బంగా కోరారు.

## అక్రమకట్టడాలను సీజ్ చేయాలి :దూసర్లపూడి



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 23: కాకినాడ నగరంలో అడ్డు తుపు లేకుండా ఇష్టారాజ్యంగా అక్రమ కట్టడాల నిర్మాణాలు యధేచ్ఛగా జరుగుతున్నాయని వీటిపై ఎటువంటి దర్యాప్తు చర్యలు లేవని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు పేర్కొన్నారు. నగర పాలక సంస్థ నిర్లక్ష్యం వలన సిటీ ప్లానింగ్ విభాగం రాజకీయ మాఫియా అదుపాజ్ఞలో నడుస్తున్నదన్నారు. ప్రత్యేక అధికారి సమీక్షలు లేకపోవడం నిర్మాణ కట్టడాలు అనుమతించిన మేరకు వున్నది లేనిదీ పరిశీలించే ప్రక్రియ జరగడం లేదన్నారు. 2016 నుండి స్మార్ట్ సిటీ కంపెనీగా కార్పోరేషన్ మారిపోవడం వలన ఎ సి బి విజిలెన్స్ వంటి ఉన్నత స్థాయి దర్యాప్తు జరగడం లేదన్నారు. ఫలితంగా ఇంజనీరింగ్ పనుల నిర్వహణలోనూ సిటీ ప్లానింగ్ నిర్వహణలోనూ అవినీతి భూతం సునామీ తరహాలో తిష్ట వేసిందన్నారు. మున్సిపల్ స్థలాలు, కుళాయి చెరువు, సంత చెరువు పార్కు స్థలాలు, అరట్ల కట్ట ఆస్తులు ఆక్రమణ లు గురైన వాటిపై ఎటువంటి చర్యలు లేవన్నారు. కార్పొరేషన్ లో గౌరవ వేతనంతో పనిచేస్తున్న కొందరు రిటైర్డు ఉద్యోగులు, వారితో బాటుగా ప్రయివేటు జీతాలతో పనిచేస్తున్న సిబ్బందితో అవినీతి సామ్రాజ్యం “జీ హుజూర్ అన్నట్టుగా” తయారయ్యిందన్నారు. ఈ తీరు మార్చాలని ప్రభుత్వం బాధ్యత వహించాలని లేకుంటే అక్రమ కట్టడాల ఫ్లెక్సీ లతో పబ్లిక్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తామని రమణ రాజు పేర్కొన్నారు.

## అనంతపురానికి మహిళా మార్ట లు తీసుకొస్తాం : అనంత ఎమ్మెల్యే



నిజం చెప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర అక్టోబర్ 23:

అనంతపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిఆర్డిఏ, మెప్మా అధికారులతో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆర్థిక చేయూత అందించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అనంతపురం నగరానికి మహిళ మార్ట్ లు తీసుకొస్తామని తెలిపారు.

## అనంత : పడమేరు పాత బ్రిడ్జ్ బై వాహనాల రాకపోకలు బంద్

నిజం చెపుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర అక్టోబర్ 23:



అనంతపురం-కదిరి జాతీయ రహదారిపై పడమర పాత బ్రిడ్జ రిపేర్ కోసం మూసివేస్తున్నట్లు అనంతపురం డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు. కదిరి,ధర్మవరం,రాప్తాడు నుంచి వచ్చే వాహనాలు ఇకపై పాత బ్రిడ్జి పక్కనే ఉన్న కొత్త బ్రిడ్జిపై రాకపోకలు సాగించాలన్నారు. కదిరి, ధర్మవరం, రాప్తాడు వైపు వెళ్లే వాహనాలకు, కదిరి, ధర్మవరం,రాప్తాడు వైపు నుంచి నగరంలోకి వచ్చే వాహనాల రాకపోకలు కొత్త బ్రిడ్జిపై సాగించాలన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవ లలో భాగంగా “ఓపెన్ హౌస్



పార్వతీపురం అక్టోబరు 23(నిజం చెపుతాం ప్రతినిధి) : జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీస్ మల్టీ ఫంక్షన్ హాల్ ఆవరణలో లో “ఓపెన్ హౌస్’ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఐపిఎస్ ముఖ్య అతిధిగా హాజరై, ‘ఓపెన్ హౌస్’ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించుటకు స్కూల్స్/కళాశాల విద్యార్దులు తరలిరాగా ఎస్పీ మరియు ఇతర పోలీసు అధికారులు ‘ఓపెన్ హౌస్’ లోని , విద్యార్థులతో మమేకమై, అప్యాయంగా మాట్లాడారు. అనంతరం ఎస్పీ ,ఏఆర్ అధికారులు, సిబ్బంది పోలీసుశాఖ విధి నిర్వహణలో ఉపయోగించే వివిధ ఆయుధాలు, అత్యాధునిక పరికరాలు పట్ల విద్యార్దులకు అవగాహన కల్పించి,వారిలో స్ఫూర్తి నింపారు. ఎస్పీ మాట్లాడుతూ - విధి నిర్వహణలో తీవ్రవాదులతో పోరాడుతూ ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమర వీరుల సంస్మరణార్థం బుధవారం “ఓపెన్ హౌస్” కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ ‘ఓపెన్ హౌస్’లో పోలీసుశాఖ ఉపయోగించే సాంకేతికత,క్లూస్ టీం, కమ్యూనికేషన్, బాంబ్ డిటెక్షన్, డిస్పోజల్, డాగ్ స్క్వాడ్ వివిధ ఆయుధాలును విద్యార్దులకు చూపించి వాటిగురించి వివరించారు. ఆయుధాలు: శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసుశాఖ వినియోగించే . 303 తుపాకీ, 7.62 ఎంఎం సెల్ఫ్ లోడింగ్ రైఫిల్, 9ఎంఎంపిస్టల్, కార్బైన్, ఎంపి 5కె సబ్ మెషిన్ గన్, 0.22 రైఫిల్, మోర్టార్, 5.56 ఎంఎం ఇన్సాస్, 7.62 ఎంఎం ఎకే 47, టియర్ గ్యాస్ గన్, ఆయుధాల పని తీరును బి.పి జాకెట్స్,లాతి ఉపయోగం గురించి విద్యార్దులకు జిల్లా ఎస్పీ మరియు ఆర్మ్ రిజర్వు సిబ్బంది వివరించారు.

## ఘనంగా ఎస్పీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



కాకినాడ, అక్టోబర్ 23(నిజం చెపుతాం ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ( %ఝాఖీ%) ఆవిర్భవించి 33 సంవత్సరాల పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని , ఎస్పీఎఫ్ డీజీ త్రివిక్రవర్మ ఐపీఎస్, ఐజి బి.వి రామిరెడ్డి ఆదేశాల మేరకు కమాండెంట్ కే.ఎన్. రావు మరియు అసిస్టెంట్ కమాండెంట్ బి. శ్రీనివాస్ సూచనలతో ఎస్పీఎఫ్ రైజింగ్ డే ఉత్సవాలు కాకినాడ పోర్ట్ లో ఘనంగా నిర్వహించారు. రైసింగ్ డే సందర్భంగా ఎస్పీఎఫ్ సిబ్బంది కాకినాడ ఎంకరేజ్ పోర్టులో మొక్కలు నాటు కార్యక్రమాన్ని చేపట్టారు. మరియు సిబ్బందికి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ పోర్ట్ ఇన్స్పెక్టర్ జి.శ్రీధర్ కేక్ కట్ చేసి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఎస్పీఎఫ్ సంస్థ రాష్ట్రమంతటా సెక్రటేరియట్, హైకోర్టు,అసెంబ్లీ, తిరుపతి దేవస్థానం మరియు విమానాశ్రయాలు వంటి అత్యంత కీలక ప్రదేశాల్లో భద్రతా బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తుందని, అదేవిధంగా కాకినాడలో ఎంకరేజ్ పోర్టు, అన్నవరం, ఓఎన్జిసి రిలయన్స్ వంటి ప్రముఖ ప్రదేశాల్లో సుమారు 260 మంది ఎస్ ఎఫ్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని మరియు భద్రతా విధుల్లో ఓర్పు , పట్టుదల, శ్రేష్టమైన సేవలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా “ బడా ఖాన” నిర్వహించి క్రీడల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ శ్రీధర్ తో పాటు ఎస్.ఐ కృష్ణారావు, ఏ.ఎస్.ఐ. లు సాంత్తేశ్వరరావు ,సుబ్బరాయుడు , మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 29న జిల్లా స్థాయి క్రీడా ఎంపికలు



కాకినాడ, అక్టోబర్ 23(నిజం చెపుతాం ప్రతినిధి): కాకినాడ జిల్లా ఆల్ ఇండియ సివిల్ సర్వీసెస్ జిల్లా స్థాయి జట్ల ఎంపిక ప్రక్రియ ఈ నెల 29న ఉదయం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అభివృద్ధి అధికారి బి శ్రీనివాస కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి సివిల్ సర్వీసెస్ క్రీడలు పురుషులు మరియు మహిళల జిల్లా జట్టులను పంపు నిమిత్తము వివిధ క్రీడాంశాల్లో జిల్లా స్థాయి ఎంపిక ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రీడల్లో పాల్గొనే స్త్రీ పురుషులు (ఓపెన్) ప్రభుత్వ ఉద్యోగులై ఉండాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు జెరాక్స్ కాపీ, ఇటీవల తీయించుకున్న 1 పాస్ పోర్టు సైజు ఫోటో తప్పని సరిగా సమర్పించాలని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ వారి ప్రామాణికముల ప్రకారం జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ వారి పర్యవేక్షణలో ఎంపీకలు జరుగుతాయన్నారు. ఈ క్రీడా ఎంపికలకు హాజరగు అభ్యర్థులకు ఎటువంటి టీఏ /డీఏలు ఇవ్వబడవన్నారు. ఆశక్తి కలిగిన క్రీడాకారులు ఈ నెల 28వ తేదీ మధ్యాహ్నం 1.00 లోపు కచ్చితముగా ఏ ఏ క్రీడలలో పాల్గొంటారో స్వయయముగా గాని ఈమైల్(%ఎయిఝిఎఅఋఋ2023ఏస్రమ్మిఅశ్రీ.ఎశీఎ%) ద్వార గాని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆయన తెలిపారు. పైన తెలుపబడిన ధ్రువపత్రాలు తీసుకొని ఈ నెల 29, ఉదయం 08.00 గంటలకు కాకినాడ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ క్రీడామైదానంలో జరిగే ఎంపిక కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. అథ్లటిక్స్,బాడ్మింటన్, బాస్కెట్ బాల్, క్యారమ్స్, చెస్, క్రికెట్, ఫుట్ బాల్, హాకీ, కబడ్డీ, లాన్ టెన్నిస్, స్విమ్మింగ్, ఖోఖో, టేబల్ టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్ /పవర్ లిఫ్టింగ్,వాలీ బాల్, యోగ, రెజ్లింగ్, బెస్ట్ ఫిజిక్ తదితర క్రీడాంశాలలో పోటీలు జరుగుతాయన్నారు.

## కారణాలు లేకుండా రాత్రి 11గంటల తరువాత తిరిగితే కేసులు తప్పవు

గత నాలుగు మాసాల్లో ఇప్పటికే 450 మందిపై టౌన్ న్యూసెన్సు చట్టం ప్రకారం కేసులు నమోదు

– – – నేరాల నియంత్రణలో భాగంగా రాత్రి గస్తీ, పెట్రోలింగులో మౌళిక మార్పులు

– – – విజయనగరం జిల్లా ఎస్పి వకుల్ జిందాల్ (ఐపిఎస్)

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 23 : విజయనగరం జిల్లాలోని కార్పొరేషను, మున్సిపాల్టీల్లో సహేతుకరమైన కారణం లేకుండా అర్ధ రాత్రుళ్ళు బహిరంగంగా తిరిగిన వారిపై టౌన్ న్యూసెన్సు చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని అధికారులకు బుధవారం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మరోసారి ఆదేశాలు జారీ చేసారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది కార్పొరేషను, మున్సిపాల్టీలు మరియు నగర పంచాయతీ పరిధిల్లో విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కొన్ని కఠిన నిర్ణయాలు చేపట్టడంతో పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తం అయ్యారు. ఇందులో భాగంగా విజయనగరం పట్టణంలో రైల్వే స్టేషను, ఆర్టీసి కాంప్లెక్స్, మూడు లాంతర్లు, కోట జంక్షన్, బాలాజీ జంక్షన్, దాసన్నపేట రైతు బజార్, రింగు రోడ్డు, కొత్తపేట, ఐస్ ఫ్యాక్టరీ, జమ్ము, విటి అగ్రహారం, బొబ్బిలి, నెల్లిమర్ల, రాజాం మున్సిపాల్టీల్లో కొన్ని ముఖ్య ప్రాంతాల్లోను పోలీసులు తనిఖీలు చేపడుతున్నారు. రాత్రి 11గంటల తరువాత వ్యాపారాలు, షాపులు, టిఫిన్ బండ్లు మూసివేసే విధంగా చర్యలు తీసుకొంటూ, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యాపారాలు సాగించినా, సహేతుకమైన కారణం లేకుండా బహిరంగ ప్రదేశాల్లో సంచరించినా వారిపై టౌన్ న్యూసెన్సు చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడంతోపాటు, వారిని పోలీసు స్టేషనుకు తరలించి, కౌన్సిలింగు నిర్వహిస్తున్నారు. సహేతుకరమైన కారణం లేకుండా పట్టణాల్లో సంచరిస్తున్న వారిపై పోలీసులు కేసులు నమోదు చేసి, వారికి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగు నిర్వహించారు. నేరాల నియంత్రణలో భాగంగా ఇప్పటి వరకు రాత్రి గస్తీల్లోను, పెట్రోలింగు నిర్వహించడంలో మౌళికమైన మార్పులను చేపట్టారు. రాత్రి విధులకు వెళ్ళే పోలీసు సిబ్బందికి సంబంధిత పోలీసు అధికారులు సమావేశమై, రాత్రి గస్తీలో వారు నిర్వహించాల్సిన విధుల పట్ల వారికి దిశా నిర్ధేశం చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆయా బీటు పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, పాయింటు పుస్తకాలు గల ప్రాంతాలను తప్పనిసరిగా సందర్శించే విధంగా చర్యలు చేపట్టారు. అంతేకాకుండా, ఆయా బీటు పరిధిలో నివసించే హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తులు కదలికలను కూడా గమనించాలని, ఆయా వివరాలను బీటు పుస్తకంలో నమోదు చేయాలని, అనుమానస్పద వ్యక్తులను ప్రశ్నించి, వారి వివరాలు పూర్తిగా తెలుసుకున్న తరువాతనే విడిచిపెట్టాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. నేరాల నియంత్రణలో భాగంగా జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పెట్రోలింగు తిరిగే వాహనాలను, బీటు పర్యవేక్షణ అధికారులను నిరంతరం రాత్రుళ్ళు అప్రమత్తం చేయాలని పోలీసు కంట్రోల్ రూం సిబ్బందిని జిల్లా ఎస్పీ ఆదేశించారు. అంతేకాకుండా, అవసరమైన సమయాల్లో ఆకస్మికంగా వాహన తనిఖీలు చేపట్టే విధంగా చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టినప్పటి గత నాలుగు మాసాల్లో 11గంటల తరువాత పట్టణాల్లో తిరుగుతున్న 450 మందిపై టౌన్ న్యూసెన్సు కేసులు నమోదు చేసినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## గెస్టు లెక్చరర్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సదానందం గౌడు కు ఘన సన్మానం



కల్వకుర్తి ప్రతినిధి సిద్ధిక్ అక్టోబర్ 23 ( నిజం చెపుతాం ):- తెలంగాణ రాష్ట్ర అతిథి ఆధ్యాపకుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన కల్వకుర్తి కి చెందిన అయిల్ సదానందం గౌడు ని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఉన్నత విద్యావంతుడు, తెలంగాణ ఉద్యమ నేత, అధ్యాపకుల హక్కుల కోసం నిరంతరం పాటుపడే సదానందం గౌడు ని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించడం న్యాయమైందని ఆనంద్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సదానందం గౌడ్ మాట్లాడుతూ ఈ పదవితో నా బాధ్యత మరింత పెరిగిందని ఎదిగిన కొద్ది ఒదిగి ఉంటు అతిథి అధ్యాపకుల కుటుంబాలకు న్యాయం జరిగే విదంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ మహిళా నేత రేష్మా బేగం,అస్మబేగం, రాంపర్వతాలు, చెన్నకేశవులు,ఎల్లికట్ట మాజీ సర్పంచ్ రాకేష్ , దస్తగిరి ,యంగంపల్లి గ్రామ ప్రజలు మొదలగు వారు పాల్గొన్నారు.

## మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి భద్రత,ఎక్షగ్రేషియా చెక్కులను అందజేసిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 23 (నిజం చెపుతాం) భద్రత పథకం ద్వార పోలీస్ కుటుంబాలకు ఆర్థిక భరోసా. ఇటీవల మరణించిన కుటుంబానికి భద్రత చెక్కుల అందజేసిన ఎస్పీ. చనిపోయిన పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం. పోలీస్ భద్రత పథకం పోలీస్ కుటుంబాలలో కొత్త వెలుగులు నింపుతూ,ఆర్థిక భరోసా కల్పిస్తుందని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్. బుధవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన సివిల్ కానిస్టేబుల్ ఉమ్మాల బాలరాజు, పిసి-3195 కుటుంబానికి పోలీస్ భద్రత నుండి మంజూరైన 15,95,800/- చెక్కును,బాలరాజు భార్య మంజుల,పిల్లలకు,వారి టుంబసభ్యులకు కలిసి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ భద్రత చెక్కులను అందజేసారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. చనిపోయిన పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ది సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని ఆయన చెప్పారు. అదే విధంగా భద్రత స్కీమ్ ద్వారా చనిపోయిన పోలీస్ కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమములో వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు,బిసిఆర్బి ఎస్సై, సెక్షన్ సూపర్డెంట్,రాజవర్ధన్ ఉన్నారు.

## రైతు నిరసన సభకు భారీ ఎత్తున జన సమీకరణ



పెద్దమందడి మండల రిపోర్టర్ అక్టోబర్ 23( నిజం చెపుతం ) వనపర్తి జిల్లా కేంద్రంలో ఈనెల 29వ తారీకు జరగబోవు రైతు నిరసన సభకు మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, ఈ సభకు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే టి హరీష్ రావు . హాజరవుతున్నారు అని మండల బి ఆర్ఎస్ నాయకులు తెలిపారు పెద్దమందడి మండలంలోని అన్ని గ్రామాలు తిరిగి జన సమీకరణ చేస్తున్నామని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వేణు. మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి అంజి గట్ల ఖానాపూర్ మాజీ సర్పంచ్ వెంకటేష్ పానుగంటి సురేష్ రఘువర్ధన్ రెడ్డి నాగేంద్ర యాదవ్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## నీటి పారుదల ప్రాజెక్టులకు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి



### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 23 (నిజం చెపుతాం) బుధవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో భూసేకరణ అంశాలకు సంబంధించి రెవెన్యూ,ఇరిగేషన్, పంచాయతీ రాజ్,ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. గణప సముద్రం రిజర్వాయర్ బ్రాంచ్ కెనాల్ కు సంబంధించి 197 ఎకరాలు నవంబర్ 20 లోపు సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. రాజీవ్ భీమా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్,27 ప్యాకేజీ కింద భూసేకరణ,అవార్డు జారీ ప్రక్రియ నవంబర్ చివరి నాటికి పూర్తి చేయాలన్నారు. గణపురం బ్రాంచ్ కెనాల్ లో కర్నె తండా పార్ట్ లో 171 ఎకరాలు సర్వే కూడా వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ సి. హెచ్ వెంకటేశ్వర్లు,ఇర్రిగేష ఎస్. ఈ శ్రీనివాస్ రెడ్డి,ఇరిగేషన్ ఈ. ఈ లు మధుసూదన్ రావు,పంచాయతీ రాజ్ ఈ. ఈ మల్లయ్య,ఆర్డివో పద్మావతి,ఏడి సర్వే బాలకృష్ణ,డి. ఈ లు,తహసీల్దార్లు,తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల సంస్మరణం సందర్భంగా మెగా రక్త దాన శిబిరం

### - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 23 (నిజం చెపుతాం)పోలీసు అమర వీరుల త్యాగాలు, చిరస్మరణీయం. ఆపద సమయంలో మనం చేసే రక్తదానం మరొకరికి ప్రాణదానం అవుతుంది. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వనపర్తి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో జిల్లాలోని పోలీసు అధికారులు,రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, కొత్తకోట ఎస్సై,మంజునాథ్ రెడ్డి, పెద్దమందడి ఎస్సై,యుగంధర్ రెడ్డి, ఆత్మకూరు ఎస్సై,నరేందర్. అమరచింత ఎస్సై, సురేష్, చిన్నంబావి ఎస్సై,రమేష్, జిల్లా ఎస్పీ.పి ఆర్ ఓ,రాజా గౌడ్, పోలీస్ అధికారులు, సిబ్బంది, యువకులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొని స్వచ్ఛందంగా 123 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సమాజం కోసం,దేశం కోసం,రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం ప్రాణత్యాగాలు చేశారని వారి త్యాగాలను వెలకట్టలేమన్నారు. ప్రతీ ఒక్కరూ పోలీసు అమరవీరుల త్యాగాలను నిత్యం స్మరించుకోవాలన్నారు. వారి త్యాగ ఫలితమే మనమంతా ప్రశాంత జీవితాన్ని గడుపుతున్నామని అన్నారు. పేదప్రజలు,బాధితులకు సత్వర న్యాయం అందించడం,ధర్మం పక్షాన నిలిచి మెరుగైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా పని చేసినప్పుడే వారి త్యాగానికి మనమందించే ఘనమైన నివాళి అని తెలిపారు. అమ్మ జన్మనిస్తే రక్తదానం పునర్జన్మ నిస్తుందని అన్నారు. ఒక్క రక్తదానంతోనే ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ప్రాణదానం చేయడం సాధ్యమవుతుందన్నారు. థలసేమియా,క్యాన్సర్, హిమోఫీలియా,రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి,ఇతరత్రా జబ్బులతో బాధపడుతున్న వారి కోసం ఎక్కువగా రక్తం అవసరం ఉంటుందని,రక్తదానం చేసి అటువంటి వారి ప్రాణాలను కాపాడటం ద్వారా మనకు కూడా మంచి చేకూరుతుందని అన్నారు.. రక్తదానం మహాదానమని,రక్తదానంపై అపోహలు వద్దని ఎస్పీ అన్నారు. ఆపదలో ఉన్న వారి ప్రాణాలను రక్షించడానికి ఈ శిబిరాల ద్వారా సేకరించిన రక్తం ఉపయోగపడుతుందని తెలియజేసారు. ఆరోగ్యంగా ఉండే ప్రతి మనిషి ప్రతీ 5 నెలలకొకసారి రక్తదానం చేయడం ద్వారా శరీరం మరింత ఉత్సాహవంతంగా మారుతుందని అన్నారురక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరిని ఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రక్తదానం చేసిన రక్త దాతలకు ఎస్పీ ప్రశంసా పత్రం, పండ్లు పంపిణీ చేశారు. ఈ రక్తదాన శిబిరం ద్వారా 123 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని, సేకరించి రక్తాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకుకు అందజేయడం జరిగింది. రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన అధికారులకు,సిబ్బందికి, యువకులకు, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులకు, విద్యార్థినీ విద్యార్థులకు, ప్రజా సంఘాల నాయకులకు వనపర్తి జిల్లా,పరిసర ప్రాంతాల ప్రజలకు ఎస్పీ గారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి అదనపు ఎస్పీ,రాందాస్ తేజవత్, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, వనపర్తి సీఐ, ఎం,క్రిష్ణ , ఆత్మకూరు సిఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్ ,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, వనపర్తి జిల్లా రెడ్ క్రాస్ ప్రధాన కార్యదర్శి, కృష్ణ సాగర్, వైస్ చైర్మన్, సయ్యద్ కలాం పాషా, రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు,గోనూరు యాదగిరి, అహ్మద్,శ్యామ్, ప్రభుత్వ ఆసుపత్రి టెక్నికల్ సిబ్బంది,లక్ష్మీపతి,రమేష్, మహమూద్,సంతోష్,లక్ష్మి,రెడ్ క్రాస్ సిబ్బంది,మరియు విద్యార్థులు,మహిళలు,వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు,పత్రికా మీడియా మిత్రులుజిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు,

## ఆకస్మిక స్థానికలు నిర్వహించిన ఎంపీడీవో కుసుమ మాధురి



-కల్వకుర్తి అమనగల్ ప్రతినిధి సిద్ధిక్ అక్టోబర్ 23 ( నిజం చెపుతాం ):: పరిశుభ్రమైన త్రాగునీటి ని అందించాలి:ఎంపీడీఓ కుసుమ. మాధురి.- ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ పైకెక్కి పరిశీలించిన ఎంపీడీఓ. త్రాగునీరు కలుషితం కాకుండా పరిశుభ్రమైన సుద్దనీటి ని ప్రజలకు అందించాలని అమనగల్ ఎంపీడీఓ కుసుమ మాధురి గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. బుధవారం ఆమనగల్ మండలం పరిధిలోని మేడిగడ్డ తాండ గ్రామ పంచాయతీ లో మీషన్ భగీరథ ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంక్ పైకెక్కి త్రాగునీటి ని పరిశీలించారు వారానికి 3 సార్లు ట్యాంక్ లను శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్ వేయించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య ను సూచించారు. ఇంటి ముందు ఉన్న నల్లా లు ట్యాంకుల ముందు అపరిశుభ్రంగా ఉండకుండా చూసుకోవాలని కోరారు. మురికి నీరు నిల్వవుండటం వల్ల త్రాగునీరు కలుషితమైన ప్రజలు రోగాలబారిన పడతారని వాటి వద్ద పరిశుభ్రంగా వుండే విదంగా చూసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల అనుశారం ప్రతి గ్రామ పంచాయతీ కార్యదర్శి, జీపీ ప్రత్యేక అధికారులు. తమకు కేటాయించిన గ్రామాలను సందర్శించలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట మిషన్ భగీరథ ఏ. ఈ వాగ్దేవి. కార్యదర్శి వెంకటయ్య. గ్రామస్తులు విజయ్ రాథోడ్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి:ఎంపీడీఓ కుసుమ. మాధురి

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఎంపీడీఓ కుసుమ. మాధురి కోరారు. బుధవారం మేడిగడ్డ తండా గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రాథమిక పాఠశాలను స్థానిక ఏం. ఈ. ఓ పాండు తో కలిసి ఎంపీడీఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో రికార్డులు,మధ్యాహ్న భోజనం, విద్యార్థులకు అందుతున్న బోధన సౌకర్యాలను ఎంపీడిఓ పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించేలా వారిని పాఠ్యాంశాల్లోని ప్రశ్న లను అడిగారు. ప్రభుత్వం సమకూర్చిన దుస్తులు, పాఠ్యపుస్తకాలు వివరాలను హెచ్ఎం స్వప్న ని అడిగి తెలుసుకొన్నారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతు విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేసి ఉత్తమ ఫలితాలను సాధించాలని కోరారు. హరితహారంలో మొక్కలు నాటడం,నీటి ఆవశ్యకత,పరిసరాల పరి శుభ్రత తదితర విషయాలను విద్యార్థులకు అవగాహన కల్పించి,చైతన్యం నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సంతోషి, కార్యదర్శి వెంకటయ్య, విజయ్ రాథోడ్,తదితరులు పాల్గొన్నారు.

### నర్సరీ ప్లాంట్ ను పరిశీలించిన ఎంపీడీఓ కుసుమ. మాధురి



ఆమనగల్ మండలం పరిధిలోని మేడిగడ్డ తాండ గ్రామ పంచాయతీలో గల నర్సరీ ప్లాంట్ ను బుధవారం ఎంపీడీఓ కుసుమ. మాధురి సందర్శించి పరిశీలించారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హరితహారం మొక్కలు హరితహారం లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు ఉండాలని పంచాయతీ కార్యదర్శి కి సూచించారు. నర్సరీలో మొక్కల సంరక్షణ సక్రమంగా నిర్వహించాలని,నర్సరీలో పెరుగుతున్న పిచ్చి మొక్కలన్నిటిని తొలగించి మొక్కల పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. మొక్కలను సంరక్షించితే అవి మనల్ని రక్షిస్తాయని తెలిపారు. మొక్కలను పెంచడం వలన అవి చెడువాయువును ఆకర్షించి స్వచ్ఛమైన ఆక్సిజన్ విడుదల చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏ. ఈ వాగ్దేవి పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య ఫీల్డ్ అసిస్టెంట్ రవీందర్,విజయ్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి అపూర్వ స్పందన

### - వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 23 (నిజం చెపుతాం)వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలో రాజేష్ శెట్టి అధ్యక్షతన ఎస్ వి ఎస్ వెంకటేష్ బిజెపి మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో బిజెపి ఇంటింటి సభ్యత్వం చేయిస్తున్న రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వనపర్తి మండలంలో బిజెపికి ప్రజాదారణ చాలా ఉందని అదేవిధంగా యువకులు మైనార్టీలు మహిళలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున సభ్యత్వం చేస్తున్నారని పెద్దగూడెం గ్రామంలో మంచి స్పందన ఉందని అదేవిధంగా,నరేంద్ర మోడీ ఐదు ఎకరాల లోపున రైతులకి కిసాన్ ఆశీర్వాద్ పథకం ద్వారా ప్రతి ఎకరానికి 5 వేల రూపాయల చొప్పున నూతనంగా ఇవ్వనున్నారు గతంలో ఇచ్చే కిసాన్ సమ్మన్ యోజన ద్వారా 6000 రూపాయలు కాకుండా ఈ కిసాన్ ఆశీర్వాద్ పథకం ద్వారా పేదల ప్రజల కోసం ఇవ్వనున్నారు బిజెపికి మద్దతు తెలియజేయాలని ఆశిస్తున్నాం రైతులకు ఇంత పెద్ద ఎత్తున పెట్టుబడి సాయం ఇస్తున్న నరేంద్ర మోడీ గారికి కృతజ్ఞతలు అయి ఉండాలని సూచించారు గ్రామాల అభివృద్ధి దేశ అభివృద్ధి వ్యక్తిగత అభివృద్ధి కేవలం బిజెపి ద్వారానే సాధ్యమని అన్ని ప్రభుత్వాలను చూశారు కానీ బిజెపి ప్రభుత్వం మాత్రం నీతివంతమైన పరిపాలన కొనసాగుతుందని కేంద్రంలో తెలియజేస్తున్నారు ప్రజలు కాబట్టి రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపికి పెద్ద ఎత్తున పట్టం కడతారని తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి అధికారం కచ్చితంగా వస్తుందని తెలియజేశారు ఈ రాష్ట్రంలో టిఆర్ఎస్ అవినీతి పాలన చూశారు మరియు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేక అయోమయంలో పడ్డది కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు 2500 అదేవిధంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఇంతవరకు కానే లేదు రైతు భరోసా పూర్తిగా కాబట్టి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండేది బిజెపిని అని ఇవాళ ముఖ్యంగా ఆయుష్మాన్ భారత్ పథకం 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అదేవిధంగా పోస్ట్ ఆఫీస్ లో 340 చెల్లిస్తే 10 లక్షల ఉచిత బీమా సౌకర్యం కల్పిస్తుంది ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన రెండు లక్షల బీమా అటల్ పెన్షన్ గ్రామాలలో ఎల్ఈడీ లైట్లు కాలువలు డ్రైన్లు రైతు వేదిక నిర్మాణం అన్నీ కూడా



నరేంద్ర మోడీ గారి నిధులు ఇవ్వడం వల్ల అభివృద్ధి జరిగిందని తెలియజేశారు ఈ సభ్యత్వ కార్యక్రమంలో రసూల్ ఆంజనేయులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## బకాయిలు చెల్లించక పేద విద్యార్థులు చదువులకు దూరం

### - ఏఐఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జి రమేష్

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 23 (నిజం చెపుతాం)ప్రభుత్వం కళాశాలల విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్,ఉపకార వేతనాల బకాయిలు చెల్లించకపోవడంతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద వర్గాల విద్యార్థులు కళాశాల చదువులకు దూరం అవుతున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ రమేష్,జిల్లా అధ్యక్షుడు నరేష్ విమర్శించారు. బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కలెక్టర్ కార్యాలయం వద్ద కళాశాల విద్యార్థులతో పెద్ద ఎత్తున ధర్నా చేశారు. ముందుగా వనపర్తి కొత్త బస్టాండ్ నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫీజు రియంబర్స్మెంట్, ఉపకార వేతనాల బకాయిలు రూ. 7600 కోట్లు వెంటనే చెల్లించాలని నినాదాలు చేశారు. కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగిన ధర్నా సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ రమేష్, జిల్లా అధ్యక్షుడు నరేష్, ఏఐటీయూసీ నేతలు శ్రీరామ్, గోపాలకృష్ణ మాట్లాడారు. పేద మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత చదువులకు ఫీజు రియంబర్స్మెంట్, ఉపకార వేతనాల పైన ఆధారపడుతున్నారన్నారు. గత ఐదేళ్లుగా బకాయిలు విడుదల చేయక పోవడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ఫీజుల కోసం విద్యార్థులను వేధిస్తున్నాయన్నారు. పాసైన విద్యార్థులు పై చదువులకు వెళ్లేందుకు సర్టిఫికెట్లు కూడా ఇవ్వటం లేదన్నారు. ఇటీవల 1560 కోట్లు విడుదల చేస్తామని ప్రభుత్వం చెప్పిన ఇంతవరకు పైసా ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వ పద్ధతినే ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తుందని ఇది సరికాదన్నారు. వెంటనే బకాయిలు చెల్లించకుంటే విద్యార్థులకు సమీకరించి ఆందోళన ఉధృతం చేస్తామని




హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ ఆఫీసులో ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించారు. విద్యార్థి నాయకులు అరవింద్,భాను ప్రకాష్,చరణ్, గణేష్,జస్వంత్,బన్నీ,శివ యాదవ్, శివ,భాను తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా రవాణా చేస్తున్న దేశదారు బాటిల్స్ పట్టుకున్న టాస్కర్స్ పోలీసుల



రామగుండం అక్టోబర్ 23,(నిజం చెపుతా%శీ%) రామగుండం పోలీస్ స్టేషన్ పరిధిలోని,రామగుండం రైల్వే స్టేషన్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని, టాస్క్ ఫోర్స్ ఎస్సై, సిబ్బంది కలిసి పట్టుకొని,అతని వద్దనున్న బ్యాగ్ ను తనిఖీ చేయగా..200 దేశ దార్ బాటిల్స్ ని గుర్తించడం జరిగింది.వెంటనే అతని అదుపులోకి తీసుకొని విచారించగా అతని పేరు ఎర్కిచేతల రాజమల్లు పోచం,మహారాష్ట్ర అని మహారాష్ట్ర నుంచి రైలు మార్గం ద్వారా..తీసుకోని వచ్చి, రామగుండం చుట్టుపక్కల ప్రాంతాల్లో అమ్మడం కోసం తీసుకువచ్చానని తెలుపడం జరిగింది. నిందితున్ని మరియు అతని వద్ద స్వాధీనం చేసుకున్న దేశదార్ బాటిల్స్ ని తదుపరి విచారణ నిమిత్తం,రామగుండం పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది.నిందితుని వివరాలు ఎర్కిచేతల రాజమల్లు పోచం, సన్నాఫ్.పోచం,33 సంవత్సరాలు,బెస్త, ఆర్/ఓ.వడ్డం గ్రామం,సిరోంచ మండలం, గఢ్చిరోలి,మహారాష్ట్ర.

# ప్రజావాణి పిటిషన్ పట్టించుకోని పోలీసు అధికారులు..

**- 20 నెలలుగా పలు పోలీసు స్టేషన్ ల చుట్టూ బాధితుడి ప్రదక్షిణలు..**

**- ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరుతున్న బాధితుడు బర్ల పూర్ణచందర్.**

చెన్నారావు పేట్ రిపోర్టర్ అక్టోబర్ 23(నిజం చెపుతాము )కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ప్రజా ప్రభుత్వం ప్రజల యొక్క బాధలు తెల్సుకుని సత్వరం న్యాయం చేయడానికి వీలు కల్పించే ఉద్దేశంతో సిఎం రేవంత్ రెడ్డి అధికారం లోకి రాగానే ప్రజావాణి అనే బృహత్తర కార్యక్రమం మొదలు పెట్టారు. కానీ కొందరు అధికారుల ఉదాసీన వైఖరి వల్ల ఈ కార్యక్రమం నీరు కారిపోతుంది. వివరాలలోకి వెళ్తే చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన బర్ల పూర్ణచందర్ వ్యక్తి 2022 లో సాయి గీతం చిట్ ఫండ్స్ కంపెనీ నర్సంపేట బ్రాంచ్ నందు పది లక్షల రూపాయలు చిట్టి వేసినాడు.. ఆ చిట్టి లో దాదాపు లక్ష యాభై వెయిల రూపాయలు కట్టినాక ఆ సంస్థ ఆ గ్రూప్ లో సభ్యులు లేరని గ్రూప్ తొలగించడం జరిగింది. సదరు సంస్థ డైరెక్టర్ గజ్జి జితేందర్ అట్టి డబ్బులను వెనక్కి తిరిగి ఇస్తాము అని తెలిపి పలుమార్లు వారి ఆఫీసు చుట్టూ తిప్పుచూ ఇబ్బంది పెట్టడంతో తేది 28/01/2023 రోజున పిటిషన్ నం 123/2023 తో నర్సంపేట టౌన్ పోలీసు స్టేషన్ కి ఆన్లైన్ ద్వారా పిటిషన్ ఇవ్వడం జరిగింది. అప్పటి సి ఐ పులి రమేష్ సరిగ్గా విచారణ జరిపించకపోవడం తో ప్రజావాణి ఆన్లైన్ పోర్టల్ ద్వారా బాధితుడు 12/02/2023 రోజు పిటిషన్ నం %ఔ+=జూ/జు/2023/00002 %ద్వారా ఇవ్వడం జరిగింది. మరియు నేరుగా కూడా అప్పటి కమిషనర్ రంగనాథ్ గారిని మరియు ప్రస్తుత కమిషనర్ అంబర్ కిషోర్ ఝ గారికి కూడా నేరుగా పలుమార్లు పిటిషన్ ఇవ్వడం వారు విచారణ నిమిత్తం వివిధ పోలీసు స్టేషన్ లకు వెళ్లి కలవమని చెప్పడం జరిగింది కానీ ఏ అధికారి కూడా సదరు చిట్ ఫండ్ నిర్వహకుల మీద ఎలాంటి కేసు నమోదు చేయలేదు. కొత్త ప్రభుత్వం వచ్చాక ప్రజావాణి ద్వారా మళ్ళీ వరంగల్ సీపీ గారికి నేరుగా కలిసి పిటిషన్ నం %ఔ=ూఖ/ూబిఔ+ూఖ%/191223/01194 ద్వారా మళ్ళీ పిటిషన్ ఇవ్వడం ఎలక్షన్ ల వల్ల పట్టించుకోకపోవడం జరిగింది. ఇటీవల పెండింగ్ లో ఉన్న గ్రీవెన్స్ పిటిషన్ విచారణ లో భాగంగా నర్సంపేట ఏ సి పి. కిరణ్ కుమార్ గారు నేరుగా విచారించి నర్సంపేట టౌన్ సి ఐ రమణమూర్తి గారికి



సదరు చిట్ ఫండ్ కంపెనీ నిర్వాహకుల మీద కేసు నమోదు చేయమని అదేశించినప్పటికి నేటికీ సదరు నిర్వాహకుల మీద కేసు నమోదు చేయక పోవడం చిట్ ఫండ్ కంపెనీ మరియు పోలీసు అధికారుల మధ్య అనుబంధానికి తార్కాణం గా కనిపిస్తుంది. చిట్ ఫండ్ కంపెనీ మీద చీటింగ్ మరియు చిట్ ఫండ్ నియమాల ఉల్లంఘన క్రింద పలు సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసే అవకాశం ఉన్నప్పటికీ పోలీసుల ఉదాసీన వైఖరి వల్ల బాధితులు నష్టపోతున్నారు. ఇలా పోలీసుల వ్యవహార శైలిని ఆసరా చేసుకొని సదరు చిట్ ఫండ్ నిర్వాహకులు కూడా విచ్చల విడి గా వ్యవహరిస్తున్నారు. అందుకే వేయిలల్లో చిట్ ఫండ్ కంపెనీల బాధితులు ఉన్నప్పటికీ ఒక్క కేసు కూడా నమోదు కాకపోవడం పోలీసుల నిర్లక్ష్య వైఖరి కి అద్దం పడుతుంది. అధికారులు ప్రజల పిటిషన్ లు పట్టించుకోకపోవడం వల్ల ప్రజలు ఆత్మహత్యలను మార్గం గా ఎంచుకుంటున్నారు కావున ఉన్నతాధికారులు దృష్టిసారించి తనకు న్యాయం చేయవలసిందిగా బాధితుడు వేడుకుంటున్నాడు.

## రామగుండం నగర పాలక సంస్థ సిబ్బంది నగరంలో వివిధ ప్రాంతాలలో... తనిఖీలు



రామగుండం అక్టోబర్ 23, ( నిజం చెపుతాం) జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమీషనర్,(ఎఫ్ ఎ సి) ఆదేశాల మేరకు రామగుండం నగర పాలక సంస్థ సిబ్బంది, మంగళవారం నగరంలోని వివిధ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి,నిషేధిత ప్లాస్టిక్ నిల్వలను స్వాధీనం చేసుకొని దుకాణ నిర్వాహకులకు జరిమానా విధించారు. అడ్డగుంటపల్లి లోని లక్ష్మీ కిరాణా దుకాణం నిర్వాహకులకు రూ 20,000 జరిమానా విధించారు.అలాగే ప్లాస్టిక్ ఉపయోగిస్తుండడంతో పాటు పళ్ళ వ్యర్థాలు ప్లాస్టిక్ వ్యర్థాలను దహనం చేస్తున్న పళ్ళ వ్యాపారి ఒకరికి రూ. 15,000 మరొకరికి రూ 5,000 జరిమానా విధించారు.నగర పాలక సంస్థ సెక్రెటరీ రాజు ఆధ్వర్యంలో... హెల్త్ అసిస్టెంట్ కిరణ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్ తదితరులు ఈ తనిఖీలు నిర్వహించారు.

# కుటుంబ సమేతంగా వీరభద్ర స్వామిని దర్శించుకున్న కిసాన్ పరివార్ సీఈవో

**- కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్ ను సన్మానించిన కురవి మండల జర్నలిస్టులు.**

**- ప్రజలందరికీ ముందస్తు దీపావళి శుభాకాంక్షలు.**

కురవి,నిజంచెపుతాం, అక్టోబర్, 23:కుటుంబ సమేతంగా కురవి శ్రీ వీరభద్ర స్వామి వారిని దర్శించుకున్న కిసాన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేక్-పల్లవి దంపతులు ప్రత్యేక మొక్కులు చెల్లించుకొని, తెలంగాణ,మహబూబాబాద్ జిల్లా, ప్రజలందరికీ ముందస్తు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.సమస్త ప్రజలందరు ఎల్లప్పుడు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుడిని డాక్టర్ వివేక్ ప్రార్థించారు.కురవి వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధికి కావాల్సిన సహకారం ఈ.ఓ తో మాట్లాడి చేస్తానని హామీ ఇచ్చారు.ఇటీవల డోర్నకల్ మండలంలో గాయపడిన జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థికసహాయం చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ..,కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్ ను కురవి మండలజర్నలిస్టులు సన్మానించిన్నారు.,జర్నలిస్ట్ లు కుటుంబాలను తమ కుటుంబాలుగా బావిస్తామని,అవసరం,ఆపద వచ్చిన ప్రతి సందర్భంలోనూ అండగా నిలుస్తామని మాట ఇచ్చిన కిసాన్ పరివార్



సిఈఓ డాక్టర్ వివేక్.ఈ కార్యక్రమంలో కిసాన్ పరివార్ కురవి



మండల కో-ఆర్డినేటర్ గుగులోతు శివ వర్మ నాయక్,ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్,సిరోల్ మండల కోఆర్డినేటర్ విష్ణు నాయక్,మరిపెడ కో-ఆర్డినేటర్ మండల ఏడేళ్ళి వెంకన్న,వెంకటేశ్వర్లు,డోర్నకల్ మండల కోఆర్డినేటర్,రామ్మూర్తి,గౌడుగు శ్రీనివాస్,రంగన్న గౌడ్ తదితరులు ఉన్నారు.

## వరి ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలు జరగకుండా చూడాలి



జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) అక్టోబర్ 23: భూపాలపల్లి జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, వివోలు, టీఎస్ సీఎస్ ఛైర్మన్లు, సీఈఓలు, రైస్ మిల్లర్స్, వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. రవాణా విషయంలో అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. తూకంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పారదర్శకత పాటించాలని పేర్కొన్నారు.

## కమిషనరేట్ లో ఘనంగా గ్యార్మీ (జెండా) పండుగ

**- పిల్లలకు స్వయంగా భోజనం వడ్డించిన రామగుండం సిపి**

రామగుండం అక్టోబర్ 23, (నిజం చెపుతాం)ఐకమత్యానికి నిదర్శనం గ్యార్మీ పండగ: పోలీస్ కమీషనర్ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో గ్యార్మీ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ సిఎం శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.హెడ్ క్వార్టర్స్ లో గ్యార్మీ పండుగ వేడుకలు కోలాహలంగా జరిగాయి.గ్యార్మీ పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులతో కలిసి పోలీస్ కమీషనర్,పోలీస్ అధికారులు,ప్రత్యేక ప్రార్థనలు (దువా) నిర్వహించారు.ప్రతి ఏటా గ్యార్మీ పండుగను ముస్లిం సోదరులు ఎంతో సంతోషంగా,భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని అన్నారు.ప్రతి ఒక్కరూ మహమ్మద్ ప్రవక్త సూచించిన మార్గంలో నడుచుకోవాలని,ఇతరుల పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండాలన్నారు. గోదావరిఖని 5 ఇంక్లైన్ లోని మదర్స లో ఉండే పిల్లలకు సిపి,బట్టలను అందచేసారు. కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ



రాఘవేంద్ర రావు, రామగుండం ట్రాఫిక్ ఏసిపి నరసింహులు,ఏసీపీ ఏఆర్ సుందర్ రావు,ఆర్ ఐ లు దామోదర్,మల్లేశం,శ్రీనివాస్,సంపత్,సిఐ లు,ఇన్స్పెక్టర్స్,వివిధ వింగ్స్ లోని ఎస్ఐ లు సిబ్బంది,ఎఆర్ సిబ్బంది,స్పెసిఅపాల్ పార్టీ ,హెూం గార్డ్స్,ముస్లిం మతపెద్దలు, సోదరులు పాల్గొనారు.

## నేడు కురవిలో ఉచిత మెగావైద్యశిబిరం

**- గ్రామాల ప్రజలంతా ఈ..అవకాశాన్ని వినియోగించుకోవాలి.**

**- యాళ్ళ మురళీధర్ రెడ్డి.**

మహబూబాబాద్ జిల్లా కురవి మండలకేంద్రంలో రేపు(24-10-2024) గురువారం రోజున ఉదయం 8గంటలకు కురవి గ్రామ పంచాయతీ - బొడ్రాయి దగ్గర ధరణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మహబూబాబాద్,లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ వారు సంయుక్తంగా ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు.ఈ.. వైద్యశిబిరంలో ప్రముఖ గుండెవైద్యనిపుణులు డాక్టర్ బి.అశోక్ కుమార్,జనరల్ ఫిజీషియన్ డాక్టర్ జి.దీప్తి వైద్యులు,వైద్యసిబ్బంది పాల్గొంటారు.శిబిరం లో ఉచితంగా బీపి,షుగర్,ఈసీజీ పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వబడుతాయని మహబూబాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు యాళ్ళ మురళీధర్ రెడ్డి తెలిపారు.కురవి గ్రామ,పరిసర గ్రామాల ప్రజలంతా ఈ..అవకాశాన్ని వినియోగించుకోవాలని అందరూ ఈ అవకాశాన్ని యాళ్ళ మురళీధర్ రెడ్డి కోరారు.

## పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్బంగా ఓపెన్ హౌస్ ప్రదర్శన




బయ్యారం:అక్టోబర్. 23. (నిజం చెపుతాం )మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకెన్ ఆదేశానుసారం పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా బుధవారం బయ్యారం పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు.ఇందులో బయ్యారం జూనియర్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు. వారికి పోలీస్ స్టేషన్ లో నిర్వహించే విధులు గురించి సీఐ రవి కుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.చట్టాలు, ఆయుధాల మీద అవగాహన కోసం బయ్యారం పోలీసుల వినూత్న ప్రయోగం చేశారు. ఓపెన్ హౌస్ ప్రదర్శన ఏర్పాటు చేసి.. విద్యార్థులకు చక్కటి అవకాశాన్ని కల్పించారు.వాస్తవానికి శాంతిభద్రతలు కాపాడటం కోసం పోలీస్ డిపార్ట్మెంట్ ఎంతో కష్టపడుతుంది. వాళ్లు వేసుకున్న యూనిఫామ్ వాళ్లకు గౌరవం అయితే.. చేతిలో పట్టుకునే ఆయుధమే వాళ్ల బలం. పోలీసులు వాడే ఆయుధాలతో పాటు అనేక పరికరాలు.. ఎలా ఉంటాయి. అవి ఎలా పనిచేస్తాయనేది తెలుసుకోవాలని చాలామందికి ఆసక్తి ఉంటుంది. బయ్యారంలోని పోలీస్ ఓపెన్ హౌస్ ప్రదర్శన ఏర్పాటు చేశారు. పోలీసులు వాడే ఆయుధాలు, కవచాలు, ఆధునిక సాంకేతిక పరికరాలను ప్రదర్శించారు. వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బయ్యారం ఎస్ఐ. తిరుపతి,గార్ల ఎస్ఐ. జినత్ కుమార్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 8వ ఇంక్లైన్ కాలనీలో స్పందన మోడల్ స్కూల్లో సీఐ ప్రసాద్ రావుతో ...ఓపెన్ హౌస్

రామగుండం అక్టోబర్ 23,(నిజం చెపుతాం) బుధవారం రోజున, 8 ఇంక్లైన్ కాలనీలో స్థానిక స్పందన మోడల్ స్కూల్లో గోదావరిఖని టూ టౌన్ సీఐ ప్రసాదరావు చే,ఓపెన్ హౌస్ కార్యక్రమం చేయడం జరిగింది.ఇందులో పోలీస్ స్టేషన్లో వినియోగించే ఆయుధాల గురించి వివరించడం జరిగింది. పోలీస్ స్టేషన్ కు సంబంధించి ఏ,ఏ రకాల డ్యూటీస్ ఉంటాయి,పోలీస్ విధుల గురించి తెలియజేయడం జరిగింది.ఇందులో స్టేషన్ హౌస్ ఆఫీసర్ వినియోగించే,9ఎమ్ ఎమ్ పిస్టల్ గురించి, విద్యార్థులకు వివరించడం జరిగింది. ఇదే కాకుండా.. సైబర్ నేరాల బారిన పడకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో, గోదావరిఖని టూ టౌన్ ఎస్సైలు,వెంకటకృష్ణ, సోనియా,హెడ్ కానిస్టేబుల్ కృష్ణారెడ్డి, కానిస్టేబుల్ భార్గవ్, కనకయ్య, రాజయ్యలు,పాఠశాల కరస్పాండెంట్ ఓదెలు, ప్రిన్సిపాల్




రవీందర్ రావు,ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గాంధీ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో ఓపెన్ హౌస్ సీఐ ఇంద్రసేనారెడ్డి



రామగుండం అక్టోబర్ 23 (నిజం చెపుతా%శీ%) గోదావరిఖని పట్టణంలో బుధవారం రోజున,పోలీసు సంస్మరణ వారోత్సవాల సందర్భంగా..కాకతీయ గాంధీ జూనియర్ కళాశాలల,కళాశాల విద్యార్థులతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించి, పోలీసు సిబ్బంది పనితీరు మరియు విధుల గురించి చాలా వివరంగా... వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు శ్రద్ధతో పోలీసులు చెప్పిన విషయాలను శ్రద్ధగా విన్నారు.ఈ కార్యక్రమంలో... గోదావరిఖని వన్ టౌన్ సిఐ.ఇంద్రసేనారెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అనాధ వృద్ధులు, వికలాంగులను ఆదరించాలి

**-బాలవికాస ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ**

తొర్రూరు అక్టోబర్ 23(నిజం న్యూస్)అనాధ వృద్ధులు,వికలాంగులను ప్రతి ఒక్కరు ఆదరించాలని బాలవికాస ప్రతినిధులు పి.సుజాత అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని బాల వికాస సేవా సంస్థ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ భవనంలోని అనాధ వృద్ధులు, వికలాంగులకు నిత్యవసర వస్తువులు, బట్టలు, బెడ్ సీట్లు, పిల్లలకు నోట్ పుస్తకాలు, స్టేషనరీ వస్తువులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బాల వికాస ప్రతినిధి సుజాత మాట్లాడుతూ ఎంతోమంది అనాథ వృద్ధులకు అండగా ఉంటూ వారికి కొడుకులు,బిడ్డలు లేకుండా ఇబ్బంది పడే వారికి బాలవికాస అండగా ఉందన్నారు.ఎంతోమందికి సొంత పిల్లలు ఉండి కూడా పట్టించుకోకుండా ఉన్నారని, అలాంటి వారికి లేని అదృష్టం మా అందరికీ వచ్చిందన్నారు.బాలక్క అందరి కోసం ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఎంతో మంచిదన్నారు.బాలక్క సహకారంతో ఎంతోమంది ధర్మదాతల సహాయంతో ఈ కార్యక్రమం నిర్వహించి 100



మంది అనాధ వృద్ధులు,వికలాంగులకు నిత్యవసర సరుకులు వస్తువులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.సహకరించిన దాతలకు బాలవికాస తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలవికాస ప్రతినిధులు వై.రమ,మెయిన్ కో-ఆర్డినేటర్ ఎం.రమ, జె. శైలజ, శోభారాణి,ఎం.సరిత,దాతలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, సొసైటీ డైరెక్టర్ జనార్ధన్ రాజు, కాంగ్రెస్ నాయకులు పెద్ది ప్రవీణ్, పద్మ కిరాణం నిర్వాహకులు దొడ్డ సునీత, ఆస్మా,రమేష్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి శ్రీరాం లైఫ్ భీమా చెక్కు అందజేత



మహాదేవపూర్(భూపాలపల్లి) అక్టోబరు 23(నిజం చెపుతాం) మహాదేవపూర్ మండలం రాపెల్లి కోట గ్రామానికి చెందిన కాట్రేవుల రాజక్క అనే మహిళ వ్యవసాయ పనులలో భాగంగా ఎద్దుల బండి పై వెళుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెందడం జరిగింది.రాజక్క శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలో 9,940 రూపాయలతో పాలసీ చేయడం జరిగింది. పాలసీలో చేరిన కేవలం 27 రోజులకే ప్రమాదంలో రాజక్క మృతి చెందడంతో ఆమెకు చెందాల్సిన ప్రమాద భీమా లక్ష యాభై నాలుగు వేల రూపాయలతో పాటు పెన్షన్ రూపంలో ఏడు వందల యాభై రూపాయల చొప్పున ప్రతి నెల పెన్షన్ పది సంవత్సరాల పాటు నామిని అయినటువంటి కాట్రేవుల లచ్చిమల్లుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సభ్యులు అందజేశారు.వారు మాట్లాడుతూ బీమా అనేది ప్రతి ఒక్కరికి అవసరమని, ప్రమాదం జరిగినప్పుడు ఇంటికి పెద్దదిక్కుల భీమా ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరూ భీమా పాలసీ చేయాలని, వారు అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామ్ ఫైనాన్స్ జోనల్ మేనేజర్ పిల్లమారి ప్రశాంత్, మంథని బ్రాంచ్ మేనేజర్ తడకల మురళి, కామారెడ్డి బ్రాంచ్ మేనేజర్ చాంద్ పాషా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుడాల శ్రీనివాస్, డాక్టర్ రాజు, సింగిరెడ్డి రమేష్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ సమ్మయ్య, ఏజెంట్ శ్రవణ్ లతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కలిగిస్తున్న వి.రజని కార్యదర్శి,జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ




ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 23 (నిజం చెపుతాం) 23వ తేది అక్టోబర్ 2024 నాడు మండల మహిళా సమాఖ్య నందు వనపర్తి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సధస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ వికలాంగులకు,మహిళలకు, వరద బాధితులకు మూడు లక్షల లోపు ఆదాయం ఉన్న వారందరికీ ఉచిత న్యాయ సహాయం అందుతుందని అదేవిధంగా త్వరితగతిన ఉచిత న్యాయ సహాయం పొందుటకు నల్స టోల్ ఫ్రీ నెంబర్. 15100 కాల్ చేసి పొందవచ్చు.ఆన్లైన్లో అప్లికేషన్ పెట్టి న్యాయ సహాయం పొందవచ్చు.మహిళా చట్టాలలో ముఖ్యమైనవి గృహహింస చట్టం మానసికంగా,శారీరకంగా,మరియు ఆర్థికంగా హింసించడం అవి శృతిమించినప్పుడు కోర్టును ఆశ్రయించవచ్చు,అక్కడ ఇరు కుటుంబీకులను పిలిపించి సమన్వయం చేసే అవకాశం ఉంటుంది. అలాగే అదనపు వరకట్నం నిషేధ చట్టం గురించి వివరించారు.ప్రతి గ్రామంలో ఆసక్తి గల అభ్యర్థుల నుంచి పారా లీగల్ వాలంటరీల ద్వారా దరఖాస్తు తీసుకోవడం జరిగినది. అదేవిధంగా అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం. శ్రీదేవి మాట్లాడుతూ వయోవృద్ధుల చట్టం గురించి వివరించారు.డి. కృష్ణయ్య వైస్ ప్రెసిడెంట్ మరియు సఖి కేంద్రం లీగల్ అడ్వైజర్ మాట్లాడుతూ మహిళలకు సఖి కేంద్రం సేవల గురించి వివరించారు.ఈ కార్యక్రమములో ఏ. పి.ఎం. వెంకన్న,చెన్నమ్మ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు,శారదమ్మ కార్యదర్శి,సువర్ణ కమ్యూనిటీ కోఆర్డినేటర్ మరియు లోక్ అదాలత్ సిబ్బంది,మహిళలు పాల్గొన్నారు.

# సామాజిక అంశాలపై కళాకారుల ఆటపాట

## - సాంస్కృతిక సారధి కళ బృందం




ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 23 (నిజం చెపుతాం)జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పి సీతారాం నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం మహిళా శిశు సంక్షేమ శాఖ నేత్రుత్వంలో జరుగుతున్న బాల్య వివాహాల రద్దు వారోత్సవాల్లో భాగంగా స్కాలర్స్ ఇంటర్మీడియట్ కళాశాలలో జరిగిన విద్యార్థుల అవగాహన సదస్సులో జిల్లా శిశు సంక్షేమ అధికారి శ్రీమతి లక్ష్మమ్మ చైల్డ్ ఆఫీసర్స్ వాణి షీ టీం ఎస్సై అంజద్ పట్టణ ఎస్సై వరప్రసాద్ కళాశాల యాజమాన్యం జగదీశ్వర్ వరప్రసాద్ రావు కళాశాల ప్రిన్సిపల్ శ్రీధర్ శెట్టి కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు కళాజాత బృందం టీం లీడర్ గుడిసె శివలింగం కళాకారులు ఎన్ సువర్ణ, ఏం రాధా,ఎస్ శ్రీనివాసులు, డప్పు నరసింహ, బోనాసిరాజు, పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు మహిళా సంరక్షణ బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు సెల్ఫోన్ ద్వారా ఆన్లైన్ మోసాలు సైబర్ క్రైమ్ లు వంటి వాటిపై తమ యొక్క కళా ప్రదర్శనల ద్వారా విద్యార్థులను ఆకట్టుకున్నారు

# బాలల హక్కుల పరిరక్షణ - మనందరి బాధ్యత




ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 23 (నిజం చెపుతాం) వనపర్తి మండలం కేంద్రంలోని సీవీ రామన్ జూనియర్ కళాశాలలో బాలల హక్కులపై అవగహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో లక్ష్మమ్మ డి సి పి యు సోషల్ వర్కర్ హాజరై మాట్లాడుతూ...బాల్య వివాహ చట్టం 2006 గురుంచి అవగాహన కల్పించడం జరిగింది. మరియు చేయడం వలన కలిగే అనర్తల గురుంచి వివరించడం జరిగింది. ఫోక్సో చట్టం ద్వార బాలికలపై లైంగికంగా వేధింపులకు గురిచేసే వారికి 7 నుండి 20 సంవత్సరాల వరకు గరిష్టంగా జైలు శిక్ష పడే అవకాశం ఉందని తెలుపుతూ అదే విధంగా జిల్లాలో బాలికల నిష్పత్తి ఘననీయంగా తగ్గుతుంది ఆడపిల్లలను కాపాడుకోవడంలో భాగంగా అత్యవసర సేవలు అందుబాటులో ఉన్నాయని గర్భస్థ శిశువు నుండి 18 సంవత్సరాలు నిండిన అమ్మాయిల కోసం నిరంతరాయంగా వారికి రక్షణగా చైల్డ్ హెల్ప్ లైన్ పనిచేస్తుందని తెలపారు బాల్య వివాహలను అరికట్టడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా బాలబాలికల హక్కుల కోసం అమలు చేస్తున్న పథకాలు పటిష్టమైన రక్షణ చట్టాలతో బాలల హక్కులను కాపాడుతూ వారి ఎదుగుదలకు ప్రోత్సాహం అందుతుందని అందుకు ప్రతి ఒక్కరు గర్వపడి మరింత ఉత్సాహంగా ఉన్నత లక్ష్యాలను ఛేదించే విధంగా ముందుకు సాగాలని అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిదంగా అమ్మాయిలకు మంచి స్పర్శ చెడు స్పర్శ పై పూర్తి అవగాహన కలిగి ఉండేలా అవగహన కల్పించి ఇతరులచే ఏదైనా ప్రమాదం అని గ్రహిస్తే వెంటనే 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి సమచారం ఇచ్చే విదంగా ప్రోత్సహించాలన్నారు, బాలల హక్కుల పరిర్షణకు మరియు బాల్యవివాహాల నియంత్రణ కొరకై కృషి చేయాలని హాజరైన వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ యొక్క కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్, జెండర్ స్పెసిలిస్ట్ వాణి, భరోసా కో ఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

# రజకులకు రక్షణ చట్టంఅవగాహన సదస్సు టి.ఆర్.వి.ఎస్ భద్రాద్రి జిల్లా కమిటీ

## - రజకులకు రక్షణ చట్టం చేసి రజకులకు, భద్రత కల్పించాలని



భద్రాచలం అక్టోబర్ 23 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బూర్గంపాడు మండలంలోని మొరంపల్లి బంజర్ లో,ఎన్.వెంకటేశ్వర్లు,నరేష్ అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం జరిగింది సమావేశంలో ముఖ్య అతిథులుగా భద్రాద్రిరజకవృత్తిదారుల సంఘం జిల్లాఅధ్యక్ష కార్యదర్శులు ముదిగొండరాంబాబు చిటికెన ముసలయ్యపాల్గొనిమాట్లాడుతూరాష్ట్రంలో ఏదో ఒక మూలన ప్రతిరోజు రజకులు అవమాన పడుతున్నారువెలివేతలకు గురి అవుతున్నారుశతాబ్దాల కాలాల నుండి రజకులను మర యంత్రంలాగ వాడుకుంటున్నారు.ప్రభుత్వాలు అన్ని చిన్న చూపు చూస్తున్నాయి రజకుడికి ఒక్క రాజకీయ పదవి ఇవ్వాలంటే చిన్న చూపుతో ఆలోచిస్తున్నారుకావున రజకులను దృష్టిలో పెట్టుకొని రజకులపై దాడులు దౌర్జన్యాలు అఘాయిత్యాలు అత్యాచారాలు జరగకుండా ఉండటం కోసం అసెంబ్లీలో అందరూ ఎమ్మెల్యేలను ఒప్పించి రజకులకు రక్షణ చట్టం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ని డిమాండ్ చేశారుకాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు రజకులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని,కామారెడ్డి బిసి డిక్లరేషన్ అమలు చేయాలి, ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇండ్లలో రజకులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలనిబి,సి రుణాలు వ్యక్తిగతంగా 10 లక్షలు,ఇవ్వాలని.సొసైటీకి 30 లక్షలు ఇవ్వాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి రజక వృత్తిదారులకు వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని,ప్రభుత్వ శాఖలలో దోబి పోస్టులను రజకులచే భర్తీ చేయాలనిరాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో భద్రాద్రి రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు తాటికొండ పోతురాజు,లక్ష్మణ్ రాజమండ్రి రాంబాబు మరియు గుంటూరు సీత,తాళ్లూరు జ్యోతి, కనకమహాలక్ష్మి, ఉప్పునూరి జయ, సంగం స్వాతి,నిమ్మల పద్మ, గ్రామ మహిళలు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# విలీన గ్రామపంచాయతీలను తెలంగాణలో కలపాలి

## - తెలంగాణ జన సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గోపగాని శంకరరావు.



భద్రాచలం అక్టోబర్ 23 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఆంధ్రాలో విలీనమైన ఐదు గ్రామపంచాయతీలనుభద్రాచలంలో కలిపితేనే భద్రాచలం అభివృద్ధి జరుగుతుందని తెలంగాణ జన సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గోపగాని శంకరరావు డిమాండ్ చేశారు.బుధవారం భద్రాచలంలోజరిగిన ఓ కార్యక్రమంలోఆయనమాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో టాయిలెట్లను,వాకింగ్ ట్రాక్ ,ఫ్లడ్ లైటింగ్, వాల్ హైట్ పెంచే విధంగా ఏర్పాటు చేయాలని, ప్రతినిత్యం కొన్ని వందలమంది ఉదయం, సాయంత్రం వాకింగ్ చేస్తుంటారని, వారికి కనీస ఏర్పాట్లు కూడా లేవన్నారు. ఈ క్రీడా మైదానంలో ఎన్నో గిరిజన క్రీడా పోటీలు నిర్వహిస్తుంటారని, క్రీడల్లో పాల్గొనే విద్యార్థినీలు టాయిలెట్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, అలాగే త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు.. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన రాముడు నడయాడిన ఈ ప్రాంతం టిఆర్ఎస్ హయాంలో వివక్షతకు గురైందని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో పయనించకుండా వెంటనే రూ. 150 కోట్లు కేటాయించి, పట్టణంలోని ప్రధాన రహదారిపై డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఏటా రెండు మూడు సార్లు వరద ముంపు కు గురై ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే పట్టణంలో కరకట్ట నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అన్నారు.నేడు జరిగే ఎమ్మెల్సీ కోదండరాం పర్యటనను విజయవంతం చేయండి.ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీ అయినతర్వాతమొట్టమొదటిసారిగా భద్రాచలం విచ్చేస్తున్నందున ఈ పర్యటన విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమంలో ప్రజలు ప్రజాస్వామ్యవాదులు, తెలంగాణ ఉద్యమకారులు, విద్యావంతులు, మేధావులు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. 24 సాయంత్రం భద్రాచలం విచ్చేస్తున్న ఆయనకు ఘన స్వాగతం పలకాలని కోరారు. 25 ఉదయం భద్రాచలం రామయ్యను దర్శించుకున్న అనంతరం ఆయన పాల్వంచలో జరిగే ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు.

# ఐఎన్టియుసి నాయకుల పోరాట ఫలితమే ఎల్ ఎస్ ఎన్,కార్మికుల సమస్యల పరిష్కారం



టేకులపల్లి . అక్టోబర్ 23 (నిజం చెపుతాం న్యూస్) కోయగూడెం ఓపెన్ కాస్ట్ ఎల్ ఎస్ ఎన్ క్యాంపు నందు కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐ ఎన్ టి యు సి ఇల్లందు సింగరేణి ఏరియా గౌరవ సలహాదారులు కోరం సురేందర్ ఎల్ ఎస్ ఎన్ యాజమాన్యంతో కార్మికుల 25 డిమాండ్లను చర్చించి పరిష్కరించడం జరిగింది. కార్మికులందరికీ జీతాలు పెంచడం, వాటర్ ట్యాంకర్ డ్రైవర్లకు వాల్వో డ్రైవర్లకు ఇచ్చే వేతనం ఇవ్వాలని, కంపెనీ బోనస్ వీలైనంత త్వరగా వేయాలని, ప్రతి కార్మికునికి పిఎఫ్ కట్ చేయాలని, పెండింగ్ పిఎఫ్ డబ్బులు కార్మికుని ఈపీఎఫ్ అకౌంట్లో జమ చేయాలని, దీపావళి పండుగకు ప్రతి కార్మికునికి 5000/- రూపాయలు అడ్వాన్స్ ఇవ్వాలని, ఇలా మొత్తం 25 సమస్యల పైన ఎల్ ఎస్ ఎన్ కంపెనీ జీఎం శివతో, ప్రాజెక్ట్ మేనేజర్ రాజమోహన్ రెడ్డి తో చర్చలు జరిపి పరిష్కారం చేయుటకు ఒప్పందం కుదిరిచ్చినారు. ఈ ఒప్పంధానికి యాజమాన్యం అంగీకారించింది. కార్మికులందరూ ఆనందోత్సాహంతో హర్షం వ్యక్తం చేశారు. ఎల్ ఎస్ ఎన్ కంపెనీ ఎండి నితిన్ జోసెఫ్, జిఎం శివ ,,పీఎం రాజమోహన్ రెడ్డి , ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చి నాయకత్వం వహించి సహకరించిన కోరం సురేందర్కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ ముచ్చ సుధాకర్, యూనియన్ సభ్యులు, చంద్రమౌళి, సైదులు, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, సతీష్, నాగేష్, సీతారాం పాల్గొన్నారు.

# మాదిగల సమ్మేళనాలకు భారీగా తరలి రండి

## - ఎస్సీ వర్గీకరణపై జిల్లాలను యూనిట్ గాతీసుకోవాలి
## - మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమల రావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 23 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మాదిగ జేఏసీ వ్యవస్థా పకులు, ఎస్సీ కార్పొ రేషన్ మాజీ ఛైర్మ న్ డాక్టర్ పిడమర్తి రవి నాయత్వంలో ఈ నెల 24 నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న మాదిగల సమ్మేళనాలకు మాదిగ జేఏసీ నాయకులు, కార్యర్తలు,అనుబంధ సంఘాలు, యువ జన సంఘాల బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మేళనాలకార్యక్రమాలను జయ ప్రదం చేయాలని మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమల రావు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేం ద్రంలో జరిగి న సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని, ఎస్సీ వర్గీకరణ పై జిల్లాలను యూనిట్ గా తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణలో అతి పెద్ద సామాజిక వర్గంగా ఉన్న మాదిగలు రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మాదిగలకు 12శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, 60 రోజులలో ఎస్సీ వర్గీకరణ అమలు కోసం, రాష్ట్ర ప్రభు త్వం ఏర్పాటు చేసిన ఏ క సభ్య కమిష న్ ను స్వాగతిస్తూ ముఖ్య మంత్రి రేవం త్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ డాక్టర్. పిడ మర్తి రవి నేతృత్వంలో ఈ మాదిగల సమ్మే ళనలు నిర్వహించ నున్నట్లు వెల్లడించారు.జాతి అస్తిత్వం కోసం జరిగే ఈ సమ్మేళన కార్యక్రమాలకు జాతి బిడ్డలు అందరు భా గస్వామ్యం కావాలని కోరారు .

# గుణాత్మక విద్యను పెంపొందించాలి

- మండల విద్యాశాఖ అధికారి,టి.రమ,

భద్రాచలం అక్టోబర్ 23 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం.మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల,జగదీష్ కాలనీ పాఠశాలను మండల విద్యాశాఖాధికారి రమ ఆకస్మికంగా సందర్శించినారు.పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్ ఏ-1పరీక్షల తీరునిగమనించారు. ఉపాధ్యాయులహాజరు. విద్యార్థుల హాజరు ను పరిశీలించారు.ఉపాధ్యాయులందరూప్రతిరోజు డైరీ రాయడాన్ని అభినందించారు. ఉపాధ్యాయులందరూ ప్రతిరోజు విద్యార్థుల ఆన్లైన్ అటెండెన్స్ నిర్వహణ బాగుందని మండలంలోనిఉపాధ్యాయులందరూ ఉదయం 10 గంటల లోపల ఏఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ ని నమోదు చేయాలని సూచించారు. మండలంలోని అన్ని పాఠశాలలు సమయపాలన పాటిస్తూ, విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడానికి కోసం అందరూ ఉపాధ్యాయులు అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. మధ్యాహ్న భోజన పథకాన్నిపరిశీలించడం జరిగింది.మధ్యాహ్నం భోజనం నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

# డ్వాక్రా మహిళల కే చీరలా..?

## - మిగిలిన మేమంతా మహిళలం కామా..?
## - చీరల పంపిణీలో.. అధికారులతో వాగ్వాదం..




చర్ల అక్టోబర్ 23 (నిజం న్యూస్ ) డ్వాక్రా మహిళలకే బతుకమ్మ చీరలా, మిగిలిన వారంతా ప్రభుత్వం దృష్టిలో మహిళలు కారా.. అంటూ బతకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో మండలంలో పలుచోట్ల గొడవలకు దారి తీసింది. ప్రభుత్వం చీరలను డ్వాక్రా మహిళల కే పంపిణీ చేస్తుండడంతో మిగిలినమేమంతా మహిళలం కామా అంటూ అభ్యంతరం వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం మిగిలిన మహిళలను చిన్నచూపు చూసిందని మండిపడ్డారు గత ప్రభుత్వం 18 ఏళ్లు పైబడిన వారందరికీ బతకమ్మ చీరలను దసరా కానుకగా పంపిణీ చేసింది అదే చీరలను ఈ ప్రభుత్వం స్టిక్కరింగ్ మార్చి దసరా ముగిసిన పది రోజులకు పంపిణీ చేయడమే కాకుండా డ్వాక్రా మహిళల పేరుతో మిగిలిన వారంతా మహిళలు కారనే దృష్టితో ప్రభుత్వం అధికారులు చూశారని డ్వాక్రా మహిళల ఓట్లతోనే కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో. రెవిన్యూ పంచాయితీ. వెలుగు.అధికారులు పాల్గొన్నారు. ఈ విషమై వెలుగు ఏపీఎం. దేవామణిని. (నిజం న్యూస్) ఫోన్ ద్వారా వివరణ కోరగా ప్రభుత్వం నుండి మాకు వచ్చిన లిస్టు ప్రకారమే పంపిణీ జరిగిందని తెలిపారు

# కరెంటు లైన్ మెన్ జగన్మోహన్ రెడ్డి సేవలు మరువలేనివి

## - మాజీ వార్డు సభ్యులు బండారు శరత్ బాబు
## - బదిలీ అయిన విద్యుత్ అధికారికి ఘన సన్మానం



భద్రాచలం అక్టోబర్ 23 నిజం చెబుతాం న్యూస్ ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలోని 4 వ,వార్డు పరిధిలో కరెంటు లైన్ మెన్ ఏ జగన్మోహన్ రెడ్డి సేవలు మరువలేనివని మాజీ నాల్గవ వార్డు మెంబర్ మెంబర్ బండారు శరత్ బాబు అన్నారు. వార్డు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బదిలీపై వెళుతున్న విద్యుత్ శాఖ లైన్ మెన్ జగన్మోహన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బండారు శరత్ బాబు మాట్లాడుతూ వార్డు పరిధి లోని విద్యుత్ సరఫరా లో ఏ సమస్య వచ్చినా సమాచారం ఇచ్చిన వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేశారని కొనియాడారు.నిజాయితీగా పనిచేసే అధికారులు బదిలీపై వెళ్లిన వారి సేవలు ప్రజలు ఎప్పుడు గుర్తుపెట్టుకుంటారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అర్ధరాత్రి అయిన అపరాత్రైన ఏ సమస్య వచ్చినా పరిష్కరించి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఇటువంటి అధికారి బదిలీ అవ్వటం బాధాకరమని శరత్ బాబు అన్నారు. అనంతరం వార్డు సభ్యులు జగన్మోహన్ రెడ్డిని శాలవార్త సత్కరించి పుష్పగుచ్చాలి ఇచ్చి మెమోటోనీ అందించారు ఈ సన్మాన కార్యక్రమంలోతుమ్మలపల్లి ధనేశ్వరరావు,ఇజ్జడా రాంప్రసాద్, కోటగిరి వెంకటేశ్వరరావు, పద్మనాభుని రవికుమార్, పసుపులేటి వెంకటేష్, పసుపులేటి సత్యనారాయణ,అనుముల గంగాధర్ రావు, బోళ్ళ వెంకట్రావు, కాసా మల్లేశ్వరరావు, ఎస్ శేషగిరిరావు,శేషం వెంకట్, బోడాల సంపత్, పి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ధర్మం రీత్యా పని చేశానని,సహకరించిన వార్డు ప్రజలకుతనకు సన్మాన కార్యక్రమం నిర్వహించిన కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆయుష్మాన్ పల్లె దవాఖానలో చట్టాలపై అవగాహన కేజీ సిరిపురం




తల్లాడ అక్టోబర్ 23 (నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా వైరా మండలం కేజీ సిరిపురం గ్రామంలో ఆయుష్మణ పల్లె దవాఖాలను పరిశీలన చేసిన టువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఇంచార్జ్ తెల్లూరి చిన్న ఏసు అదే విధంగా అక్కడ పని చేస్తున్నటువంటి డాక్టర్స్ ని నర్సింగ్స్ ఆశ వర్కర్ ని 10 నిమిషాల పాటు మాట్లాడటం జరిగింది రోగులు పట్ల ఎలా ప్రవర్తిస్తున్నారు రోగులు ఎలా ప్రవర్తిస్తున్నారు అదేవిధంగా శీతాకాలం వచ్చినది కాబట్టి పిల్లల పట్ల వృద్ధులు పట్ల చాలా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్స్ తో చెప్పడం జరిగింది. అదేవిధంగా మీ వంతు మీరుగా సమాజ సేవకై కృషి చేయాలని మీరు వీరి వీధులు తిరుగుతూ ప్రతి ఇంటికి వెళతారు కాబట్టి అక్కడ పరిశుభ్రత గురించి చెప్పాలని మరియు 2013 సుప్రీంకోర్టు ఆదేశాల పని ప్రదేశాలలో ఇంటర్నల్ కమిటీ ఏర్పాటు చేసి సోషల్ గా వర్క్ చేసే వారిని గుర్తించి ఆ కమిటీలో మెంబర్గా తీసుకోవాలని తెలియజేయడం జరిగింది ది అదేవిధంగా చిన్న పిల్లల పట్ల ఆశా వర్కర్లు డాక్టర్లు సిస్టర్స్ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ఇంచార్జ్

# మానవత్వం చాటుకున్నా ఐటిసి పి.ఎస్.పి.డి కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్, లక్ష్మి దంపతుల

## - క్రీడాకారిణికి ఆర్థిక సహకారం

భద్రాచలం అక్టోబర్ 23 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం:తెలంగాణ అతెంటిక్స్అసోసియేషన్ హైదరాబాదులో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో అండర్ -16 విభాగంలో భద్రాచలానికి చెందిన ఎస్.కె అమ్రీన్ జావిలిన్ త్రో ప్రథమ స్థానంలో నిలిచింది. త్వరలో ఒరిస్సా భువనేశ్వర్ లో జాతీయ స్థాయిలో పాల్గొనే అవకాశం దక్కింది. అయితే ఈ బాలిక తల్లిదండ్రులు బాలిక తండ్రి నిరుపేద ఆటో డ్రైవర్ మస్తాన్ వలి ఈ పాపను భువనేశ్వర్ పంపించలేని ఆర్థిక దుస్థితిలో ఉండటంతో. విషయం తెలిసిన భద్రాచలం రోటరీ క్లబ్ ఉపాధ్యక్షులు ఎస్.కె అజీమ్ ప్రముఖ ఐటిసి పి.ఎస్.పి.డి కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్, లక్ష్మి దంపతుల దృష్టికి తీసుకువెళ్లడంతో దారి ఖర్చుల నిమిత్తం రూ.5000 ఆర్థిక సహాయాన్ని బాలికకు అందజేశారు. అంతేకాకుండా ఆ బాలికను ఘనంగా సత్కరించారు. బాలిక తల్లిదండ్రులు వీరికి కృతజ్ఞతలు తెలిపారు. అమ్రిన్ జాతీయ స్థాయిలో కూడా రాణించి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారునిగా వెలుగొందాలని దాతలు ఆకాంక్షించారు.

## వీధి కుక్కల స్వైర విహారం

### - పట్టించుకోని మున్సిపల్ అధికారులు



షాద్ నగర్ నిజం చెపుతాం అక్టోబర్ 23 షాద్ నగర్ లోని 6వార్డు దీపిక స్కూల్ గల్లి విజయనగర్ కాలనీలోని కుక్కల భయానికి పిల్లల తల్లితండ్రులు భయాందోళనలో బిక్కు బిక్కుమంటూ భయపడుతూ రోజురోజుకు పెరుగుతున్న కుక్కల బెదర భయంతో విజయనగర్ కాలనీ పెద్దలు మరియు గల్లీలో ఆడుకునే పిల్లలు భయాందోళనలో చింతిస్తున్నారు ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు దీనిపైన చర్య తీసుకోవాలని కాలనీవాసులు వా పోతున్నారు

## బస్సుల కోసం రోడ్డెక్కిన విద్యార్థులు

### - అదనపు బస్సులు నడపాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన



చేవెళ్ల, అక్టోబర్ 23 (నిజం చెపుతాం న్యూస్) :సమయానికి బస్సులు రాకపోవడంతో స్కూలకు, కాలేజీలకు లేటుగా వెళ్లాల్సి వస్తుందని వందలాది మంది స్టూడెంట్లు బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలో రోడ్డెక్కారు. బస్టాండ్ ఎదురుగా జాతీయ రహదారిపై బైఠాయించి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. దీంతో అరగంట సేపు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. చేవెళ్ల మండల కేంద్రానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి విద్యార్థులు పలు స్కూలకు, కాలేజీలకు వస్తుంటారని, పలు గ్రామాల్లో విద్యార్థులకు బస్సులు సరిపోక స్కూలకు, కాలేజీలకు సరైన సమయానికి చేరుకోలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని పలుమార్లు డిపో అధికారుల దృష్టికి తీసుకెళ్లిన కూడా వారు పట్టించుకోకపోవడంతో ఆందోళన కార్యక్రమం చేపట్టామన్నారు. స్కూలకు, కాలేజీలకు వచ్చే సమయంలో బస్సులు అందుబాటులో ఉండటం లేదని విద్యార్థులు వాపోయారు. దీంతో రోజు క్లాస్ మిస్ అవుతున్నామని చెప్పారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి ఉదయం సాయంత్రం వేళల్లో అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని లేకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంతలోకి అక్కడికి చేరుకున్న పోలీసులు సమస్య పరిష్కారం చేయిస్తామని బలవంతంగా స్టూడెంట్ల చేత ఆందోళనను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బేగరి తేజ, సాయి గణేష్, చరణ్ గౌడ్, సమీర్, చందు, నవీన్, సందీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



మాడ్గుల అక్టోబర్ 23 (నిజం చెపుతాం): మాడ్గుల మండల కేంద్రానికి చెందిన పులిజాల మైసమ్మ వృద్యాపంతో బుధవారం మృతి చెందినాది. విషయం తెలుసుకున్న స్థానిక నాయకులు సూదిని (కోదండ): వెంకట్రాంరెడ్డి 10 వేల రూపాయలు, పట్టాభి నారాయణరెడ్డి 5వేల రూపాయలు, సూదిని శరత్ రెడ్డి 3 వేలరూపాయలు, ఆలంపల్లి సురేష్ 5 వేల రూపాయలు, సూదిని కొండల్ రెడ్డి 3 వేల రూపాయలు, ఆమనగల్ మండల కేంద్రానికి చెందిన సాయిరాం మెడికల్ షాప్ నిర్వాకులు 3 వేల రూపాయలు సమకూర్చిన మొత్తాన్ని అదే గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు పులికంటి లక్ష్మయ్య సమక్షంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కిటికీలో నుంచి పడి విద్యార్థి మృతి

శేరిలింగంపల్లి, అక్టోబర్ 23 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి మాదాపూర్ డివిజన్లో హాస్టల్ కిటికీ లో నుండి దూకి విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన మాదాపూర్లో చోటుచేసుకుంది . హాస్టల్ యాజమాన్యానికి తెలియకుండా స్నేహితులతో కలిసి బయటకు వెల్దామని కిటికీలో నుండి కిందకు దిగేందుకు ప్రయత్నించి 5వ అంతస్తు నుంచి జారిపడి విద్యార్థి మృతి చెందిన ఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి మాదాపూర్ సీఐ కృష్ణ మోహన్ తెలిపిన వివరాల ప్రకారం రైల్వే కోడూరుకు చెందిన శివ కుమార్ రెడ్డి (17) మాదాపూర్ నారాయణ రెసిడెన్షియల్ కాలేజీ వర్మ క్యాంపస్ లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. మంగళవారం రోజు రాత్రి స్నేహితులతో కలిసి బయటకు వెళ్లేందుకు ప్రయత్నించాడు. అయితే మెయిన్ గేట్ కు తాళాలు వేసి ఉండడంతో కిటికీలో నుండి గ్రిల్స్ పట్టుకుని కిందకు దిగేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో ముందుగా కిందికి దిగుతున్న శివకుమార్ రెడ్డి జారిపడిపోయాడు. ఇది గమనించిన మిగతా స్నేహితులు తమ ప్రయత్నాన్ని విరమించుకుని వెనక్కి వచ్చి హాస్టల్ వార్డెన్ కు విషయం తెలిపారు. దీంతో వెంటనే ఘటనా స్థలానికి చేరిన హాస్టల్ వార్డెన్ విద్యార్థి శివకుమార్ రెడ్డిని లేపి చూడగా అతనికి తీవ్రంగా గాయాలయ్యాయి. వెంటనే వారు దగ్గరలో ఉన్న మెడికవర్ ఆస్పత్రికి తరలించగా శివకుమార్ రెడ్డి అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. నారాయణ కాలేజీ నుంచి పడి విద్యార్థి మృతి చెందిన విషయం తెలుసుకున్న పలు విద్యార్థి సంఘాల నాయకులు ఘటన స్థలానికి చేరుకుని ఆందోళనలు చేస్తున్నారు.

## గజలక్ష్మి అమ్మవారి కటాక్షం అందరిపై ఉండాలి

### - ఎమ్మెల్యే కెపి.వివేకానంద్.



కుత్బుల్లాపూర్ 23 (నిజం న్యూస్): సుభాష్ నగర్ డివిజన్ 131 లో ఉన్న లిటిల్ స్టార్ స్కూల్స్ గ్రౌండ్ నందు ఒరిస్సా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గజలక్ష్మి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ బుధవారం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఇక్కడ అమ్మవారి ఏర్పాటు చేసిన నిర్వాహకులను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పోలె శ్రీకాంత్, రుద్రా అశోక్, నాయకులు సాంబయ్య, ఇస్మాయిల్, దుర్గారావు, మల్లేష్, రవికాంత్, కార్యక్రమ నిర్వాహక కమిటీ సభ్యులు పంచు, తపన్, గౌతమ్ రాయి, నీలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలలో ఎంపీ తో కలిసి పాల్గొన్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్, అక్టోబర్ 23,( నిజం చెబుతాం) బుధవారం రామంతపూర్ డివిజన్ ప్రగతి నగర్, గోకుల్ నగర్, బృందావన్ గార్డెన్, ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఓపెన్ జిమ్ ను ప్రారంభించి అనంతరం శివరేజ్ లైన్,ను ప్రారంభించిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు, ఈ పనులను 92 లక్షలతో ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మరియు రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు, కలిసి ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమంలో అధికారులు కాలనీవాసులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది,

## ఘనంగా “నల్ల పోచమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్టాపన”



కుత్బుల్లాపూర్ 23 (నిజం న్యూస్): కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లిలో నూతనంగా నిర్మించిన నల్ల పోచమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నల్ల పోచమ్మ తల్లి దయతో ప్రజలకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా సుఖ సంతోషాలతో ప్రజలందరు జీవించాలన్నారు. అమ్మవారి చెంతకు వస్తే ప్రతి మనిషికి ఒక సాంత్వన లభిస్తుందని దైనందిన జీవితంలో భక్తి మనసును ప్రశాంతంగా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, కౌన్సిలర్ డప్పు కిరణ్, నాయకులు బొమ్మ ప్రవీణ్, మహేష్, రాజు, రఘునాథ్, మధు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ శంకరన్ జయంతి కార్యక్రమము

శేరిలింగంపల్లి, అక్టోబర్ 23 ( నిజం చెపుతాం ) : - ఈరోజు ఉదయము గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల మండల విద్యాధికారి కార్యాలయము వెనుక ఉన్న భవిత సెంటర్ నందు శంకరన్ గారి జయంతి కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరెక్టర్ జిల్ మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శంకరన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ భవిత సెంటర్ లో ఉన్న విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు మరియు స్టడీ మెటీరియల్స్ (నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు, షార్ప్ నర్లు, ఎరేజర్లు మొదలగునవి) పంపిణీ చేసి తదనంతరం మాట్లాడుతూ ఎస్. ఆర్. శంకరన్ గా ప్రసిద్ధిచెందిన సిరిగలత్తూర్ రామనాధన్ శంకరన్ తమిళనాడులోని తంజావూరు జిల్లా సిరిగలత్తూరు గ్రామంలో 1934 అక్టోబర్ 22న జన్మించారు. శంకరన్ తండ్రి రైల్వేగార్డుగా పనిచేసేవారు. తండ్రి ఉద్యోగరీత్యా వివిధ రాష్ట్రాలకు బదిలీ అయి వెళుతుండటంతో ఆయన చదువు వివిధ ప్రాంతాలలో కొనసాగింది. మద్రాసు లయోలా కళాశాలలో బి.కాం. (ఆనర్స్) చదివారు. మధురైలోని కళాశాలలో కొంతకాలం కామర్స్ లెక్చరర్గా పనిచేశారు. ఎస్.ఆర్. శంకరన్ 1957 బ్యాచ్కు చెందిన ఐఏఎస్ అధికారి. నెల్లూరు జిల్లా కలెక్టరుగా, సాంఘిక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శిగా, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శిగా, త్రిపుర రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పలు హోదాల్లో పనిచేసిన ఆయన 1992లో పదవీ విరమణ చేశారు.పెళ్ళి చేసుకుంటే పేదల కోసం పూర్తిగా పని చేయాలన్న ఆలోచనకు ఆటంకం కలుగుతుందని బ్రహ్మచారిగానే ఉండిపోయారు.సమైక్య ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో కార్యదర్శిగా, ముఖ్య కార్యదర్శిగా పనిచేశారు. ఆయన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ను ప్రతిపాదించినా శంకరన్ తిరస్కరించారు. 1987లో నక్సల్స్ ఖైదీలను విడుదల చేయాలని కోరుతూ మావోయిస్టు పార్టీ (అప్పట్లో పీపుల్స్వార్) శంకరన్ను తూర్పుగోదావరి జిల్లాలో కిడ్నాప్ చేసింది. పేదలు, దళితుల తరఫున గట్టిగా వాదనను వినిపించేవారు. బొగ్గు గనులను జాతీయం చేయడంలోనూ, వెట్టి చాకిరీని నిర్మూలించడంలోనూ ఆయన కీలక పాత్ర పోషించారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధే ధ్యేయంగా పనిచేశారు. గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శిగా ఆహారహక్కు చట్టాన్ని అమల్లోకి తెచ్చారు. రాష్ట్రంలో పోలీసు ఎన్కౌంటర్లు, నక్సల్ ప్రతిహింసల కారణంగా నెలకొన్న పరిస్థితులతో కలత చెందిన ఆయన శాంతియుత వాతావరణం ఏర్పడేందుకు కృషి చేశారు. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత జరిగిన శాంతి చర్చల్లో ప్రధాన భూమిక పోషించారు. దేశవ్యాప్తంగా ఐటీడీఏల ఏర్పాటులో ప్రముఖపాత్ర పోషించారు. ఆయన రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేసిన కాలంలోనే ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం మార్గదర్శకాలు మరియు నిబంధనలను రూపొందించారు.ఎస్సీ, ఎస్టీ కార్పోరేషన్లకు ఊపిరి పోశారు. ఎస్సీ, ఎస్టీ జనాభా ప్రాతిపదికన దామాషా పద్ధతిలో రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించేందుకు ఎస్సీ ఉప ప్రణాళిక (ఎస్సీఎస్పీ), గిరిజన ఉప ప్రణాళికలకు (టీఎస్పీ) రూపకల్పన చేశారు.సఫాయి కర్మచారి ఉద్యమానికి ముఖ్య నాయకుల్లో ఒకరుగా, తనకు వచ్చే పెన్షన్ డబ్బును దళిత విద్యార్థుల పైచదువుల కోసం వెచ్చించేవారు. వీధిబాలలు, వికలాంగులకు ఆశ్రమాలు నడిపే స్వచ్ఛంద సంస్థలకు సహాయం చేసేవారు.ప్రజల వద్దకు పాలన అంటే ఎలా ఉంటుందో ఆచరణలో చూపించారు. వీరి సేవలకు గుర్తింపుగా నెల్లూరు జిల్లాలో శంకరపురం, శంకరన్ నగర్లు అనేకం ఉన్నాయి.సాంఘిక సంక్షేమ కార్యదర్శిగా ఉన్న సమయంలో లేక్ వ్యూ గెస్ట్హౌస్లో ఉండేవారు. సచివాలయానికి నడిచి వచ్చేవారు. ఆయన మన రాష్ట్రంలో బడుగులకై స్థాపించిన ప్రత్యేక హాస్టళ్ళు, పాఠశాలలు కాలానుకూలంగా సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలుగా రూపాంతరం చెందాయి. ఆయన నీతి, నిజాయితీ, నిబద్ధతలు గల ఐఏఎస్ అధికారి మరియు సామాజిక కార్యకర్త. ఆయన జీవితం ఎందరికో ఆదర్శం. ఆయన సాంఘ ఐఏఎస్ సంక్షేమానికి చేసిన సేవలకు గాను ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ కార్యాలయం ముందు ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. విగ్రహ ఆవిష్కరణ సత్కారం పొందిన ఏకైక ఐఏఎస్ అధికారి ఆయన. నేటి యువ అధికారులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని బాధ్యతాయుతంగా నీతి, నిజాయితీ, నిబద్ధతలతో ప్రజలకు సేవ చేసి సుపరిపాలనా దక్షులుగా నిలిచి ప్రజా అధికారులుగా జేజేలు అందుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో భవిత సెంటర్ అధ్యాపకురాలు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వాణీసాంబశివరావు, శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి, బాలన్న, కృష్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## ఇర్విన్ మండలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వక పోతే నిరాహార దీక్ష

### - మండల సాధన సమితిఅధ్యక్షుడు బొడ్డు శంకర్..



మాడ్గుల అక్టోబర్ 23 (నిజం చెపుతాం):ఇర్విన్ మండల కేంద్రంపై గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిన విషయం మండల ప్రజలందరికీ విదితమే.ఇర్విన్ మండల కేంద్రం విషయంలో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఆచితూచి అడుగులు వేస్తూ అసెంబ్లీ ఎన్నికల చివరి క్షణంలో ఉత్తర్వులు ఇచ్చి చేతులు దులుపుకుందని ఇర్విన్ నూతన మండల సాధన సమితి అధ్యక్షుడు బొడ్డు శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన బుధవారం నిజం న్యూస్ తో మాట్లాడుతు గత ప్రభుత్వం తప్పిదాల వలనే మండల కేంద్రం ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహించిందని ఆయన అన్నారు. ప్రజా ప్రభుత్వ హయాంలో ఇర్విన్ గ్రామాన్ని కచ్చితంగా మండల కేంద్రం ఏర్పాటు చేస్తుందని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు.ఈనెల చివరి వరకు ప్రజా ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు విడుదల చేయకపోతే నవంబర్ మొదటి వారంలో గ్రామస్తుల అందరి సహకారంతో నిరాహార దీక్షకు పూనుకుంటానని ఆయన అన్నారు.

## ఆపదలో అండగా నిలుస్తున్న ఉప్పల ట్రస్ట్



మాడ్గుల అక్టోబర్ 23(నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని పకీర తండాకు చెందిన కోడావత్ నాజీ మృతి చెందిన విషయము స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మాజీ జడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ట్రస్ట్ నుంచి వారి కుటుంబానికి 3000/ రూపాయలు పంపించగా మాజీ సర్పంచ్ లు విష్ణువర్ధన్ రెడ్డి, పద్మ జగదీష్ నాయక్ మృతురాలి కుటుంబ కుటుంబ సభ్యులకు అందజేశారు.కార్యక్రమంలో నాయకులు భాషా, జైపాల్,భక్యా,శ్రీను,విజేందర్ ,ఉడుతల యాదయ్య గౌడ్,శంకర్,నందు,రవి తదితరులు పాల్గొని తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## మూసి బాధితులకు అండగా బిజెపి

### - మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్, అక్టోబర్ 23, ( నిజం చెబుతాం)రామంతపూర్ బాలకృష్ణ నగర్ కెసిఆర్ నగర్ ప్రాంతాలలో పర్యటించిన మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ బాధితులకు భరోసా కల్పిస్తూ అండగా ఉంటామని హామీ ,మూసి ప్రక్షాళన పేరుతో పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తు రాక్షసానందం పొందుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ను పేదవాళ్ల గుడిసెలలో పెనుచిచ్చు పెడుతూ శునకానందం పొందుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటేసి గెలిపించి సచివాలయానికి పంపించిన పాపానికి ప్రజలకు నిలవడానికి నీడ లేకుండా చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలు కేసీఆర్ తో విసిగిపోయి... కేసీఆర్ ప్రభుత్వాన్ని కూలగొట్టాలి, అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి చేయాలని పట్టం కట్టి గెలిపించారు. గెలిపించిన ఖర్మానికి గత రెండు నెలలుగా చెరువుల పక్కన, మూసీ నది పక్కన 30-40 ఏళ్లుగా రెక్కల కష్టం మీద సంపాదించిన డబ్బుతో భూమి కొనుక్కొని ఇల్లు కట్టుకొని ఉంటున్న వారికి కంటిమీద కునుకులేకుండా చేసింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం.మూసిలో కొబ్బరినీరు పారిస్తా అన్న.. ఇవాళ డి పి ఆర్ లేదని, ఇంకా ప్రణాళిక రూపొందించలేదని ముఖ్యమంత్రి చెప్తున్నారు, కానీ ఇక్కడ నివసిస్తున్న ప్రజలకు మాత్రం కంటిమీద కునుకు లేదు.పోయి మీద పెనం పెట్టే పరిస్థితి లేదు. శనివారం ఆదివారం వస్తే భయభ్రాంతులకు గురయ్యే పరిస్థితి ఉంది. ఇక్కడున్న ప్రజానికం మా శవాల మీద రేవంత్ రెడ్డి ని ప్రసాద్ ఐమాక్స్, జలవిహార్ లాంటి సుందరమైన భవనాలు కట్టుకోమను మాకు బాధ లేదు కానీ మా గొంతులో ప్రాణం ఉండగా మమ్మల్ని ఈ జాగా నుండి వేరు చేస్తామంటే మీ జేజమ్మ వచ్చినా కాదని చెప్తా ఉన్నారు. నోరు విప్పితే రేవంత్ రెడ్డి అబద్దాలు తప్ప ఒక్కటి కూడా నిజం మాట్లాడతలేరు. ఈ ప్రాంత ప్రజలు వారంతటికి వారు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన, మీలాంటి చానల్స్ వచ్చి మాట్లాడించిన కేసులు పెట్టడం, పోలీస్ స్టేషన్ కు పిలిపించడం, సామాన్య ప్రజల మీద రాజ్యం యొక్క హింస, దౌర్జన్యం ప్రయోగిస్తున్నారు... మా ఉసురు తగిలి నాశనం అయిపోతారు అని శాపాలు పెడుతున్నారు తప్ప రాజ్యంతో వాళ్ల కొట్లాడే శక్తి లేదు. భారతీయ జనతా పార్టీగా ఖచ్చితంగా ఈ పేదలకు అండగా ఉంటాం. ఈ పేదల ఇల్లు కూలగొడితే ఖబర్దార్ అని హెచ్చరించడానికే మేము మూసీ పరివాహ ప్రాంతాల్లో రెండు నెలలుగా తిరుగుతున్నాము. పార్టీ పరంగా ఇవాళ రేపు ఈ ప్రాంతాలలో సందర్శించి ప్రజల యొక్క మనోభావాలను, అంతరంగాన్ని అర్థం చేసుకొని దాన్ని ప్రతిబింబించే పద్ధతి లో ఇందిరా పార్క్ దగ్గర ధర్నా చేయబోతా ఉన్నాము. ఈ ప్రాంత ప్రజానికమంతా బిడ్డ మా కోసం మీరు ధర్నా చేస్తున్నారు 100% వస్తాం రేవంత్ రెడ్డి సంగతి ఏంటో తేలుస్తామని చెప్తున్నారు. పేదల జీవితాలతో ఆడుకునే ప్రయత్నం చేయవద్దు, వాళ్ళ బ్రతుకులలో మట్టి కొట్టొద్దని బాధితులకు అండగా బిజెపి యోధులందరూ ప్రజల కోసం మరో ఉద్యమానికి సిద్ధమైన సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను అన్నారు, ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ఆర్మూర్ శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు, రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ తెలంగాణ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి, ఉప్పల్ డివిజన్, చిలుక నగర్ డివిజన్ రామంతపూర్ డివిజన్ హబ్సిగూడ డివిజన్ బిజెపి అధ్యక్షులు, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 23 ( నిజం న్యూస్) భూసేకరణ కార్యాలయ అధికారులునీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో జిల్లాలో భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో పెండింగ్ లో ఉన్న భూసేకరణ పనులపై ఆయా శాఖల అధికారులతో ఆమె సమీక్ష జరిపారు. రాజీవ్ ఎత్తిపోతల పథకం -1 కింద 82.35 ఎకరాల భూసేకరణకు సంబంధించిన కోర్టులో డిపాజిట్ చేసిన నష్టపరిహారం డబ్బులు రైతులకు అందాయా ? లేదా ? అని అడిగి తెలుసుకున్నారు. అలాగే 57.44 ఎకరాల పెండింగ్ లో ఉన్న భూసేకరణను వేగిరం చేయాలన్నారు. నష్ట పరిహారం చెల్లించిన భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కోయిల్ సాగర్ ప్రాజెక్టు పరిధిలోని 83.84 ఎకరాల భూసేకరణ గాను 49.80 ఎకరాల భూసేకరణ ఎంతవరకు వచ్చిందని కలెక్టర్ ప్రశ్నించారు. అవార్డు పూర్తయిందని, డబ్బు కోర్టులో డిపాజిట్ చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. భూసేకరణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 31 న మళ్ళీ భూ సేకరణ అంశంపై సమావేశం నిర్వహించాలని, ఆ సమావేశానికి భూ సేకరణ కార్యాలయ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు భూ సేకరణకు సంబంధించిన సమగ్ర వివరాలు, పూర్తిస్థాయి ఫైల్స్ తో హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్షి, మహబూబ్ నగర్ నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ బీవీ రమణారెడ్డి, ఎస్. ఈ.లు చక్రధరం, సత్య శీలా రెడ్డి,నారాయణ పేట, మక్తల్ ఈ.ఈ. సంజీవప్రసాద్, ప్రతాప్ సింగ్, ఎస్.డి.సి. కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

# మోడల్ అంగన్ వాడి కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 23 ( నిజం న్యూస్) జిల్లా కేంద్రంలోని సివిల్ లైన్ లో కొనసాగుతున్న మోడల్ (ప్రీ స్కూల్) అంగన్వాడి కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేశారు. ఆ కేంద్రంలోని నర్సరీ, ఎల్ కేజీ లలో అంగన్వాడి టీచర్లు చిన్నారులకు ఆటల ద్వారా చెబుతున్న పాఠాలను ఆమె పరిశీలించారు. కేంద్రంలో ఎంతమంది చిన్నారులు ఉన్నారని, అంగన్వాడి కేంద్రాన్ని ప్రీ స్కూల్ గా మార్చిన తర్వాత ఎలాంటి మార్పు వచ్చిందని డి డబ్ల్యు ఓ జయను అడిగి తెలుసుకున్నారు. ప్రీస్కూల్ ఏర్పాటు చేయడంతో పిల్లల సంఖ్య చాలా పెరిగిందని, తల్లిదండ్రులు ప్రైవేటు స్కూళ్లకు బదులుగా ప్రీ స్కూల్ కు తమ పిల్లలను పంపిస్తున్నారని జయ తెలిపారు. చిన్నారులను నర్సరీ, ఎల్ కే జీ లలో ఎలా కూర్చోబెడుతున్నారని కలెక్టర్ అడగగా, చిన్నారుల వయసును బట్టి ఆయా తరగతులకు ఎంపిక చేసుకుంటున్నామని అంగన్వాడి టీచర్లు తెలిపారు. తర్వాత కలెక్టర్ ప్రీస్కూల్ లోని వంటగదిని, నిత్యవసర సరుకులు, గుడ్లను పరిశీలించి చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. అయితే రూ. 5 లక్షలతో మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో ఓ మోడల్ స్కూల్ ను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డిడబ్ల్యుఓ కు ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మండలంలోని జాజాపూర్ ఎస్సీ వాడలో గల మరో అంగన్వాడి ప్రీ స్కూల్ కు వెళ్లి అక్కడి చిన్నారుల బోధన సామర్థ్యాన్ని పరిశీలించారు. ఆ కేంద్రంలో గోడలపై రాసిన తెలుగు, గణితం, ఇంగ్లీష్ భాషల అక్షర మాలను చూసి, పెద్ద పెద్ద అక్షరాలతో అక్షరమాలలు ఉండాలని కలెక్టర్ సూచించారు. ఓ చిన్నారి చెప్పిన కోడి పిల్ల కథను విని ఆ చిన్నారిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. కేంద్రంలో రాసిన పక్షుల పేర్లు తప్పుగా ఉండటాన్ని కలెక్టర్ తప్పు పట్టారు. కాగా కేంద్రంలో విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్ లేకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ నిధుల ద్వారా విద్యుత్ సౌకర్యం ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కేంద్రంలో శ్యామ్ మ్యామ్ పిల్లలు ఎంతమంది ఉన్నారని అంగన్వాడి టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. కేంద్రం వెలుపల కూడా చిన్నారులను ఆకర్షించే విధంగా బొమ్మలు వేయించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల, డి డబ్ల్యు ఓ జయ, సిడిపిఓ వెంకటమ్మ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# "స్వచ్ఛ బోడుప్పల్" ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు



**- నూతన పారిశుద్ధ్య వాహనాలు ప్రారంభించిన మేయర్,కార్పొరేటర్లు,**

**- కార్మికులకు వాహనాలు అందించిన కార్పొరేటర్ సింగిరెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్, అక్టోబర్ 23( నిజం చెబుతాం) స్వచ్ఛ బోడుప్పల్ లక్ష్యంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో నూతన పారిశుద్ధ్య వాహనాల ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మా రెడ్డి బి%శీ%గి జంగయ్య యాదవ్ , కొత్త చందర్ గౌడ్,కొత్త దుర్గమ్మ పాండు గౌడ్ కుంభం కిరణ్ కుమార్ రెడ్డి,చీరాల నర్సింహా,పాల్గొని పారిశుద్ధ్య వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ స్వచ్ఛ బోడుప్పల్ కార్పొరేషన్ గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికలు చేసేమని,ప్రజలు ఇంట్లో వెలువడి చెత్త మున్సిపల్ వాహనాలకు అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కృపా సాగర్, జంగారెడ్డి, మున్సిపల్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి స్పెషల్ కోర్టులో విచారణ కు హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్



**- మద్దతుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్, అక్టోబర్ 23( నిజం చెబుతాం) బుధవారం మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై పరువు నష్టం దావా కేసుకు సంబంధించి నాంపల్లి స్పెషల్ కోర్టులో విచారణ నిమిత్తం హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్, కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై పరువు నష్టం దావ పిటిషన్ లో కేటీఆర్ స్టేట్మెంట్ ను న్యాయస్థానం రికార్డు చేయనుంది, కేటీఆర్ కు మద్దతుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కంటేస్టెడ్ ఎంపీ రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి.

# నాచారంలో ఓపెన్ జిమ్ములు ఏర్పాటు. జోనల్ కమిషనర్ ను కలిసిన కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేకర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్, అక్టోబర్ 23,( నిజం చెబుతాం ) నాచారం స్నేహపూరి కాలనీ పార్కు వి ఎస్ టి కాలనీ పార్కు రాఘవేంద్ర నగర్ లోని రైతు బజార్ వెనుక ఉన్న ఖాళీ స్థలంలో ఓపెన్ జిమ్ములు ఏర్పాటు చేయాలని జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను కోరడమైనది. అలాగే నాచారం డివిజన్లోని హెచ్ఎంటి నగర్ పార్కు స్నేహపురి కాలనీ పార్కు ఇతర పార్కులలో ఉన్న పిల్లల ఆట వస్తువులు చాలావరకు విరిగిపోయి పనికిరాకుండా పోయి ఉన్నాయి. పిల్లలు ఆడుకోవడానికి కొత్త ఆట వస్తువులను ఏర్పాటు చేయాలని జోనల్ కమిషనర్ను కోరడం జరిగింది. జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి తప్పకుండా మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.



# మల్లికార్జున నగర్ కాలనీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కొండోజు అశోక్ చారికి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్,అక్టోబర్ 23( నిజం చెబుతాం)చిల్కానగర్ డివిజన్ లో ని మల్లికార్జున నగర్ కాలనీ అధ్యక్ష ఎన్నికలలో ప్రత్యర్థి పై మంచి మెజారిటీతో గెలుపొందిన కొండోజు అశోక్ చారి ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏదుల్ల కొండల్ రెడ్డి ఈరెల్లి రవీందర్ రెడ్డి మాస శేఖర్ ప్రతాప్ రెడ్డి షఫీ బాయ్ ఎండి గౌస్ హనీఫ్ తదితరులు పాల్గొన్నారుఅనంతరం వారు మాట్లాడుతూ కాలనీలోని సమస్యలను ఎమ్మెల్యే మరియు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చి వారి సహకారంతో ఒక్కొక్కటిగా మల్లికార్జున నగర్ కాలనీ సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేయాలని అన్నారు.కార్యక్రమంలో మల్లికార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చిన్న పెంటయ్య ,ఉపేందర్, సుందర్ ,ప్రసాద్ చారి ,సంతోష్ రెడ్డి, పెంటయ్య ,చారి నాయకులు దర్శన్ గౌడ్ ఇమాం సాబ్ మౌలాలి ,శ్రీనివాస్ యాదవ్ , బలరాజ్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు

# ప్రజల అభివృద్ధికి ప్రభుత్వ ఉద్యోగులు కృషి చేయాలి

**- హైదరాబాద్ జిల్లా కలెక్టర్,అనుదీప్ దురిశెట్టి.**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్, అక్టోబర్ 23,( నిజం చెబుతాం)ప్రభుత్వ పథకాలను ప్రజల మధ్యకు తీసుకెళ్లి ప్రజా సంక్షేమాని కోసం ప్రభుత్వ ఉద్యోగులు నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు.బుధవారం రోజు హైదరాబాద్ జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం నూతనంగా ఎన్నికైన సందర్భంగా మర్యాదపూర్వకంగా హైదరాబాదు జిల్లా కలెక్టర్ ని కలిశారు. హైదరాబాద్ జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.బి.కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పడిన కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ ని సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఎంబి కృష్ణ యాదవ్ జిల్లా కలెక్టర్ కి సంఘం సభ్యులను పరిచయం చేయడం జరిగింది,జిల్లా కలెక్టర్ ఉద్యోగ సంఘ నాయకులనుఅభినందించారు అదేవిధంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఉన్నటువంటి డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్ అదేవిధంగా ఉన్నతా ధీకరులను మర్యాదపూర్వకం కలవడం జరిగింది. ఇందులో ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కృష్ణ యాదవ్ జనరల్ సెక్రెటరీ ఖదీర్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పూనమ్, వైస్ ప్రెసిడెంట్ నామాల శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసిడెంట్ అశన్న, ఏంజుల రెడ్డి, కోశాధికారి వెంకట్ రమణ, మంచాల రవీందర్, సురేందర్ ,ఉపాధ్యక్షుకు,రాజేందర్, ఉపాధ్యక్షుకు,వి.శ్రీరాములు, జాయింట్ సెక్రటరీ, జిల్ల విద్యా అదికారి, కొటాజి , జిల్ల గిరిజన శాకాధికారి ,మహ్మద్ గౌస్, జాయింట్ సెక్రటరీ,ఇంకను,రవీందర్,జి .వెంకటరాంరెడ్డి, జాయింట్ సెక్రటరీ, రమేష్, సంస్కృతికకార్యదర్శి ,గోపాలకృష్ణ,సందీపకుమార్ ,జూపల్లి నర్సింగరావు, శ్రవణ్ కుమార్ రెడ్డి ,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు .




# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న చిలుక నగర్ కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ అక్టోబర్ 23( నిజం చెబుతాం) చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ కుటుంబ సమేతంగా తిరుమల తిరుపతి శ్రీవారిని దర్శించుకున్నారు .. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీవారిని దర్శించుకోవడం ఎంతో మహా భాగ్యమని శ్రీవారిని దర్శించుకున్నందుకు సంతోషంగా ఉందని తెలుపుతూ ఆ శ్రీవారి ఆశీస్సులు కేసీఆర్ పై కేటీఆర్ పై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పై తెలంగాణ రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు.



# ఎంబీబీఎస్ విద్యార్థిని చదువుకి బాసటగా ఉప్పల్ ఎమ్మెల్యే



**- స్వయంగా ఎంబీబీఎస్ విద్యార్థి ఇంటికి వెళ్లి చెక్కును అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్, అక్టోబర్ 23, ( నిజం చెబుతాం )చర్లపల్లి డివిజన్ సాయి వెంకట్ ఎంక్లేవ్ కి చెందిన బాణాల నవీన్ కుమార్ కుమారుడు నిఖిల్ చారి ఈఎస్ఐ మెడికల్ కాలేజ్ సనత్ నగర్ నందు ఎంబీబీఎస్ సీటు సాధించాడు. ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ కి అయ్యే ఫీజు 29,000/- రూపాయల చెక్కు వారి ఇంటికి వెళ్లి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నేమూరి మహేష్ గౌడ్ , శ్రీనివాస్ రెడ్డి , శ్రీకాంత్ రెడ్డి , కనక రాజు , సార అనిల్, కాలనీ వాసులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం

**- హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్, అక్టోంబర్ 23(నిజం చెబుతాం)పాత రామంతాపూర్ లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం బుధవారం జరిగింది. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ గా నామ్ రాజిరెడ్డి, సభ్యులుగా మేడిపల్లి విశాల్ రెడ్డి ,లింగం, సతీష్ గౌడ్, మెంగా శోభ ,బోడు బాలయ్య,ముత్యాలజంగయ్య , ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగి రెడ్డి, తౌఫిక్ రఫీక్ ,సుర్వి మురళి గౌడ్ ,వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,గిరిక సుధాకర్ , బోడుపల్లి రవి ,శ్రీనివాస్ యాదవ్ షాగా శ్రీధర్ , సందీప్ , భాస్కర్ , ముత్యాల బాబు , జంగయ్య , అరుణ్ సాయి ,శంకర్ ,విజయ్ పాల్గొన్నారు

# నీ జాంసాగర్ లో ప్రశాంతంగా బందు



కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజ0 న్యూస్ అక్టోబర్ 23 నిజాంసాగర్ మండలంలో సికింద్రాబాద్ ముత్యాలమ్మ గుడి లో విగ్రహం ధ్వంసం చేసిన నందున నిరసిస్తూ హిందూ సంఘాల ఆధ్వర్యంలో దుకాణాలు కిరణం చాపలు వైన్సులు కళ్ళు దుకాణాలు ప్రశాంతంగా హిందూ సంఘాల ఆధ్వర్యంలో ప్రశాంతంగా బందు చేసి నిరసనలు తెలిపారు